
Issued on 30-4-1957



THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

Monday, 20th August, 1956

VOLUME IX — No. 1

★

CONTENTS

PRINTED BY AJANTA PRINTERS, SECUNDERABAD
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS
ANDHRA PRADESH.

1957

Price 6 annas.

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Monday, the 20th August, 1956.

The House met in the Assembly Hall, Kurnool at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.



I. QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS

Starting of a museum at Nagarjuna Sagar Dam site.

16.

*58-Q: SRI S. VEMAYYA:
SRI M. NAGI REDDI :—

Will the Hon. the Chief Minister be pleased to state :—

(a) whether there are any proposals either with the State Government or with the Central Government to start a museum at Nagarjuna Sagar Dam site; and

(b) if so, when it will be started?

THE HON. SRI Dr. B. GOPALA REDDI :—

(a) Yes. It is under the consideration of the Government of India.

(b) It is not known when it will be started.

SRI S. VEMAYYA :— ఈ Museum త్వరలో start చేయటానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకుంటున్నది ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇందుకుగాను మన Chief Engineer, Director of Archaeology వగైరా వారందరితో కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని వేశారు. ఆ కమిటీకి మన గవర్నరుగారే ప్రెసిడెంటు. అందులో మన ముఖ్యమంత్రి, హైదరాబాదు ముఖ్యమంత్రి సభ్యులుకూడా. Museum విషయము ఆలోచించి, అక్కడ ఉన్న ఆ ప్రాంతమంతయు నీటిలో మునగక ముందే start చేయాలని కమిటీవారి ఉద్దేశ్యము.

SRI M. R. APPA RAO :—Is this committee considering the starting of a Central Museum in Vijayawada apart from Nagarjunakonda ?

THE HON. Dr. B. GOPALA REDDI :—This is a different matter. This matter is about Nagarjunakonda Museum where the relics will be submerged when the dam is constructed.

[20th August 1956

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—నాగార్జున సాగర్ కొండమీద museum ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యము ఉన్నది. అయితే విజయపురి వద్దనుండ మిగిలినవి అన్నింటినికూడ ఏర్పాటు చేయాలని ఆలోచన ఉన్నదా?

THE HON. Dr. B. GOPALA REDDI :—అన్నింటిని ఆ కొండమీదనే ఏర్పాటు చేయాలని Government of India వారికి ఉద్దేశ్యము ఉన్నది.

SRI P. RAJAGOPAL NAIDU :—ఆంధ్ర దేశములోని బౌద్ధశిల్పాలన్నింటినీ అక్కడికే సేకరించి ఏర్పాటు చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :—కాదు అక్కడ నాగార్జున సాగర్ కొండదగ్గర ఉన్నటువంటివి మాత్రమే సేకరించి ఏర్పాటు చేస్తారు.

SRI P. SREERAMULU :—నాగార్జున సాగర్ కొండమీద Museum స్థాపించినట్లయితే, అమరావతిలో ఉన్న బౌద్ధశిల్పాలన్నీ కూడా ఆ మ్యూజియములో పెట్టే ఏర్పాటు ఉన్నదా? లేకపోతే యివన్నీ కూడా అక్కడనే ఉండటానికి ఉద్దేశ్యమా?

THE HON. Dr. B. GOPALA REDDI :—అది అంతా Government of India వారు ఆలోచించవలసిన విషయము. బహుశా అమరావతిలోని వాటిని అమరావతిలోనే ఉంచవచ్చు. అంతేగాని, అన్నీ కదలించి మార్చే ఉద్దేశ్యము ఏమీలేదు. నాగార్జున సాగర్ వద్ద ఏ ప్రాంతాలు నీటిలో మునుగుతాయో, ఆ ప్రాంతాలలో దొరికే శిల్పాలు అన్నీ అక్కడనే కొండమీద పెట్టాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యము.

SRI E. AYYAPU REDDI :—నేపాల్ దేశమునుండి వచ్చిన బౌద్ధభిక్షువు నాగార్జున సాగర్ దగ్గర సేకరిస్తున్న శిలాఖండాలన్నింటినీ సంరక్షించటానికి, వాటియొక్క ప్రాశస్త్యమును గురించి ప్రచారమునకు ప్రయత్నిస్తున్నాడు. అందుకు మన ప్రభుత్వం ఏదైనా సహాయము చేస్తున్నదా? ఆయన ప్రభుత్వాన్ని ఆశ్రయించాడా?

THE HON. Dr. B. GOPALA REDDI :—మొన్న ఒకసారి ఆయన వచ్చారు. వారికి ఏమేమి సహాయము కావాలో అది అంతా చేస్తామని చెప్పాను.

SRI A. KALESWARA RAO :—అమరావతిశిల్పము అనేటటువంటిది ఒక ప్రత్యేకవ్యక్తిత్వము, ప్రతిష్ఠ గలిగిన శిల్పము. శిల్పాలన్నింటిని నాగార్జున కొండమీద సేకరించి మ్యూజియమ్ నిర్మిస్తే, లండనులోనూ, కలకత్తాలోనూ, యింకా యితర విదేశాలలోనూ ఉన్నటువంటి శిల్పకళా ఖండములనుగూడ తీసుకునివచ్చి నాగార్జున

20th August 1956]

సాగర్ వద్ద దొరికిన బౌద్ధయుగపు శిల్పాలను ఏదైనా మ్యూజియమ్‌లో పెట్టటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా? ప్రభుత్వము ఈ విషయములో యింతవరకు ఏదైనా ఆలోచించిందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఈ మ్యూజియమ్ స్థాపించే విషయమంతా Government of India వారికి సంబంధించినది. అక్కడ Ministry వారు విషయము ఆలోచించి చేయవలసియున్నది. ఈ విషయములో మనము ఏదైనా చెప్పవలసిఉంటే, వారికి వ్రాస్తే, వారు అది తప్పకుండా చేయుటానికి ఆలోచిస్తారు.

SRI A. KALESWARA RAO :— అదే, అదే. ఈ ప్రభుత్వం ఏదైనా ఆలోచించి Government of India వారికి సలహాయు గాని, సహాయముగాని చేయదలచి యున్నారా? లేకపోతే వారంతట వారే మ్యూజియమ్ కట్టించి నిర్వహిస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఆక్షేపణ ఏమి ?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, నాగార్జున సాగర్ వద్ద వున్న అన్ని శిధిలాలుకూడ ఆ కొండమీదకు తీసుకుని పోవటానికి సాధ్యముకాదు. అందువల్ల దానికి ఒక replica ఏదైనా ఏర్పాటు చేయాలని ఆలోచించారా? మిగిలిన ఖండాలన్నిటికికూడ విజయపూర్ దగ్గరనే ప్రత్యేకంగా ఒక మ్యూజియమ్ ఏర్పాటుచేస్తే సరిపోతుందేమో, ఆ విషయము ఆలోచిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— వారు చెప్పినది సరే. అదే మొన్న మన Prime Minister గారు వచ్చినప్పుడు అవి చూచి, వాటి replicas ను కొండపైన arrange చేయటానికి సాధ్యము కాదనీ చెప్పారు. మిగిలినవి అన్నీ విజయవాడలోనో, లేకపోతే విజయపురిలోనో, ఎక్కడ ఏర్పాటు చేయాలో మనము అందరము ఆలోచించి చేయవలసి వుంటుంది.

Area to be irrigated in Rayadurg taluk under the Tungabhadra High Level Channel.

17.

*17-Q : SRI N. C. SESHADRI:—Will the Honourable the Deputy Chief Minister be pleased to state :

(a) The area proposed to be irrigated in Rayadurg taluk under the Tungabhadra High Level Channel; and

(b) the number and names of tanks in the area which are expected to receive supply of water ?

TEH HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The area proposed to be irrigated in Rayadurg taluk under the Tungabhadra High Level Canal is 26,500 acres.

[20th August 1956

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—నాగార్జున దుర్గము కొండమీద museum ఏర్పాటు చేయాలని ఒకనిర్ణయము ఉన్నది. అయితే విజయ పూరు దగ్గరకూడ మిగిలినవి అన్నింటినికూడ కలిపి ఏర్పాటు చేయటానికి ఆలోచన ఉన్నదా?

THE HON. Dr. B. GOPALA REDDI :—అన్నీ కలిపి ఆ కొండమీదనే ఏర్పాటు చేయాలని Government of India వారికి ఉద్దేశ్యము ఉన్నది.

SRI P. RAJAGOPAL NAIDU :—ఆంధ్ర దేశములోని బౌద్ధశిల్పాల నన్నింటినీ అక్కడికే సేకరించి ఏర్పాటు చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :— కాదు. అక్కడ నాగార్జున సాగర్ కొండదగ్గర ఉన్నటువంటివి మాత్రమే సేకరించి ఏర్పాటు చేస్తారు.

SRI P. SREERAMULU :—నాగార్జున సాగర్ కొండమీద Museum స్థాపించేటట్లయితే, అమరావతిలో ఉన్న బౌద్ధశిల్పాలన్నీ కూడ ఆ మ్యూజియమ్‌లో పెట్టే ఏర్పాటు ఉన్నదా? లేకపోతే యివిఅన్నీకూడ అక్కడనే ఉంచటానికి ఉద్దేశ్యమా?

THE HON. Dr. B. GOPALA REDDI :—అది అంతా Government of India వారు ఆలోచించ వలసిన విషయము. బహుశ అమరావతిలోని వాటిని అమరావతిలోనే ఉంచవచ్చు. అంతేగాని, అన్నీ ఒకచోటుకు మార్చేఉద్దేశ్యము ఏమీలేదు. నాగార్జున సాగర్ వద్ద ఏప్రాంతాలు నీటిలో మునుగుతాయో, ఆ ప్రాంతాలలో దొరికే శిల్పాలు అన్నీ అక్కడనే కొండమీద పెట్టాలని ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యము.

SRI E. AYYAPU REDDI :—నేపాల్ దేశమునుంచి వచ్చిన బౌద్ధభిక్షువు నాగార్జున సాగర్ దగ్గర సేకరిస్తున్న కళాఖండాలన్నింటికీ చరిత్ర వ్రాయటానికి, వాటియొక్క ప్రాశస్త్యమును గురించి వ్రాయటానికి ప్రయత్నిస్తున్నాడు. అందుకు మన ప్రభుత్వం ఏదైనా సహాయము చేస్తున్నదా? ఆయన ప్రభుత్వాన్ని ఆశ్రయించాడా?

THE HON. Dr. B. GOPALA REDDI :—మొన్న ఒకాయన వచ్చాడు. వారికి ఏమేమి సహాయము కావాలో అది అంతా చేస్తామని చెప్పాను.

SRI A. KALESWARA RAO :—అమరావతిశిల్పము అనేటటువంటిది ఒక ప్రత్యేకవ్యక్తిత్వము, ప్రతిష్ఠ కలిగినశిల్పము. శిల్పాలనన్నింటినీ నాగార్జున కొండమీద సేకరించి మ్యూజియమ్ నిర్మిస్తే, లండనులోనూ, కలకత్తాలోనూ, యింకా యితర విదేశాలలోనూ ఉన్నటువంటి శిల్పకళా ఖండములనుగూడ తీసుకునివచ్చి నాగార్జున

సాగర్ వద్ద కట్టబోయే మ్యూజియమ్‌లో పెట్టటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా? ప్రభుత్వము యీ విషయములో యింతవరకు ఏదైనా ఆలోచించిందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఈ మ్యూజియమ్ స్థాపించే విషయమంతా Government of India వారికి సంబంధించినది. అక్కడ Ministry దాని విషయము ఆలోచించి చేయవలసియున్నది. ఈ విషయములో మనము ఏదైనా చెప్పవలసిఉంటే, వారికి వ్రాస్తే, వారు అది తప్పకుండా చేయటానికి ఆలోచిస్తారు.

SRI A. KALESWARA RAO :— అదే, అదే. ఈ ప్రభుత్వం ఏదైనా ఆలోచించి Government of India వారికి సలహాలు గాని, సహాయముగాని చేయ దలచియున్నారా? లేకపోతే వారంతట వారే మ్యూజియమ్ కట్టించి నిర్వహిస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఆక్షేపణ ఏమి ?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, నాగార్జున సాగర్ వద్ద వున్న అన్ని శిథిలాలుకూడ ఆ కొండమీదకు తీసుకుని పోవటానికి సాధ్యముకాదు. అందువల్ల దానికి ఒక replica ఏదైనా ఏర్పాటు చేయాలని ఆలోచించారా? మిగిలిన ఖండాలన్నిటికికూడ విజయపూర్ దగ్గరనే ప్రత్యేకంగా ఒక మ్యూజియమ్ ఏర్పాటుచేస్తే సరిపోతుందేమో, ఆ విషయము ఆలోచిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— వారు చెప్పినది సరే. అదే మొన్న మన Prime Minister గారు వచ్చినప్పుడు అవి చూచి, వాటి replicas ను కొండపైన arrange చేయటానికి సాధ్యము కాదని చెప్పారు. మిగిలినవి అన్నీ విజయవాడలోనో, లేకపోతే విజయపురిలోనో, ఎక్కడ ఏర్పాటు చేయాలో మనము అందరము ఆలోచించి చేయవలసి వుంటుంది.

Area to be irrigated in Rayadurg taluk under the Tungabhadra High Level Channel.

17.

*17-Q : SRI N. C. SESHADRI:—Will the Honourable the Deputy Chief Minister be pleased to state :

(a) The area proposed to be irrigated in Rayadurg taluk under the Tungabhadra High Level Channel; and

(b) the number and names of tanks in the area which are expected to receive supply of water ?

TEH HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The area proposed to be irrigated in Rayadurg taluk under the Tungabhadra High Level Canal is 26,500 acres.

(b) It is not proposed to feed any tank in Rayadurg taluk by the Tungabhadra High Level canal directly. Two tanks Sridharagatta tank and Kanekal tank come within the commandable area of the Tungabhadra High Level Canal but the gap in cultivation under these tanks will be taken note of by including these extents in the ayacut of the High Level Canal.

SRI N. C. SESHADRI :— Are the Government supplying water only to the existing ayacut under this tank and do they propose to increase the F. T. L. of the tank and enlarge the ayacut?

THE HON. SRI N. SANJEEVA REDDI :— My friend evidently did not hear the last two sentences of my reply. I said: 'It is not proposed to feed any tank in Rayadurg taluk by the Tungabhadra High Level Canal directly. Two tanks Sridharagatta tank and Kanekal tank come within the commandable area of the Tungabhadra High Level Canal but the gap in cultivation under these tanks will be taken note of by including these extents in the ayacut of the High Level Canal.'

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఈ 26,500 ఎకరాలు యీ ప్రభుత్వం original గా వేసిన estimate యేనా? లేకపోతే మైసూరు గవర్నమెంటుతో agreement కు వచ్చిన తరువాత, యీ 26,500 ఎకరాలు irrigate అవుతుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఇది original గా వేసిన ఎస్టిమేటే. మైసూరు గవర్నమెంటువారితో చేసుకున్న agreement వల్ల యీ estimates ఏమీ మారవుఅనే మా అభిప్రాయము. We take into consideration other sources of water which are available.

SRI SUBBARAYUDU :— 26,500 ఎకరాలని మంత్రి గారు చెబుతున్నారు. అయితే commandable area లో intensity factor ఎంత తీసుకున్నారో చెబుతారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—A seperate question may be put.

SRI N. C. SESHADRI :— మొన్న దొడగట్టచెరువుయొక్క F. T. L. raise చేసే విషయములో ప్రశ్న వేసినప్పుడు అ చెరువుకుకూడ యీ proposed high level channel ద్వారా నీరు వస్తుందని మంత్రిగారు సమాధానము చెప్పారు. అయితే ఇప్పుడు మంత్రిగారు యిచ్చిన సమాధానముచూస్తే శ్రీధరగట్ట, కణేకల్ చెరువులకు మాత్రమే వస్తుందని చెబుతున్నారు. ఇందులో ఏది నిజమో విశద పరుస్తారా ?

20th August 1956]

THE HON. SRI N. SANJEEVA REDDI :— ప్రస్తుతము నా వద్ద available గా ఆ వివరాలులేవు. ఆరోజు నేను చెప్పింది నాకు జ్ఞాపకము ఉన్నది. I think it will be fed directly under the high level canal. అట్లాగే వుంటుంది సాధారణముగా.

SRI E. AYYAPU REDDI:—ఎన్ని క్యూసెక్కుల నీటినియీ high level canal ద్వారా తీసుకోటానికి proposal ఉన్నదండి ? How many thousands of cusecs of water will the High level canal supply ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— Four thousand cusecs of water, but we have to share it with Mysore.

Breaches of irrigation tanks and supply channels in Cheepurupalli taluk.

18.

*26-Q : SRI M. SATYANARAYANA RAJU :— Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) the number of irrigation tanks and supply channels that were breached, due to recent heavy rains in Cheepurupalli taluk ;

(b) the number repaired ; and

(c) whether the Government propose to complete the repair work of the breaches before the next monsoon sets in ?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) Three major tanks, twenty seven Minor Irrigation tanks and two supply channels were breached due to the recent heavy rains in Cheepurupalli taluk.

(b) and (c) — All the major tanks and the supply channels breached have been repaired, and out of the twenty-seven Minor Irrigation tanks breached, twelve have been repaired. Estimates for the remaining 15 works were sanctioned and the works are in progress. The repairs are likely to be completed before the monsoon sets in.

Mr. SPEAKER :— Questions Nos. 20 and 21 may be put and answered together.

Kandaleru Port of Nellore district.

20.

*79-Q : SRI M. NAGI REDDI :— Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether the Central Government have declared Kandaleru Port of Nellore district as Minor Port ; and

(b) if so, the amount allotted to improve it?

THE HON. SRI G. LATCHANNA :—

(a) The opening of a new Minior Port on the estuary of the Khandaleru river under the name of the Krishnapatnam Port has been ordered by the Government with effect from 1-5-1956 after obtaining the approval of the Government of India.

(b) An amount of Rs. 2.9 lakhs has been allotted for the improvement of the Krishnapatnam Port during the Second Five Year Plan period.

Kandaleru Port work.

21.

*119-Q : SRI P. GOPALAKRISHNA REDDI :— Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) when the Kandleru Port work will be taken up by the Union Government ; and

(b) the estimated cost for the same?

THE HON. SRI G. Latchanna :—

(a & b) Works estimated to cost Rs. 2,90,000/- for the development of the Krishnapatnam Port, which has been opened on the estuary of the Khandaleru river with effect from 1-5-1956, will be taken up during the Second Five Year Plan period (1956-'61).

1-5-1956వ తేదీన ఇండియా గవర్నమెంటువారు ఈ కండలేరు రేవు తెరవడానికి ఆమోదించడం, గవర్నమెంటువారు దానిని అనుసరించి ప్రకటించడం జరిగింది. దానిని అనుసరించి ఈ రేవు అభివృద్ధి చేయుటకు 2 లక్షల 90 వేల రూపాయిలను ఇండియా గవర్నమెంటువారు sanction చేశారు. దీనిని ద్వితీయ ప్రణాళికలో అమలు చేస్తాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈ పోర్టు క్రింద ఖర్చు 2 లక్షల 90 వేల రూపాయలు అంటున్నారు. ఇది అయిదు సంవత్సరాలలోనా, ఈ సంవత్సరానికేనా ?

THE HON. SRI G. LATCHANNA :—ద్వితీయ ప్రణాళిక మొత్తానికి sanction ఇస్తారుగాని ఏడాది ఏడాదికి ఇవ్వరు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఎట్లా ఖర్చు చేస్తారో చెప్పగలరా ?

THE HON. SRI G. LATCHANNA :— State Port Officer ను proposalsఅడిగాము. వాస్తవానికి మన ప్రభుత్వం 29 లక్షల రూపాయలు

విలువ కలిగిన స్కీములను అమోదానికి పంపితే 2 లక్షల 90 వేల రూపాయలకు మాత్రమే అమోదం వచ్చింది. దానిని అనుసరించి ఏ ఏ స్కీములను తీసుకోవలెను అనే విషయమై proposals పంపవలసిందిగా State Port Officer ను అడిగాము.

SRI G. YELLAMANDA REDDI :—కండలేరు రేవు పని ప్రారంభించినారా? లేని యెడల ఎప్పుడు ప్రారంభిస్తారు ?

THE HON. SRI G. LATCHANNA :—State Port Officer ను proposals పంపమని అడిగాము అంటే పని ప్రారంభమయినదా అనే విషయమే రాదు.

SRI B. SANKARAIAH :—29 లక్షలరూపాయిల ఖర్చుకుగాగిన స్కీములను ప్రభుత్వం తయారు చేసినదని అంటున్నారు. ఈ రేవు చాలా ముఖ్యమైనది కాబట్టి మైకా, బియ్యము మొదలయిన ముఖ్యమైన వస్తువులు ఎగుమతిచేసే అవకాశం ఉన్నది కాబట్టి ఇప్పుడు sanction కాని స్కీములను మరల Central Government కు పంపుతారా ?

THE HON. SRI G. LATCHANNA:—వీటన్నింటిని కేంద్రప్రభుత్వానికి పంపిన తరువాతనే ఆమోదం వచ్చింది. ఆమోదం వచ్చినంతవరకు అమలు చేసుకున్న తరువాత మిగతా దానిని గురించి అడుగవచ్చును.

SRI G. YELLAMANDA REDDI :— మంత్రిగారు చెబుతూ State Port Officer కు proposals కోసము పంపాము కాబట్టి ప్రారంభించే ప్రసక్తి లేదు అన్నారు. 29 లక్షల రూపాయలకు కేంద్ర ప్రభుత్వానికి స్కీములు పంపినాము అంటున్నారు. వీటికి details లేకుండా ఏరకంగా పంపినారు? ఏరకంగా ఆమోదం వచ్చింది ?

THE HON. SRI G. LATCHANNA:—Proposals వెళ్లడం, దానిమీద ఆమోదం రావడం, వాటిని అమలు చేయడానికి ఉండే తేడా గౌరవ సభ్యులు గమనించలేదు అనుకుంటాను. మనం కొన్ని స్కీములను పంపుతాము. కొన్ని approve చేస్తారు, కొన్ని చేయరు. దీనిని చూచుకొని ఏదిముఖ్యమో చూచుకోవాలి. అవిషయం డిపార్టుమెంటు అధికారి చెప్పాలి. ప్రభుత్వం డిపార్టుమెంటు అధికారిని ప్రస్తుతం కోరిఉన్నది.

SRI V. VISWESWARARAO :— 29 లక్షలకు స్కీములుపంపాము అని రెండు లక్షలకు sanction అయినవని అంటున్నారు. వివరాలుఏమైనా ఉన్నాయా? లేక '29 లక్షల రూపాయలకు స్కీములు' అని మాత్రమే చెప్పినారా?

THE HON. SRI G. LATCHANNA:—బందరు నుంచి గుడివాడ రోడ్డు అని ఒక స్కీము. దానికి ఇంతఅవుతుంది అని అడుగుతాము. Approval అయినాక estimates పంపాలని కోరుతాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :— 29 లక్షల రూపాయలకు స్కీములు పంపాము అంటున్నారు. స్కీములలో different స్కీములు ఉంటాయి. ఇందులో రెండు లక్షల 90 వేలుమాత్రం వచ్చాయి. దీనితో ఒక స్కీమయినా అవుతుందా ? లేక ఉద్యోగులకే సరిపోతుందా ?

THE HON. SRI G. LATCHANNA:—సభ్యులు ఏస్కీములు approve అయినవో అడిగిఉంటే ఇదవరకే సందేహం తీరేది.

Construction of two reinforced concrete Jetties		Rs. 60,000
Provision of one transit shed	...	Rs. 75,000
Construction of approach road	...	Rs. 25,000
Port and Customs Officers Quarters for watchmen		Rs. 25,000
Navigation Aid	...	Rs. 10,000
Dredging alongside jetties	...	Rs. 10,000
Sounding, hydraulic observation, buoy estuary...		Rs. 10,000
Cargo lighters ...	...	Rs. 75,000

ఈ స్కీములు approve అయినాయి. వీటిని అమలుచేయడానికి estimates అడిగాము.

Loans to Class I and II Panchayats, etc., for construction of houses

22.

*130-Q : SRI S. VEMAYYA :— Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state the number of Municipalities, the number of Class I Panchayats and Class II Panchayats to which loans have been sanctioned to construct houses for Low-Income Groups in the State for the year ending 31st March 1956 ?

THE HON. SRI D. SANJIVAYYA :—

Municipalities	...	11.
Class I Panchayats	...	15.
Class II Panchayats	...	Nil.

SRI S. VEMAYYA:—ఏ ఏ జిల్లాల నుంచి proposals వచ్చాయి ? ఎంత మంజూరు అయినది? ఏవైనా pending లో ఉన్నాయా ?

THE HON. SRI D. SANJIVAYYA:— మచిలీపట్నం, అనంతపురం, గుంటూరు, గుంతకల్, నంద్యాల, రాజమండ్రి, చిత్తూరు, బాపట్ల, విజయనగరం, కర్నూలు, నెల్లూరు మునిసిపాలిటీలు, నెల్లూరు, గుంటూరు,

రాజమండ్రిలకు house sites కు కూడా కొంత డబ్బు యిచ్చాము. పంచాయితీలలో రాజంపేట, ఆలూరు, ద్వారపూడి, కొండపల్లి, పార్వతీపురం, తణుకు, రేపల్లె, ఉరవకొండ, తాడేపల్లిగూడెం, పలమనేరు, తాపేశ్వరం, వుయ్యూరు, మదనపల్లి, అత్తిలి, చిలకలూరిపేట.

SRI PILLALAMARRI VENKATESWARLU :—మునిసిపాలిటీలకు ఎంతెంత డబ్బు ఇచ్చారు ? పంచాయితీలకు ఎంత amount ఇచ్చారు ?

THF HON. SRI D. SANJIVAYYA :—మునిసిపాలిటీలకు 11 లక్షల 48 వేలు ఇండ్లు కట్టడానికి ఇచ్చాము. Hous3 sites acquire చేయడానికి 5 లక్షల 55 వేలు ఇచ్చాము. శ్రీకాకుళం జిల్లాబోర్డుకు రు. 39,200, పంచాయితీలకు రు. 1,51,730లు ఇచ్చాము.

SRI S. RANGANATHA MUDALIAR :—Have people to put in applications through co-operative societies or directly to the municipality?

THE HON. SRI D. SANJIVAYYA :—It is directly to the local bodies that applications have to be put in. If an individual wants to build a house under this scheme, loans will be advanced through co-operative societies.

SRI S. RANGANATHA MUDALIAR :—Have any houses been built by the Chittor Municipality?

(No Answer)

SRI G. YELLAMANDA REDDI :—క్లాసు 2 పంచాయితీలకు ఇవ్వలేదు అన్నారు. అంటే వారు apply చేయలేదా, apply చేసినా డబ్బు ఇవ్వలేదా ?

THE HON. SRI D. SANJIVAYYA :—నా దగ్గరఉన్న భోగట్టానుబట్టి apply చేయలేదనే తోస్తోంది.

SRI PILLALAMARRI VENKATESWARLU :— విజయవాడలో loans లో కొంత amount ఇచ్చి, తరువాత ఇవ్వవలసిన amount ఇవ్వకుండా ఆపుచేసినట్లు తెలుస్తోంది. ఆవిధంగా జరిగిన సందర్భాలు ఏమయినా మంత్రిగారి దృష్టికి వచ్చినవా?

THE HON. SRI D. SANJIVAYYA :—నాదృష్టికి రాలేదు.

Completion of Elections to Class II Panchayats.

23.

*136-Q : SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state :

2

(a) when the Government propose to complete the elections of Class II Panchayats; and

(b) the number of Panchayats to which elections have been completed so far?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) Elections to class II Panchayats have commenced and are being conducted at present. No date has been fixed for completion of these elections.

(b) So far elections to 1107 Class II Panchayats have been completed. This is till 15-6-1956.

SRI S. VEMAYYA :—ఎన్నికలు జరిగినచోటకూడా ప్రెసిడెంటు ఎన్నిక జరుగకుండా నిలిపినట్లు తెలుస్తోంది ఏ కారణాలవల్ల ఎన్నికలు నిలపాలని చెప్పారో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఇదివరలో temporary Presidents ను ఏర్పాటుచేసి వారిచేతనే President election, co-option జరిపించేవారు. వారు అక్రమ చర్యలు చేస్తున్నారని గవర్నమెంటుకు తెలిసిన మీదట ఎలెక్షన్లు నిలుపుదల చేయించి దానికి తగిన amendments చేయించి rules పంపినాము. ఇక ముందు ఎన్నికలు త్వరగా జరుగుతాయి

SRI P. SREERAMULU :—క్రొత్త పంచాయితీలకు ఎలెక్షన్లు సంవత్సరం నుంచి జరపడానికి చర్య తీసుకోలేదు. ఏ కారణంచేతనో చెబుతారా ? ఇటువంటి పంచాయితీలకు ఎలెక్షన్లు వెంటనే జరపడానికి ఉత్తరువులు ఇస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—పాత పంచాయితీ ఎలెక్షన్లు జరిపిన తరువాత క్రొత్త పంచాయితీలకు ఎలెక్షన్లు జరపడానికి ఇదివరకే ఉత్తరువులు ఇచ్చారు.

SRI G. JAGANNADHA RAJU :—భీమవరంతాలూకాలో దిరుసుమర్రు పంచాయితీ ఉంది. అందులో ఎనిమిది blocks ఉన్నాయి. ఒక block ప్రత్యేకంగా కోరిన తరువాత ప్రస్తుతం ఎలక్షను ఆపుచేశారు. దానికి కారణం మంత్రి గారు చెప్పగలరా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— A separate question may be put.

SRI PILLALAMARRI VENKATESWARALU :—ఇపుడు గవర్నమెంటు ఉత్తర్వులవల్ల ఎన్నిపంచాయితీబోర్డు elections ఆపుచేశారో చెప్పగలరా ?

20th August 1956]

THE HON. SRI A. B. NAGESWARA RAO:—A separate question may be put.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, ఇప్పటికి 4 నెలలలో 11వందల పంచాయితీలకు elections జరిపారు. సుమారు 4 వేల పంచాయితీలు ఉంటాయనుకుంటాను. సంవత్సరమంతా కూడా పాతపంచాయితీలకే జరిపితే కొత్త పంచాయితీలకు elections జరుపడం ఎప్పుడు ప్రారంభిస్తారండి ?

THE. HON. SRI A. B. NAGESWARA RAO :—September ఆఖరు లోపుగా వీలైనంతవరకూ పాత పంచాయితీలకు elections జరుపాలని, October లో క్రొత్తపంచాయితీలను Constitute చేయాలని.

SRI G. NARASIMHA MURTY:—అధ్యక్షా, ఇపుడు ఈElectionsసందర్భములో అమలాపురం తాలూకాలో కొమరగిరిపట్నం అనే పంచాయితీ రెండు revenue గ్రామాలుగా separate అయింది. Separation అమలులోనికి వచ్చింది కనుక బెండమూరు లంక అనే గ్రామానికి ఎన్నికలు జరుపడంలో ఆలస్యానికి కారణమేమిటో సెలవిస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—A separate question may be put.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అయ్యా, గవర్నమెంటు మధ్యమధ్య interfere అవడంవల్ల ఆలస్యమైందని తెలుసా ? రెండవది స్త్రీలను co-opt చేసుకుంటున్నారు వాండ్లు పంచాయితీబోర్డు President గా contest చేయడానికి అవకాశ ముందా అండి ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— Co-opt అయ్యే woman కు సర్వ హక్కులు వున్నాయి. President అవడానికికూడా సర్వ హక్కులున్నాయి.

SRI A. VENKATARAMA RAJU :—మీ order చేరే నాటికి temporary Presidents చేత జరుపబడినటువంటి President Elections ను మీరు approve చేస్తారా ? తిరిగి ఎన్నికలు జరిపిస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—అవి approve చేయబడుతాయండి. అవేమి రద్దు చేయడము లేదు.

SRI P. RAJAGOPALA NAIDU:—Temporary Presidents ను ఏ basis పైన nominate చేస్తున్నారు ?

[20th August 1956

THE HON. SRI A. B. NAGESWARA RAO:—వేరే ప్రశ్న వేయండి.

SRI P. NARASIMHAPPA RAO :—ఇప్పుడు స్త్రీలను co-opt చేసుకో మన్నారు. అందరూ ఆడవాండ్లయ్యేటప్పుడు మొగవాండ్లను co-opt చేసుకుంటారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—మొగవారిని co-opt చేసుకోవాలని అప్పారావుగారి అభిప్రాయమైనట్లయితే అటువంటి సూచనను పంపిస్తే ప్రభుత్వం ఆలోచిస్తుంది.

SRI S. VEMAYYA:—ఈ ఎన్నికలు జరుపడంలో జాప్యం జరుగుతుందని అందరికీ తెలుసు. ఇతర departments యొక్క సహకారముతోటి త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోరాదో సెలవిస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARO RAO:—ఇతర Departments సహకారము అక్కర లేకుండానే అదనపు సిబ్బందిని వేసి Elections జరుపుతున్నాము.

Removal of certain houses from the purview of the Rent Control Act.

25.
*235-Q : SRI M. NAGI REDDI :— Will the Hon. the Chief Minister be pleased to state whether it is a fact that this Government have issued orders, removing the houses whose construction was completed after 1st October 1953 from the purview of the Rent Control Act?

THE HON. Dr. B. GOPALA REDDI :— "Yes, Sir."

SRI E. AYYAPU REDDI :— Do this Government propose to suspend the Act completely with regard to houses constructed after 1st October 1953 ?

THE HON. Dr. B. GOPALA REDDI :— That is the order we have issued to all the Collectors.

Mr. SPEAKER :— 'That does not apply' means suspension.

Sri PILLALAMARRI VENKATESWARLU :—ప్లానింగు కమిషన్ ఏమైనా కారణాలు చెప్పిందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— క్రొత్తగా అనేక మంది ఇండ్లు కట్టుకొనుట ప్రోత్సహించడానికి చేసింది ఇది.

20th August 1956]

Requisitionచేస్తానంటే వాండ్లకు incentive వుండదు. అందువల్ల ఏదో time limit పెట్టి Government of India వారుచేశారు. మన గవర్నమెంటు కూడా అక్టోబర్ 1953 అయిన తర్వాత, కట్టిన వాటిని requisition చేయవద్దని order pass చేశాము.

SRI E. AYYAPU REDDI :—If a house which is constructed after 1st october 1953, is rented to an individual, will it come under the Rent Control Act?

THE HON. DR. B. GOPALA REDDI :— It will not apply.

SRI S. VEMAYYA :— ఇప్పుడు 2-3 ఇండ్లున్నా కూడా అవి rent కు యివ్వదగినవని తెలిసికూడా ప్రభుత్వము వాటికి మినహాయింపు ఎందువల్ల యివ్వవలసి వస్తుందో సెలవిస్తారా?

Right canal of Nagarjunasagar Project.

26
*71-Q : SRI S. VEMAYYA, SRI M. NAGI REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the capacity of the right canal of Nagarjunasagar Project has been reduced from 21,000 cusecs to 7,500 cusecs ; and

(b) if so, the reasons therefor?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

SRI S. VEMYAYA :— ఈ alignment తీసుకోవడంలో మొదట తీసుకున్న దానికంటే తక్కువ విస్తీర్ణము సాగయ్యేటట్లు alignment change చేసినట్లు తెలుస్తుంది. అది ఎంతవరకు నిజమో సెలవిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ప్రతి Session కు కాల్వలు మార్చేదిలేదండి. మొదటినుంచివున్నాయి. ప్రతి Session లోను answer చేస్తూనేవున్నాము. Original plan ప్రకారమే కాల్వలు త్రవ్వుతున్నారు. First phase మాత్రము 11,500 క్యూసెక్కులు యిచ్చేటట్లు capacity పెట్టుకొన్నారు. Second phase లో మిగిలిన 21,000 క్యూసెక్కులు complete చేస్తారు. వారవారానికి plan మార్చేది లేదు. Original plans అట్లనే వుంటాయి. త్రవ్వడం ప్రారంభిస్తున్నాము. ఎప్పుడో తర్వాత వచ్చేదానికి తొందరపడవలసిన అవసరములేదు.

[20th August 1956

SRI B. SANKARAIAH :—ఇదివరకు త్రవ్విన channels విషయంలో first phase లో కొంత వెడల్పు పెట్టడము, తర్వాత మళ్ళీ వెడల్పు పెంచడము, ఎక్కడైనా జరిగిందా? 21 వేల క్యూసెక్కులని మొదట నిర్ణయించి తరువాత ఎందుకు తగ్గించారు ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— రెండు భాగాలుగా చీల్చారు. ఇప్పుడు 122 కోట్ల రూపాయలకు estimate వేసినారు. దానిని ఖర్చు చేయవలసినపుడు 122 కోట్ల రూపాయలను ఒకేతూరి ఖర్చుపెట్ట లేము కదా. కాబట్టి first phase లో ఇంత ఖర్చు అన్నారు. దానికి తగ్గట్టు కాల్వ వెడల్పు పెట్టుకోవాలి. కాల్వ capacity పెట్టుకోవాలి. Work divide చేశారు. First phase మాత్రమే sanction చేయబోతున్నారు. ఇంకా చేయలేదు కూడా. చేయకుండానే ఈ ఖర్చులన్నీ జరుగుతున్నాయి.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, యీ ఖర్చుపెట్టే విషయంలో దశలవారీగా ఖర్చుపెట్టవచ్చును. నిర్మాణములో దశలవారీగా చేయవచ్చును. కాని sanction విషయంలో అంతకు ఒకేసారి కేంద్ర ప్రభుత్వ ఆమోదము కావాలని ఈ House లో చాలసార్లు వచ్చింది. మంత్రిగారుకూడా చేస్తామని వాగ్దానము చేశారు. ఒకేసారి sanction చేసే విషయం ఏమైంది ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఇంకా ఏదీ sanction కాలేదు. First phase కూడా sanction కాలేదు. ఖర్చేమో ఐపోయింది అపుడే. కాబట్టి తీర్మానాల కేముందిలెండి. తీర్మానాలు జరుగుతూనే వుంటాయి. కాని ఇంత వరకు sanction ఏమో కాలేదు. ఖర్చు మాత్ర మౌతున్నది.

SRI A. KALESWARARAO :— ఈ మధ్య తిరువూరు, నూజివీడు, చింతలపూడి తాలూకాలలో కూడా నాగార్జునసాగర్ అవతలికాల్వ అంటే నైజామ్ వైపు వచ్చే canal వల్ల సాగౌతుందని తెలుస్తుంది. అది first phase లో వచ్చేదా? లేకపోతే తర్వాత extension లో వచ్చేదా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఎడమప్రక్క కాల్వచాలా చిన్నకాల్వ- అది 11 వేల క్యూసెక్కులకు పెట్టియున్నారు. నాగార్జున సాగర్ బోర్డు meeting అయినపుడు అప్పారావుగారు మొదలైన మిత్రులు అక్కడకు deputation వచ్చినతర్వాత దానియొక్క capacity 15 వేల క్యూసెక్కులకు ఇపుడు హెచ్చుచేయబడినది. అంటే Tunnels వగైరాలన్నీ వెడల్పుగా పెట్టుతున్నారు. కాని కాల్వమాత్రము ఇపుడు 15 వేల క్యూసెక్కులనీరు carry చేయలేక పోవచ్చును. కాని వెంటనే ఎపుడో ఒక

తూరి assured గా 15 వేల క్యూసెక్కులకు పెంచి ఆ తాలూకాలకు నీరు సరఫరా చేయాలనే నిశ్చయానికి ప్రభుత్వము వచ్చింది. ఢిల్లీ ప్రభుత్వము కూడా దానిని అంగీకరిస్తుందని ఆశిస్తున్నాను.

Veterinary and Livestock Inspectors, etc., in the State.

24.

*10-Q: SRI M. RAJARAM:—Will the Hon. the Minister for Agriculture be pleased to state:

(a) the number of Veterinary and Livestock Inspectors and Stockmen employed in the State; and

(b) the duration of training period and the scale of pay for each category?

THE HON. SRI K. OBULA REDDI:—

(a) 1. No. of Veterinary and Livestock Inspectors employed in the State. ... 85

2. No. of Stockmen employed in the State. ... 11

(b) 1. Duration of the training and scale of pay —

Veterinary and Livestock Inspectors.	Stockmen
2 years.	11 months.
2. Pay Rs. 60-3-120 P. M.	Pay Rs. 60-3-105 P. M.

SRI P. RAJAGOPAL NAIDU:—ఎక్కించే ఉద్దేశ్యము ప్రభుత్వాని కేమైనా వుందేమండి?

THE HON. SRI K. OBULA REDDI:—ప్రస్తుతానికి లేదండి.

SRI P. NARASIMHAPPA RAO:—ఇపుడు ప్రతి తాలూకా Head quarters లో Veterniary Doctors లేరు. Live-Stock Inspectors మాత్రం వున్నారు. పై Villages నుంచి తాలూకా Head quarters కు పశువులను తీసికొచ్చినపుడు అక్కడ ఎవరుకూడా లేకుండ వున్నారు. అందువలన ప్రతితాలూకా Head quarters లో కూడా permanent డాక్టర్ వుండేటట్లు ఆలోచిస్తారా?

THE HON. SRI K. OBULA REDDI:—ప్రశ్నకు అడిగేదానికి సంబంధము లేదండి.

SRI P. SREERAMULU:—ఈ Animal Husbandry Department లో మన ప్రభుత్వముక్రింద వున్నటువంటి ఈ Live - Stock Inspectors కు కాని

Asst. Surgeons కు కాని మనప్రక్క నేవున్న మద్రాసు ప్రభుత్వము యిచ్చే scales నైనా యివ్వడము ధర్మమని ప్రభుత్వము గుర్తించి ఆ ప్రకారం ఉత్తర్వులు యిస్తుందా ?

THE HON. SRI K. OBULA REDDI :— ఆలోచించవచ్చును డబ్బు వుంటే.

SRI S. VEMAYYA :—Live Stock Inspectorsకు direct recruitmen వుంటుందా లేక Departmental గా క్రిందనుంచి promote చేసే విధానం ఏదయినా వున్నదా ?

THE HON. SRI K. OBULA REDDI:—Veterinary and Live Stock Inspectors Course was first started at the Government Dairy Farm Hanumanthavaka, Visakhapatnam District with ten students during 1955, and subsequently it has been converted into Emergency Veterinary Course with Central assistance with 150 admissions.

SRI G. PARANDHAMAYYA :—Live Stock Inspectors యొక్క duties ఏమయినా specify చేశారండీ ?

THE HON. SRI K. OBULA REDDI :— ఇది పశువుల అభివృద్ధి కోస వేరుగా చెప్పవలసిన అవసరం వున్నదాండీ ?

SRI N. SRINIVASA RAO :—Scale పెంపకం వచ్చినప్పుడల్లా డబ్బుంటే ఆలోచించవచ్చు నంటున్నారు. ఆలోచిస్తే డబ్బు వస్తుందా లేక డబ్బుంటే ఆలోచన వస్తుందా ?

Mr. SPEAKER :— This need not be answered.

Representation from the villagers of Tiruvur for taking up the rakattu near Tiruvuru.

29.

*155-Q : SRI V. VISWESWARA RAO :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) Whether the Government received any representation from the villagers of Tiruvuru requesting the Government to take up the rakattu near Tiruvuru to supply water for seven tanks in Tiruvuru taluk ; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) The detailed plans and estimates are awaited from the Additional Chief Engineer (Irrigation).

20th August 1956]

SRI V. VISWESWARA RAO :—అవి యెంత కాలములో పూర్తవు తాయి ? ఈ సంవత్సరం తప్పకుండా తీసుకుంటారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—దీని రహస్యం యిది. నాగార్జున సాగర్ left side canal దీనినంతా irrigate చేస్తుందనే ఉద్దేశ్యంతో ఈ scheme ను give up చేశారు 26-3-55 న. అంటే నేను మంత్రిగా లేని period లో. దీనిని పునరుద్ధారణ చేసి ఏమయినా చేస్తే లాభమా అని ఆలోచించాలి.

SRI V. VISWESWARA RAO :—మంత్రిగారు అసలు విషయం ఒప్పుకున్నందుకు చాలా సంతోషం. ఇప్పటికయినా left side canal 10 సంవత్సరాల లోపున రాదు కాబట్టి ఇదివరకే ఏదో కొద్దిగా ఖర్చుచేస్తే 7 చెఱువులకు నీరు సప్లయి చేయడానికి అవకాశం వున్నది. వాళ్లంతా బాధపడుతున్నారు. వెంటనే take up చేసేవిషయం ఆలోచిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Start చేస్తే ఎన్నేళ్లవుతుంది ? ఎన్నేళ్లలో నీళ్లుపారుతుంది ? Left side canal త్రవ్వే period కు యీ period కు ఎంత తేడా వుంటుంది? ఇవన్నీ ఆలోచించి ఉపయోగకరంగా వుంటే తప్పకుండా చేద్దాంఅనే ఉద్దేశ్యంతోనే మేము మంత్రులుగా వచ్చిన తరువాత information పంపించమని Additional Chief Engineer గారిని details అడిగాము.

SRI P. BAPAYYA :—ఈ రాకట్టు దగ్గరనుంచి రైతులు యిదివరకు 50 వేలు ఖర్చుపెట్టి channel త్రవ్వుకుని యిప్పటికే వ్యవసాయం చేసుకుంటు న్నారు. అది ప్రభుత్వానికి తెలుసును. కాబట్టి యిప్పుడు ఆగిపోతే వాళ్లు పెట్టినటువంటి డబ్బువృధాఅయి, ఎగువ ఆయకట్టుకూడా ఎందుకూ పనికిరాకుండాపోతుంది. ఇది తప్పనిసరిగా చేయించవలసిన అవసరం వున్నది. దీని విషయమై ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఎలాంటి హామీలు report రాకముందు చెప్పలేనండి. Report వచ్చినతరువాతగాని నేనేమీ చెప్పను.

Saradaniketanam Boarding and Lodging School at Guntur.

164

*463-Q: SRI P. VENKATASUBBAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of Boarders in the Saradaniketanam Boarding and Lodging School for orphan girls and widows at Guntur;

(b) the annual income and expenditure of that institution; and

(c) the subjects taught to the pupils in that institution?

THE HON. Dr. B. GOPALA REDDI :—

(a) 78.

(b) The annual income and expenditure for 1955-56 is as follows :—

Income	...	13,127-9-0
Expenditure	...	36,048-12-11

(c) (i) Bhasha Praveena Course with Telugu main and Sanskrit subsidiary in the Oriental College run by the Institution.

(ii) Sanskrit, English, Telugu, Social Studies, General Science and Arithmetic in the Oriental Middle School run by the Institution.

(iii) Sanskrit advanced classes II to IV.

(iv) Diploma in Music in the Music College run by the Institution.

(v) Needle work and Dress-Making, Embroidery, Cora-grass mat-weaving, Tape-weaving and Spinning in the Industrial School.

(vi) There is an ordinary Lower Elementary School also run by the Institution.

SRI S. VEMAYYA :—ఈ Institution కు కేంద్ర ప్రభుత్వంనుంచి సహాకారం వస్తుందా లేక రాష్ట్ర ప్రభుత్వమే అంతా భరిస్తుందా? ఇక్కడ వచ్చినటువంటి income ఏ బాపతులక్రింద వస్తుంది? ఎట్లా వస్తుంది income?

THE HON. Dr. B. GOPALA REDDI :—కేంద్ర ప్రభుత్వం ఏమి యిస్తుందో తెలియదు. The middle school was recognised by the Director of Public Instruction. Sanskrit, Social Studies, General Science and Arithmetic are the subjects taught in the school. The Industrial School attached to the Institution was recognised by the Director of Industries and Commerce. The elementary school also enjoys recognition of the Education Department. కావున డబ్బు Hindu Religious and Charitable Endowments Department వారు వేసుకుంటున్నారు.

SRI N. SRINIVASA RAO:— అధ్యక్షా, యీ శారదా నికేతనంలో ఉన్నటువంటి boarders లో Harijan లు widow లు ఏమయినా వున్నారా?

THE HON. Dr. B. GOPALA REDDI :—బహుశః ఉండే వుంటారు.

SRI K. SUBBA RAO :—ఈ శారదా నికేతనం స్థాపన చేసినప్పటినుంచి శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు తమ సర్వస్వము సమర్పించి పనిచేసినారు. వారు, చాలా వృద్ధాప్యంలో వున్నారు. వారి ఆస్తిపాస్తులు యావత్తు తీసుకున్నారు కనుక ప్రభుత్వంవారు గమనించి వారికి గౌరవవేతనం యిచ్చి ఏమయినా రక్షించడానికి అవకాశం వున్నదా?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇది ఆలోచించ వలసినటువంటి విషయంగా వున్నది. ఇప్పుడేమీ చెప్పలేను.

Grant of Land in Ganti Village.

165.
*356-Q: SRI G. NAGESWARA RAO :— Will the Hon. the Minister for Revenue be pleased to state:

(a) Whether it is a fact that S. No. 120 of Ganti Village, Kothapeta Taluk (East Godavary District) was given on a temporary patta to a political sufferer on 26-6-1950; and

(b) Whether it is also a fact that some Harijans of Ganti Village who had been cultivating that land from 1942 to 1950 were evicted from that land for providing the political sufferer?

THE HON. SRI K. CHANDRAMOULI :—

Clause (a): An extent of Acs. 4.00 out of S. No. 120 of Ganti Village, Kothapeta Taluk, East Godavari District was assigned to a political sufferer in June 1951.

Clause (b): The land in question had been under the occupation of some Harijans of Ganti Village, Kothapeta Taluk, East Godavari District from 1942 to 1947. It was not in their occupation during 1948 to 1950 or on the date of its assignment to the political sufferer in June 1951. It is not therefore true to say that the Harijans were evicted from the land in question for the purpose of granting it to a political sufferer.

SRI G. NAGESWARA RAO:—అధ్యక్షా, ఇది 1947 వరకే హరిజనుల ఆక్రమణలో వున్నదని చెబుతున్నారు. అది సరికాదు. 1950 వరకు కూడా వాళ్లు చేస్తున్నదే. అయినప్పటికి ఆ 4 ఎకరాలు objectionable అని తొలగించి

రాజకీయ బాధితులకు ఇచ్చారు. అయితే యిందులోనే ఇంకో 20 ఎకరాలు 1942 నుంచి చేస్తూనేవున్నారు. ఈ 20 ఎకరాలలోనూ అభ్యంతరం చెబుతూ పంటలు వేలం వేస్తే నానా బాధలు పడుతున్నారు. అందుచేత యీ 20 ఎకరాలయినా ఎందుకు assign చేయకూడదో దానికి objection ఏమిటో మంత్రిగారు సెలవిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఉన్న భాగాన్ని గురించి Political sufferers కు యిచ్చినటువంటి భాగాన్ని గురించి నేను చెప్పానండి. మిగిలినదాన్ని గురించి వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

SRI PILLALAMARRI VENKATESWARALU:—1947 వ సం॥రం వరకు హరిజనుల occupation లో వున్నదని చెప్పారు. వాళ్ల occupation లో లేకపోవడంవల్ల రాజకీయ బాధితుల కిచ్చాం అన్నారు. ఈ ఒక్క సంవత్సరం occupation ఎట్లా పోయింది ? హరిజను లాక్రమించినందుకు Revenue Department నుంచి ఏమయినా అభ్యంతరం వచ్చిందా ? అభ్యంతరం వున్నట్లయితే రాజకీయ బాధితులకు ఏ విధంగా ఈయగలిగారు ?

THE HON. SRI K. CHANDRAMOULI:—1947వరకూ వారున్నారండి. తరువాత వెళ్ళిపోయారు. ఎందుకు వెళ్ళిపోయారో అది వారికే తెలియాలి. నాకు తెలియదు. 1950 వరకు ఖాళీగా వున్నది. 1951 లో political sufferer కు యిచ్చాము. ఇది వున్నటువంటి విషయం. దీనిలో objectionable portion కూడావున్నది. Objectionable portion మాత్రమే మినహాయించి objection లేని portion వేరే cut చేసి దాంట్లో 4 ఎకరాలు political sufferers కు యిచ్చారు. Objection వున్నది యివ్వబడదు.

SRI P. VENKATA SUBBAYYA:—1948, 1949, 1950 సంవత్సరాలలో లేరని చెబుతున్నారు. ఈ మూడు సంవత్సరాలలో వాళ్లున్నట్టుగా ఏదైనా record ఉంటే రాజకీయ బాధితులను తొలగించి తిరిగి హరిజనులకు యివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా ?

Mr. SPEAKER :— ఇది hypothetical question.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇక్కడ record వున్నది. కాబట్టే రాజకీయబాధితులకు ఎందుకిచ్చారనే ప్రశ్నకు సమాధానం కావాలండి.

THE HON. SRI K. CHANDRAMOULI :—6 సంవత్సరాలు మెదల కుండాఊరుకొని యిప్పుడువచ్చి claim చేయడం ఏమిన్యాయంగావున్నది?

SRI S. VEMAYYA :—జవాబు చెప్పినప్పుడు eviction చేయడం నిజము కాదన్నారు. అట్లా eviction చేయకుండా యిప్పుడు ఉత్తరువులు పంపిస్తారా ? ఒక దఫా ఒకే సర్వే నంబరులో 4 ఎకరాలు యివ్వడం ఆక్షేపణలేనపుడు మిగతా దానికి కూడా ఆక్షేపణ లేదు కాబట్టి వాళ్ళను temporary గా నైనా సాగు చేసుకోనిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఆక్షేపణలేదని వేమయ్య గారు అనుకోవచ్చు. ఆక్షేపణవున్నదానిని విడగొట్టి యివ్వడానికి వీలులేదు. Political sufferers కు ఆక్షేపణ లేనిదాంట్లోనుంచే యిచ్చారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—Political sufferers కు ఇచ్చిన 4 ఎకరాలను 1947 వరకూ హరిజనులు occupy చేశారు. దానికి ఆక్షేపణ ఉన్నదని చెప్పారు. వాళ్ళను తొలగించిన తర్వాత ఆక్షేపణ పోయిందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— ఆ మాట చెప్పలేదే !

Special Allowances for the staff working in the Tungabhadra Project area, Adoni.

32.

*5-Q : SRI M. RAJARAM : Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether any Special allowances, are sanctioned for the staff of the Departments in the Tungabhadra Project area, Adoni ;

(b) if so, whether the Veterinary Department is one among them; and

(c) if not, why ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The Government granted certain concessions and amenities to the staff employed on the investigation and execution of the Tungabhadra Project. The staff of the Departments employed on the Project but stationed at Adoni were also drawing the Project Allowances. As the Accountant-General (Andhra) took objection for payment of Project allowances to staff employed in well-

developed places they were withdrawn with effect from 17-4-1956.
(b) and (c). No Veterinary staff has been sanctioned for the Project. The question does not arise.

SRI H. RAMALINGA REDDI :—May I know how long will this Department continue at Adoni ?

THE HON. SRI N. SANJEEVA REDDI ;— We have taken a decision to abolish the Yemmiganur Division. I think we will have continue the Adoni Division for some time more until the minor works are over.

Separate Sub-divisions for Superintending Engineers Circles.

40

*15-Q: SRI N. C. SESHADRI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) Whether there is any proposal before the Government to create separate sub-divisions for Superintending Engineers Circles to assist speedy procurement of essential materials for the execution of projects in those circles; and

(b) if not, why not ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The answer is in the negative.
(b) Such a course will not be helpful in any way, as the scarcity of essential materials is due to inadequate production. The Deputy Chief Engineer (Irrigation) has however been appointed as a Liaison Officer to keep special watch on the movement and transport of essential materials like cement, iron and steel required for the Public Works Department purposes.

SRI N. C. SESHADRI :—అధ్యక్షా ! ఈ చిన్న చిన్న project లకు కావాల్సిన essential material లేకుండా, ఇతర materials కావలిసివచ్చిన ప్పుడుకూడా ఈ ప్రాజెక్టు staff లోనుంచి ఎవరైనా ఎవరినైనా పంపించడమూ, వాళ్ళు తెప్పించుకోవడమూ, అందుమూలంగా యీ ప్రాజెక్టు work అంతా delay అయిపోవడం జరుగుతున్నది కాబట్టి కనీసం staff ను అయినా యీ సూపరింటెండింగు సర్కిల్సుకు attach చేసే యోచనను ప్రభుత్వం చేసిందా ? లేకుంటే యిక ముందైనా చేస్తుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—వచ్చినఇబ్బంది అంతా material లేకపోవడంవల్ల. Staff తక్కువ కావడంవల్ల కాదు ఈ ఇబ్బంది. ఇప్పుడు steel ఉందనుకోండి. మనకు 11 వేలటన్నులు కావలెననుకోండి.

ఈ year కు మనకు వచ్చినది వేయి టన్నులు. ఈ వేయి టన్నులను ఇంత మందికి పంచిపెట్టడం సాధ్యం కాకపోతుంది. కాబట్టి Government of India కు represent చేస్తున్నాం. ప్లానింగు మినిష్టరుగారు బెజవాడలో Sri T. T. Krishnamachari రితో మాట్లాడినారు. Chief Minister గారు ఢిల్లీకి గ యినప్పుడు మాట్లాడారు. నేనూ మాట్లాడాను. Material లేకపోవడంవల్ల ఇబ్బంది వస్తుంది కానీ, దాన్ని పంచిపెట్టడంలో చిక్కులేమీ లేవు. ఉద్యోగస్థులు కావలసినంతమంది ఉన్నారు. మన ఆంధ్రరాష్ట్రానికి కావలసిన material లేదు.

Gajuladinne Project of Pathikonda Taluk.

45

*140-Q: SRI P. HANUMANTHA REDDI :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the Government are aware of the fact that the work of the Gajuladinne Project of Pathikonda Taluk has not been taken up though the preliminary survey was completed two years back; and

(b) If so, the reasons for the delay ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) Yes.

(b) For want of adequate funds for execution of medium irrigation projects in the Second Plan, the consideration of the Scheme has been defered for the present.

SRI K. VIJAYABHASKARA REDDI:—అధ్యక్షా! గాజులదిన్నె ప్రాజెక్టు క్రింద సాగుఅయ్యే ప్రాంతంఅంతా చాలా వెనుకబడిన ప్రాంతం. Funds కొఱకు deposit చేశాం అంటున్నారు. ఇది దాదాపు కోటిరూపాయల ప్రాజెక్టు. ఈ కోటి రూపాయలు ఖర్చు లేకుండానే ఈప్రాంతాన్ని irrigate చేసేదానికి ఇంకొక అవకాశం ఉంది. Low-level canal నుండి ఒక distributaryను openచేస్తే ఈ ప్రాంతం అంతా irrigate అవుతుంది. అది తక్కువఖర్చు అవుతుంది కాబట్టి దానిని ప్రభుత్వం ఆలోచించి చేస్తుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఇదిచాలా Backward area అని నాకు తెలుసును. కర్నూలుజిల్లాలో పత్తికొండ ఏరియా బాగా backward area. అది famine-stricken area మాత్రమే కాకుండా, Malarial place అనికూడా నాకు తెలుసు. 5 వేల ఎకరాలు first crop క్రింద second crop క్రింద 3 వేల ఎకరాలు ఉన్నవి. దీనికి ఖర్చు 80 లక్షలు.

మీడియం ప్రాజెక్టుపై ఖర్చు పెట్టడానికి II plan లో 2.5 crores మాత్రమే ఇచ్చినారు. ఒక్కొక చిన్న ప్రాజెక్టుపై 80 లక్షలు ఖర్చుపెట్టడానికి డబ్బులేదు. ఇందులో విజయ భాస్కరరెడ్డిగారు చెప్పినట్లుగా ఇంకొక కాలువద్వారా లో లెవెల్ కెనాలునుండి supply చేయడానికి వీలుఅయితే తప్పకుండా ఆలోచిస్తాము. అది చాలా సులభమైన మార్గం. దానిని ఆలోచించి ఇంజినీర్లను consult చేసి అది సులభంగా వీలుఅయితే మాత్రం తప్పకుండా చేయిస్తాను.

Enforcement of Animal Husbandry Programme in the State.

98.

*13-Q : SRI N. C. SESHADRI :— Will the Hon. the Minister for Agriculture be pleased to state :

(a) whether the Animal Husbandry programme is in force in the State only in block areas or whether it is pursued in non-block areas as well ;

(b) if the answer to the second part is in affirmative the number of

(1) breeding bulls, (2) murrah buffalows, and (3) Bikaneer rams supplied in the non-block areas of Anantapur District ; and

(c) the agency through which these were supplied ?

THE HON. SRI K. OBULA REDDI :—

(a) The Animal Husbandry Programme in regard to the distribution of bulls and rams is not in force in non-block areas since 1954-55.

(b) and (c) :— Do not arise.

SRI N. C. SESHADRI :— ఈ Animal Husbandry Programme ను non-block area లో 1954 నుంచీ ఎందుకుగాను abolish చేసినారో మంత్రిగారు సెలవిస్తారా ?

THE HON. SRI K. OBULA REDDI:—పశుసంక్షేమ శాఖవారి పంపిణీ పథకం క్రింద ప్రభుత్వం గ్రామస్థులకు ఆబోతులను supply చేస్తుంది. వీటిని రెండు సంవత్సరముల కాలం వరకూ మాత్రం వారు ఉంచుకోవచ్చు. దానికి తగిన పోషణ, మాలీషు, దాని ఆరోగ్యం అంతాకూడా ఆ రైతులే చూడాలి. సంవత్సరానికి 60 సారులు దాటాలి. తర్వాత దానిని వారికే ఇచ్చేస్తారు. కానీ 1954-55 సంవత్సరంలో ఈలాంటి పథకమే అమలు

జరపాలా, లేదా అన్నది Cabinet లో కూడా ఆలోచనకు వచ్చింది. దానికి సంబంధించి పశుశాఖా డైరెక్టరుకు వ్రాయడంకూడాజరిగింది. వారి వద్దనుంచి report రాలేదు. రాగానే అది ఆలోచనలోకి తీసుకోబడుతుంది.

SRI G. PARAMDHAMAYYA :—Have the N. E. S. Blocks submitted their requirements to the Animal Husbandry Department?

THE HON. SRI K. OBULA REDDI :—A separate question may be put.

SRI H. RAMALINGA REDDI :—Bulls under this scheme have been supplied at a very exorbitant rate. Are the Government aware of it?

THE HON. SRI K. OBULA REDDI :—Government are not aware that the breed bulls are supplied at a very exorbitant rate.

SRI P. SREERAMULU :—ఈ Block areas కు supply చేసే ఈ "ముష్టాదున్నలు, ఈ బికనియర్ రామ్సు" ఉన్నాయే వాటితో Block areas లో Ongole bulls కూడా supply చేస్తున్నారా?

THE HON. SRI K. OBULA REDDI :—ఈ బ్లాక్ ఏరియాలో సప్లయి చేయడం మానుకొన్నందుకే ప్రశ్న వేశారు.

SRI VIJAYA BHASKARA REDDI :—ఇప్పుడు ప్రభుత్వందృష్టికి చాలా exorbitant rates కు supply చేసినారని సభ్యులు చెప్పినారు గనుక దీని విషయమై ఆపి, దానికి సంబంధించినవారిమీద తీవ్రమైన చర్యలను తీసుకోవడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

THE HON. SRI K. OBULA REDDI :—అలాంటి ప్రశ్న ఇంతవరకూ ప్రభుత్వ దృష్టిలో ఉదయించలేదండీ.

Working of the Fisheries Department.

150.
*342-Q: SRI G. NAGESWARA RAO :—Will the Hon. the Minister for Agriculture be pleased to state:

(a) whether the Government propose to institute an enquiry regarding the working of the Fisheries Department; and

(b) if so, whether a copy of the report will be placed on the Table of the House?

4

THE HON. SRI K. OBULA REDDI :—

(a) No. Sir.

(b) Does not arise.

(a) లేదండీ.

(b) అప్రశ్నే ఉదయించదు.

SRI G. NAGESWARA RAO :—అధ్యక్షా! Fisheries Department సరిగ్గా పనిచేయటంలేదని తెలుస్తోంది. అందుచేత దీనిని enquiry చేయించి, తిరిగి reorganise చేయడానికి ఏమైనా కృషిచేస్తారా?

THE HON. SRI K. OBULA REDDI :—ఎలాపనిచేయలేదో నాదృష్టికి తీసుకొనివస్తే ఆపని తప్పకుండా చేస్తాం.

SRI B. SANKARAIAH :—ఈ Agriculture నుండి Fisheries Department ను వేరుపరుస్తామన్నారుకదా! దానికి ఏమేమి చర్యలను ఇంతవరకూ తీసుకొన్నారండీ ?

THE HON. SRI K. OBULA REDDI :—హైదరాబాదుకు పోయిన తర్వాత ఈ ఆలోచన వస్తుంది.

Reserve forest in Mundur Village of Eluru Taluk.

8

*3-Q : SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Minister for Agriculture be pleased to state whether there is any Reserve forest or forest in Mundur Village of Eluru Taluk (taken-over village), West Godavari District and if so, to furnish the particulars thereof ?

THE HON. SRI K. OBULA REDDI :—
No, Sir.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అసలు forest లేదంటారా ?

THE HON. SRI K. OBULA REDDI :—అడిగిన ప్రశ్నకు 'లేదండి' సమాధానం చెప్పినాను.

SRI A. BAPINEEDU :—కాంగ్రెసు పెద్దమనుష్యులైన కొంతమంది ఆ అడవులలోని భూములను స్వాధీనం చేసుకున్నారు. యీ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా ? వచ్చినట్లయితే తగిన చర్యలు తీసుకుందుకు ప్రయత్నిస్తారా ?

THE HON. SRI K. OBULA REDDI:—పెద్దమనుషుల సంగతి ప్రభుత్వ దృష్టికి రాలేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:—పట్టాలు తీసుకున్నారనే విషయం మంత్రిగారికి తెలుసా ? లేక ఇప్పుడు మంత్రిగారిదృష్టికి తీసుకువస్తే ఆ పట్టాలను రద్దుచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI K. OBULA REDDI:—ముందు ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే తరువాత ఆలోచిస్తాము.

SHORT NOTICE STARRED QUESTION

Field Labour Societies.

167-A.

*835-E-Q : SRI G. NARASIMHA MURTHY :— Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state :

(a) Whether any representation has been received by the Government to affiliate all Field Labour Societies in the State to the Central Banks ;

(b) If so, what is the action taken by the Government in the matter ;

(c) the number of Field Labour Co - operative Societies and All Castes Agriculturists' Societies in East and West Godavari Districts; and

(d) the amount allotted to the Field Labour Societies through the Central Banks concerned with a view to support them through State Financial Aid ?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) Yes Sir, from Sri B. Appalaswamy, M.L.A.

(b) Sri Appalaswamy was informed that instructions were already issued to admit all Field Labour Co-operative Societies as members of Central Banks. The Registrar of Co-operative Societies was also asked to issue instructions to all Central Banks once again to admit the Co-operative Societies as members.

(c) The information has been called for from the Registrar of Co-operative Societies.

(d) No amount was granted by the Government to the Central Banks for granting loans to Field Labour Co-operative Societies.

SRI G. NARASIMHA MURTY :— డబ్బు యివ్వనిదే ఎవరినీ కూడా members గా చేర్చుకోక పోయినట్లయితే ఈ Field Labour Societies వల్లగాని, All Castes Agricultural Societies వల్లగాని ప్రజలకు ప్రయోజనం ఏమిఉంటుంది?

THE HON. SRI D. SANJIVAYYA :— వీరు Central Bank లో members గా చేరినట్లయితే Central Banks loans యిస్తాయి.

SRI B. SANKARAIAH:—Field Labour Societies కు subsidy ఇవ్వాలని rulesలో వుంది. అసలు ప్రభుత్వం యివ్వకపోతే Central Banks ఎక్కడనుంచి తెచ్చి యివ్వగలవు? ఇదివరకు కొన్ని Societies కు ఏ విధంగా యిచ్చారో G. O. లో కూడా వుంది. దానిని ఏవిధంగా impliment చేస్తారు?

THE HON. SRI D. SANJIVAYYA :—Field Labour Co-operative Societies కు subsidy యివ్వరు. Colonisation Societies కు subsidy యిస్తారు.

SRI P. VENKATASUBBAYYA :— New Colonisation Society లకు Banks యిచ్చే అప్పులకు maximum ఎంత ?

THE HON. SRI D. SANJIVAYYA :—Bye-laws లో ఏర్పాటుచేసిన విధంగా వుంటుంది.

SRI B. SUBBA RAO :—Field Labour Societes ను affiliate చేసుకోవలసిందిగా Central Banks కు instructions యిచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. ఇప్పుడు register అయినట్టి Field Labour Societies బ్యాంకులలో చేరకుండా ఎన్నో ఉన్నాయి. వాటిని affiliate చేసుకొనుటలేదు. అందువల్ల ప్రభుత్వం వారిచ్చిన instructions ను బ్యాంకులు వెంటనే అమలులోకి తెచ్చేలాగున ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— ప్రయత్నం చేస్తాము.

SRI A. VENKATA RAMARAJU :—Register అయిన Co-operative Societies కు Central Banks తో affiliation ఎన్నో సంవత్సరాల నుండి అడుగుతున్నారు. కానివారు refuse చేస్తున్నారు. ఈవిషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే తీసుకొన్న చర్యలు ఏమిటి?

THE HON. SRI D. SANJIVAYYA :— కాకినాడ, విజయవాడలలో refuse చేసినట్లు తెలిసింది. చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. మిగతా banks లో affiliate చేసుకొంటున్నారు. నా దగ్గరున్న information ప్రకారం తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలోని 153 societies affiliate అయినాయి. అప్పుడే 84 వేలకు పైగా అప్పులుకూడా యిచ్చారు.

20th August 1956]

SRI A. VENKATARAMA RAJU :—అమలాపురంలోని Central Bank మీద complaints ఏమైనా వచ్చాయా ? వచ్చినట్లయితే ఏమిచర్యలు తీసుకున్నారు ?

THE HON. SRI D. SANJIVAYYA :— కాకినాడ, విజయవాడ నేనుచెబితే మళ్లీ అమలాపురం అంటారేమిటి ?

SRI N. SRINIVASA RAO :—అధ్యక్షా ! పొట్టివాళ్ళు వెనకాల కూర్చోటంవల్ల చేతులు ఎత్తినప్పుడు మీకు కనబడుటలేదు. నేను యిదివరకు ఒక సారి చెప్పాను. యిప్పుడు నేను చేయిఎత్తినప్పుడు కూడా అట్లాగే జరిగింది. కాబట్టి నా seat మార్చాలని ప్రార్థిస్తున్నాను.

లంకల సొసైటీలు డబ్బు వసూలుచేయుటగాని, loans యివ్వటం గాని సరైన సమయంలో జరుగుటలేదు. ఇటీవలనే కొన్నిచోట్ల ప్రత్యేకమైన Inspectors ను వేసినారు. అందువల్ల అచ్చటివారు కొంత ఫలితాన్ని పొందుతున్నారు. మా ప్రాంతంలోకూడ అట్లానే Inspectors ను నియమించడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— తప్పకుండా ప్రయత్నం చేస్తామనే మాట గా॥ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(నవ్వులు)

SRI B. SANKARAIAH :— Co-operative Societies కు యిచ్చే subsidy లను గురించి చేసిన G. O. లను సభ్యులందరకూ supply చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—అభ్యంతరంలేకుండా చేస్తాము.

SRI PRAGADA KOTAIAH :— Central Banks వారు మామూలు activities కే చాలినంత డబ్బులేక బాధపడుతున్నారు. అటువంటప్పుడు Field Labour Co-operative Societies కు అప్పులు యిప్పించడానికిగాను ప్రత్యేకంగా Reserve Bank నుండి గాని, State Bank నుండి గాని కొంతసొమ్ము తీసికొని సెంట్రల్ బ్యాంకుల దగ్గర పెడతారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— Weavers కోసం ప్రయత్నం చేస్తున్నాము. Field Labour Co-operative Societies కు ప్రత్యేకంగా ఒక ఆర్థిక సంస్థను ఏర్పాటు చేయడానికి తప్పకుండా ఆలోచిస్తాము.

SRI G. NARSIMHA MURTY :— అధ్యక్షా ! Field Labour Co-operative Societies కు కల్పిస్తున్న సౌకర్యాలను All Castes Agricultural Societies కు కూడా కల్గచేయుటకు ప్రయత్నిస్తారా ?

[20th August 1956

THE HON. SRI D. SANJIVAYYA :—అన్ని సొసైటీలకు గూడాను. Agricultural Societies కు, హరిజన సొసైటీలకు అన్నింటికి కూడా కల్పిస్తాము.

SRI T. JIYYAR DAS :—అధ్యక్షా! Field Labour Co-operative Societies లో హరిజనులు ఎక్కువమంది ఉన్నారు. వీరిలో చాలామంది బీదవారున్నారని ప్రభుత్వానికి తెలుసునా ? ఇది సక్రమంగా జరిగేందుకు రిజిష్ట్రార్ క్రింద Deputy Registrar rank లో ఒక ఉద్యోగిని నియమించుటకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

THE Hon. Sri D. SANJIVAYYA :— అట్లా నియమిస్తే యిప్పుడున్న సమస్యలన్నీ పరిష్కారమవుతాయనే నమ్మకం నాకు కలుగజేసి నట్లయితే తప్పకుండా నియమిస్తాము.

SRI G. BAPAIAH :— Field Labour Societies ను register చేసేటప్పుడు ఆభూమి Revenue Department కు allot అయినదా, లేదా, అని చూస్తున్నారు. Revenue Department కు apply చేసినప్పుడు ఆభూమి register అయినదా, లేదాఅని చూస్తున్నారు. ఇట్లా జరుగుచుండుట వలన చాలా చిక్కులున్నాయి. ఈభూమి Revenue Department కు allot కాక పోయి నప్పటికీ Registrar కు register చేసుకొనేందుకు అధికారం యిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA :—District Collector and Deputy Registrar సాధారణంగా ఒకే ఊరిలో ఉంటారు. వారిద్దరు కలిసి ఒక గంటసేపు కూర్చొని కలెక్టరుగారు భూమి వున్నదని చెబితే రిజిస్ట్రారుగారు రిజిష్టర్ చేస్తారు.

SRI A. KALESWARA RAO :—Field Labour Co-operative Societies మాత్రమే కాకుండా Labour Co-operative Societies ద్వారా అందులోని బీదవారు ఇళ్ళు కట్టుకోడానికో, స్థలం కొనుక్కోడానికో కావాలంటే వారు బీదవారనే కారణంచేత Central Banks అప్పు లివ్వడంలేదు. ఆస్తులున్న రైతులకు యిస్తున్నారు. కాబట్టి ఈ Labour problem తీరుటకు Labour Co-opertive Societies కు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ప్రజలకు ప్రత్యేక సౌకర్యాలను కలుగచేయుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA :— ఈ ప్రయత్నాలన్నీ సాగుతున్నాయి. అనేక రకాలుగా సొసైటీలను ఏర్పాటు చేసి సాధ్యమైనంత వరకు సహాయం చేస్తున్నాము. Tenders లేకుండానే 10 వేల వరకు contracts యివ్వమని కొన్ని concessions యిస్తున్నాము. అడవి భూము

అయితే auction లేకుండా 3 నుంచి 5 సంవత్సరముల వరకు lease కు యివ్వమంటున్నాము. అనేకవిధాలుగా సహాయం చేస్తున్నాము. ఇంకా ఏమైనా గౌ॥ సభ్యులు చెప్పినట్లయితే ఆలోచిస్తాము.

SRI S. VEMAYYA :— Field Labour Co-operative Societies లో దేవస్థానం భూములుండడంవల్ల కొన్ని ప్రతిబంధకాలుంటున్నాయి. దానినిగురించి ప్రభుత్వానికి ఒక representation కూడా పంపించాము. దానిని ప్రభుత్వం పరిశీలించిందా ? అయితే దేవస్థానం భూములు ఈ సొసైటీలకు ఎప్పటినుంచి అందజేస్తారు ?

THE HON. SRI D. SANJIVAYYA :— ఇప్పుడు నెల్లూరు జిల్లాలో 3 సొసైటీలకు యిచ్చాము.

SRI A. VENKATARAMA RAJU :—భూమితీసుకుంటే register చేస్తామని Department వారు చెబుతున్నారు. భూమి register అయితేనే యిస్తామని Co-operative Rules లో వుంది. ఇందులో ఏ పని ముందుగా కావలసివుంటుంది?

THE HON. SRI D. SANJIVAYYA :— సాధారణంగా Collector గారు, Deputy Registrar గారు ఒకే గ్రామంలో వుంటారు. వారిద్దరుకలిసి భూమి వుందని లేదని అనుకొని, వున్నట్లయితే Registrar గారు రిజిష్టరు చేసుకుంటారు. వారిరువురు కలిసేచేస్తారు కాబట్టి ఏమీ యిబ్బంది వుండదు.

Minimum Wages Act and Trade Disputes Act.

167

*411-Q: SRI VAVILALA GOPALKRISHNAYYA: Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

At what stage the enactment to include the Motor Lorry Workers under the Minimum Wages Act and Trade Disputes Act stands ?

THE HON. SRI G. LATCHANNA :—

No enactment to include the Motor Lorry Workers under the Minimum Wages Act, 1948 and the Industrial Disputes Act, 1947 is contemplated, or is necessary, as lorry workers come under the purview of the two Acts.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, మన ప్రభుత్వము వేసినటువంటి ట్రైపార్టీకమిటీ ఆ విషయంలో చర్చచేసి సమగ్రంగా ఆలోచించిన తరువాత చట్టమును మార్పుచేయాలని వారు చెప్పారు. Andhra Com-

missioner of Labour కూడా ఆలోచించి ఇది ఇబ్బందిగా ఉంది కాబట్టి మార్పు చేయాలని అన్నారు. కాబట్టి చట్టాన్ని సవరించారా లేక వ్యాఖ్యానంలో ఏదైన మార్పుచేశారా అనేది వివరంగా చెప్పుతారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఇది వ్యాఖ్యానంలో వచ్చిన పొరపాటు అయిఉండవచ్చు. ఈ విషయమై 1936 లోని Payment of Wages Act ను మార్చడానికిగాను ఇండియా ప్రభుత్వము State Government అభిప్రాయాలను అడగడంకూడా సంభవించింది. State Government కు ఈవిధమైనటువంటి complaints వస్తున్నాయి. కాబట్టి lorry workers, employees in taxi service అనే పదాలు కూడా ఈ సవరణ సందర్భంలో చర్చించడం మంచిదనే అభిప్రాయాన్ని మన రాష్ట్రప్రభుత్వము ఇండియా ప్రభుత్వానికి తెలియజేసినది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఈ విధంగా మీరు District Labour Officers కు instructions ఇచ్చారా లేకపోతే ఇస్తారా?

THE HON. SRI G. LATCHANNA:—ఇప్పుడు Department పరిశీలనల రీత్యా lorry workers కు ఈరెండు చట్టాలలోను రక్షణ లున్నాయనే అభిప్రాయానికి ప్రభుత్వము వచ్చింది. ప్రత్యేకమైన complaints ఏవైనా ఉన్నప్పుడు తగినచర్య తీసుకుంటాము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా ! ఇప్పుడు కేసులు ఉన్నాయి. విచారణ చేస్తున్నారు. District Labour Officer దగ్గరకుపోతే ఇందులో మాకు అవకాశంలేకుండా ఉన్నది, మేము చెయ్యము అని చెప్పారు. అందువల్లచాల ప్రమాదం రాబోతున్నది. ఇప్పుడు మీరు ఈ అవకాశం ఉన్నదని చెప్పుతున్నారు. కనుక వారికి ఈ Act క్రిందనే సౌకర్యాలు కలిగించేందుకు emergent గా action తీసుకుంటారా ?

THE HON. SRI G. LATCHANNA :— స్పష్టంగా నేను మనవిచేస్తున్నాను. Non-official day నాడుకూడ ఈసమస్య వచ్చినపుడు గౌరవనీయులైన నాగేశ్వరరావుగారికి దీనిని గురించి మేము చర్చ తీసుకుంటామని చెప్పడం జరిగింది. Lorry workers ఈ రెండుచట్టాల purview లో ఉన్నారనే ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం. దీనిమీదనే మేము వ్యవహారం చేస్తున్నాము. Tribunal వారు ఇదికాదనే అభిప్రాయం చెప్పినందువల్లనే ఈ సవరణలో ఈ విషయాన్ని స్పష్టపరుస్తూ, అలాచేయండి అనికూడా ఇండియా ప్రభుత్వానికి తెలియ జేయడ మైనది.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—మూడు రోజుల క్రితము non-official బిల్లును గోపాలకృష్ణయ్యగారు ప్రతిపాదించినపుడు దీనిమీద చర్చ జరిగింది. ఆ రోజున గౌ॥ లచ్చన్నగారు ఒక G. O. లో కొన్ని Sections point out చేసినారు. ఆ విషయం Labour Commissioner గారితో సంప్రదించి అవసరమైతే చేస్తామనికూడా ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు. కాబట్టి దీని విషయమై supplementary questions అవసరం లేదేమో అనుకుంటాను.

[*Note* :— An asterisk* at the commencement of a speech indicates revision by the Member.]

II. POINT OF INFORMATION RE:

Shifting of Offices to Hyderabad.

SRI E. AYYAPU REDDI :—On a point of information, Sir. A report is published in yesterday's Indian Express that at the recent conference of the State Ministers at Hyderabad a decision was taken to shift all the offices to Hyderabad before 1st November 1956. Will the Hon. Chief Minister be pleased to make a statement with regard to that and will the Government place on the Table of the House, before the end of this sitting, the result of the conference ?

THE HON. Dr. B. GOPALA REDDI :— కర్నూలులోనివి, గుంటూరు, Madras లోనివి అన్ని ఆఫీసులు కూడా హైదరాబాద్‌కు తరలిస్తే మంచిదనే నిర్ణయానికి వచ్చాము. అదే వార్త పత్రికలలో కూడా వచ్చింది. Madras నుంచి కొన్ని ఆఫీసులు గుంటూరుకు, కొన్ని కర్నూలుకు తీసుకురావచ్చుననే భావం పోయి Madras నుంచి తరల్చేటప్పుడే Hyderabad కు తీసుకుపోవాలని, సాధ్యమైనంతవరకు నవంబరు 1వ తేదీకి అటో, ఇటో, చేయవలెననే ఉద్దేశ్యంతోనే ఆ నిర్ణయం చేయబడింది. (interruption) అది అంతా strictly confidential.

(At this stage, many Hon. Members asked the names of Heads of Departments and other key personnel to be announced.)

SRI PILLALAMARRI VENKATESWARLU :—Strictly confidential అయినటువంటి చీఫ్ సెక్రటరీగారి పేరు, Inspector General of Police పేరు రేడియోలోనే చెప్పారు. అందువల్ల మిగిలిన పేర్లుకూడా ఆ confidence ఏదో బైటికి తెలియజేస్తారా ?

Mr. SPEAKER :—When the Chief Minister says, 'it is confidential', we need not take notice of what we heard in the radio. What the Chief Minister says on the floor of the House is more authoritative.

III. MOTION UNDER RULE 74 OF THE ASSEMBLY RULES

Mr. SPEAKER :— The Hon. Member Sri K. V. S. Padmanabha Raju have given notice of the following :

" Under Rule 74 of the Assembly Rules, I hereby give notice of the following motion : that the attention of the Minister be called to a definite matter of urgent public importance, namely, in all the taken over estates of which Rent Reduction Act has since been applied, the repairs to the tanks breached owing to recent heavy rains, are undertaken neither by the estate holders nor by the Government. One is trying to shift the responsibility on the other. As a result the ryots are put to lot of trouble. "

It is not a matter for adjournment. It is a matter of ordinary day-to-day administration.

SRI K. V. S. PADMANABHA RAJU :— అధ్యక్షా, నేను ఇచ్చినటువంటి adjournment motion చాలా ప్రధానమైనటువంటిది. 1950 వ సంవత్సరం నుంచి 1956 వచ్చేవరకు, Rent Reduction Act apply అయిన దగ్గరనుంచి Government గాని, Landlords గాని ఎవరుకూడా responsibility తీసుకోలేదు. ఈ 5 years లో వచ్చినటువంటి rains వల్ల tanks అన్నీ complete గా smash అయిపోయినందున చాలా బాధపడుతున్నారు. ఇది చాల confusion గా ఉన్నది. ఇది చాల ప్రధానమైనటువంటిది కాబట్టి half an hour discussion ను House లో allow చేయాలని అధ్యక్షులవారిని, Cabinet ని కోరుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:—ఈప్రశ్నకుసమగ్రమైనటువంటి సమాధానం చెప్పాలంటే కొంతవ్యవధి కావాలి. లేకపోతే సమగ్రంగా చెప్పడానికి అవకాశంలేదు. అయినా ఈవిషయంలో నాకు తెలిసినంతవరకు సభ్యులకు మనవి చేస్తున్నాను. Taken over estates లో జమిందారీ areas లో గాని ఇంకెక్కడైనా గాని ఉన్నటువంటి Minor irrigation works గాని. tanks, wells మొదలైన వాటిని repair చేయడానికి మాకేమి అభ్యంతరంలేదు. కాని అన్నీ ఒక్కసారి చేయాలంటే అది సాధ్యమయ్యే పనికాదు, క్రమంగా అవి జరుగుతూఉన్నాయి. Floods విషయం వచ్చినపుడుకూడా కలెక్టర్లు అడగినంత grant ఇచ్చామని తెలియచేశాను. శ్రీకాకుళం జిల్లాకు 1,20,000 రూపాయలు, విశాఖపట్టణమునకు

1,40,000 రూపాయలు ఇచ్చాము. ఇంకా ఏమైనా ఉన్నట్లయితే నాకు తెలియపరిస్తే వాటినిగురించి భోగట్టా చేస్తాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Sir, a half-hour debate may be allowed.

Mr. SPEAKER :— I don't think it is necessary. Only recently the Hon Minister made a statement in regard to that.

IV. ADJOURNMENT MOTION RE :

Non-transfer of Personal Assistant to the Special Officer, Srikakulam District Board.

Mr. SPEAKER : The hon. Member Sri P. Narasimhappa Rao, has given notice of the following adjournment motion.

"This Assembly stands adjourned to discuss the situation created by the non-transfer of the Personal Assistant to the Special Officer, Srikakulam District Board, even though the Hon. Minister for Local Administration assured the House during the last budget session that the Personal Assistant concerned would be shifted in compliance with the demand of some Hon. Members of the Assembly whose grievance was that in consequence of the maladministration of the Srikakulam District Board the affairs of the said District Board are in an unenviable state."

I do not think this is a matter for adjournment. It is a matter of ordinary day-to-day administration. So, I do not think there is any need for adjournment. But as the Hon. Member says that there is an assurance given by the Hon. Minister in respect of this, I should like to hear the Hon. Minister.

THE HON. SRI A. B. NAGESWARA RAO :— The matter is under consideration, Sir.

SRI P. NARASIMHAPPA RAO :—సంవత్సరంనుంచి చెపుతున్నాము. మంత్రిగారు క్రిందటి బడ్జెట్‌లోకూడా చెప్పారు వెంటనే transfer చేస్తామని, ఇంతవరకు చెయ్యలేదు. అందుచేత ముఖ్యమంత్రిగారి notice కు తీసుకువద్దామనే ఇది పెట్టాము. ఇప్పటికి అయినా, అన్యాయం జరుగుతున్నపుడు, ముఖ్యమంత్రిగారు immediate గా action తీసుకొంటారని భావించాము.

THE HON. SRI A. B NAGESWARA RAO :—ఏమైనా వారు అక్రమచర్యలు చేసినట్లు వ్రాతపూర్వకంగా యిస్తేవారిమీద చర్య తీసు

కోవడానికి ప్రభుత్వం ఏమాత్రం వెనకాడదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

(At this stage, some Members rose to speak.)

Mr. SPEAKER :— No more discussion. Order, Order. I am not allowing any discussion now.

V. MESSAGE FROM THE GOVERNOR

Mr. SPEAKER :— I have to announce to the House that the following message dated the 13th August, 1956 has been received from the Governor of Andhra :

"In pursuance of article 207, clause (1) of the Constitution of India, I, Chandulal Madhavlal Trivedi, Governor of Andhra, hereby give my recommendation to the introduction in the Legislative Assembly, of the Madras General Sales Tax (Andhra Amendment) Bill, 1956."

VI. ANNOUNCEMENT RE: CONSTITUTION OF THE PUBLIC ACCOUNTS COMMITTEE

Mr. SPEAKER :—"I have to announce to the House that the following candidates have been nominated for election to the Public Accounts Committee for the financial year 1956 — 57.

1. Dr. B. Gopala Reddi
2. Sri A. V. Bhanoji Rao
3. Sri A. Bapineedu
4. Sri Gadiraju Jagannatha Raju
5. Sri T. N. Venkata Subba Reddi
6. Sri J. Chandramouli
7. Sri T. G. Timmaiah Chetti
8. Sri Pala Venkata Subbaiah
9. Sri K. V. Vema Reddi
10. Sri K. Vijaya Bhaskara Reddi
11. Sri P. V. R. Gajapathi Raju
12. Sri M. Satynarayana Raju
13. Sri Pillalamarri Venkateswarlu
14. Sri V. Visweswara Rao
15. Sri S. Ranganatha Mudaliar

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely 15, I hereby declare them to have been duly elected to the Committee on Public Accounts.

"Under Rule 166 of the Andhra Legislative Assembly Rules, I hereby nominate Sri T. N. Venkata Subba Reddi to be the Chairman of the above Committee".

VII. ANNOUNCEMENT RE: CONSTITUTION OF THE COMMITTEE OF PRIVILEGES

Mr. SPEAKER :—"I have to announce to the House that the following candidates have been nominated for election to the Committee of Privileges for the financial year 1956-57.

1. Sri Kallur Subba Rao (Deputy Speaker)
2. Sri K. Punnaiah
3. Sri V. Gopalkrishna
4. Sri G. Venkatareddi Naidu
5. Sri P. Kodandaramaiah
6. Sri H. Ramalinga Reddi
7. Sri M. Bapaiah Chowdary
8. Sri Allu Yeruku Naidu
9. Sri S. Vemayya
10. Sri B. Rami Reddi
11. Sri M. R. Appa Rao

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely eleven, I hereby declare them to have been duly elected to the Committee of Privileges.

"Under Rule 172 (4) of the Andhra Legislative Assembly Rules, I hereby nominate Sri K. Subba Rao, Deputy Speaker to be the Chairman of the above Committee."

VIII. ANNOUNCEMENT RE: CONSTITUTION OF THE ESTIMATES COMMITTEE

Mr. SPEAKER :— "I have to announce to the House that the following candidates have been nominated for election to the Estimates Committee for the financial year 1956 — 57.

1. Dr. B. Gopala Reddi, Chief Minister.
2. Sri P Ranga Reddi, Government Whip.
3. Sri K. V. Ramanayya Naidu
4. Sri T. Jalayya
5. Dr. M. Rangaiah
6. Sri P. Rajagopal Naidu
7. Sri L. Lakshamana Das
8. Sri P. V. R Gajapathi Raju
9. Sri Putumbaka Sreeramulu
10. Sri P. Thimma Reddi
11. Sri P. Sundarayya
12. Sri Pillalamarri Venkakareswarlu
13. Sri B. Ratna sabhapathi
14. Sri R. B. Ramakrishna Raju
15. Sri B. P. Sesha Reddi

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely fifteen, I hereby declare them to have been duly elected to the Estimates Committee.

"Under Rule 185 (3) of the Andhra Legislative Assembly Rules, I hereby nominate Sri K. V. Ramanaiah Naidu to be the Chairman of the above Committee".

IX. ANNOUNCEMENT RE: CONSTITUTION OF THE COMMITTEE ON SUBORDINATE LEGISLATION

Mr. SPEAKER: I have to announce to the House that the following candidates have been nominated for election to the Committee of Subordinate Legislation for the financial year 1956-57.

1. Sri E. Ayyapu Reddi
2. Sri A. Kaleswara Rao
3. Sri S. K. V. Krishnavatharam
4. Sri A. Bhagavanta Rao
5. Sri D. Sanjivayya (Minister)
6. Sri P. Basi Reddi
7. Sri Gottumukkala Jagannatha Raju
8. Sri D. V. Subba Rao
9. Sri B. V. Subba Reddi

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely nine, I hereby declare them to have been duly elected to the Committee on Subordinate Legislation.

"Under Rule 193 of the Andhra Legislative Assembly Rules, I hereby nominate the Hon. Sri D. Sanjivayya to be the chairman of the above Committee."

X. GOVERNMENT BILLS.

(1) *The Andhra Tenancy Bill, 1956.*

THE HON. SRI K. CHANDRAMOULI:—MR. SPEAKER, Sir, I have the honour to move 'that the Andhra Tenancy Bill, 1956, be referred to a select Committee of this House'.

As Hon. Members are aware, the Government some time ago appointed the Land Reforms Committee with Sri Lakkaraju Subba Rao as Chairman to examine the question of Land reforms in the State, having regard to the existing social conditions and needs. The Committee submitted its report towards the end of last year. The report is a voluminous one and the various recommendations contained therein have been under the active consideration of the State Government for some time past. The report was released for publication in July, 1956. The Govern-

ment apprehended that in anticipation of legislation following the recommendations of the Committee, existing tenants may be dispossessed of the lands in their occupation, and considered that such a course of action on the part of land lords should be prevented. Accordingly, the Legislative Assembly not being in session, the Andhra Cultivating Tenants Ordinance, 1956, was promulgated with a view to protecting the tenants who were then in possession from unjust eviction. This ordinance will cease to operate at the expiration of six weeks from the commencement of the present session of the Assembly. The Government have therefore decided to undertake legislation for replacing the ordinance by an act of Legislature providing for more permanent measures of tenancy reform. The Bill before the House accordingly provides for the regulation of the rent payable by a tenant to a land lord and the prescription of a minimum period for agricultural leases and other incidental matters.

The Andhra Land Reforms Committee, after a study of the rents prevailing in various parts of the State, came to the conclusion that the tenant was entitled to a higher proportionate share in produce than which he had been getting hitherto They have accordingly recomended that in the prevailing circumstances, state regulation of rent is both necessary and desirable. They have recommended that this regulation should take the form of a fixation by statute of certain maximum rates of rent, expressed in terms of a percentage of the gross produce the parties being free to settle the rents among themselves within these prescribed maxima or in case of dispute get the fair rent adjudged by the prescribed authority. Following the recommondations of the Land Reforms Committee, the Bill specifies maximum rates of rents ranging from $28\frac{1}{3}\%$ to 50% of the gross produce for different classes of lands and for different crops. The above proportions will apply to all the crops grown on the land but the tenant shall be entitled to the whole of the straw. While the tenant will bear all cultivation expenses, the landlord will be liable to pay all dues normally payable to the Government and local bodies, the excess charge for irregular irrigation, however, being borne by the tenant. Subject to the maxima aforesaid, it shall be open to the landlord and the tenant to agree between themselves as to the rent payable. Notwithstanding such agreement, however, it shall be open to either party to get the fair rent determined by the prescribed authority. The Bill also provides for the remission of rent in cases where

there has been a total or partial failure of crops due to widespread calamities such as cyclone, draught or flood.

The Andhra Land Reforms committee also examined the question whether some degree of security of tenure should be provided to the tenants in the form of a prescribed minimum period of lease. They have observed that in this State annual leases are the prevalent feature and have pointed out that this system suffers from several disadvantages, for instance, failure of crop occurs once in 3 to 5 years and there is no guarantee to the tenant that he will be able to make good the loss incurred in a bad year in succeeding good years. Also, the tenant is not in a position to plan his crops properly especially in the case of long term crops and those which heavily deplete the soil. They have therefore considered that there should be a minimum period for agricultural leases and that this period should be long enough to cover an average round of good, bad and indifferent years, and to enable the tenant to plan his crops intelligently, and yet not so long as to make a change in tenancy or resumption for personal cultivation impossible at reasonable intervals. In this connection, they have noticed the existence of biennial and triennial rotation zones of irrigation in the delta areas; and a three-year crop rotation in Rayalaseema and have observed that there would be an obvious advantage in allowing a tenant to enjoy a whole number of these rotation periods. Having regard to all the above considerations, they have finally recommended that the minimum period of lease should in future be six years. In accordance with the above recommendation, the Bill Provides that the minimum period of all future agricultural leases shall be six years All the tenancies subsisting on the date of promulgation of the Ordinance and protected by such Ordinance, and all tenancies subsequently entered into up to the date on which the provisions of this Bill come into force will continue for a period of three years from the commencement of the current agricultural year, or until their expiry in the normal course; whichever is later. The Bill also provides that in the event of a change in the ownership of the land during the currency of a lease, the tenant shall be entitled to continue the tenancy on the same terms and conditions for the unexpired portion of the lease; and that, if a cultivating tenant dies, his widow or his lineal heirs shall have the option to continue the tenancy for the unexpired portion of the lease on the same terms and conditions on which the deceased tenant was holding. Provision is also made for the termination of the tenancy and

eviction of tenants during the currency of a lease in cases where, among others, the tenant has failed to pay the rent due, or has misused the land.

The Bill does not apply to plantation areas, to orchards where the lease is for the enjoyment of the usufruct only, and to Government lands.

As the Hon. Members would have realised, the Tenancy Bill incorporates in the main, the relevant recommendations of the Andhra Land Reforms Committee. The wealth of experience of the Chairman and the Members of the Committee in a variety of fields, their intimate knowledge of the agrarian conditions in this State and the elaborate enquiries undertaken by them, including visits to the representative tracts in this State before the finalisation of their Report, entitle their recommendations to the greatest weight. The recommendations of the Committee in regard to tenancy reform involve the conferment of a substantial benefit on the tenant class; at the same time their proposals do not render the leasing of lands so unalternative and unremunerative as to deter land owners from leasing out the lands at all thereby depriving thousands of tenants of means of independent livelihood. I am sure that these fair and reasonable recommendations of the Committee, which have now been incorporated in the Bill have commended themselves to the acceptance of most, if not all, of the Hon. Members.

I now request that the motion for reference to Select Committee be passed. At the meeting of the Select Committee, there will be ample opportunity for a detailed discussion in regard to the various clauses of the Bill.

Mr. SPEAKER: Motion moved:

"That the Andhra Tenancy Bill, 1956, be referred to a Select Committee consisting of the following members —

1. Sri K. V. Ramanayya Naidu.
2. ,, N. P. Chengalraya Naidu.
3. ,, V. Kurmayya.
4. ,, M. Rajeswara Rao.
5. ,, S. K. V. Krishnavatharam.
6. ,, V. V. Krishnam Raju Bahadur.
7. ,, G. Latchanna (Minister for Electricity & Social Welfare)
8. ,, Vijaya Bhaskara Reddi.

Mr. Speaker] [20th August 1956

9. Sri K. Chandramouli (Minister for Land Revenue)
10. „ P. N. Appa Rao.
11. „ C. V. Suryanarayana Raju.
12. „ Pillalamarri Venkateswarlu.
13. „ A Venkatarama Raju.
14. „ B. Rathnasabhapathy Chetty.
15. „ M. Satyanarayana Raju.

THE HON. SRI K. CHANDRAMOULI: Sir, I want to make a suggestion before discussion is commenced.

ఈ బిల్లు Land reforms కు సంబంధించినది కాకుండా, ఇది కేవలము కౌలు దార్ల చట్టముమాత్రమే. కనుక గౌరవనీయులైన సభ్యులు దీనికి సంబంధించి మాత్రమే మాట్లాడితే బాగుంటుందని మీద్వారా మనవిచేస్తున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI:—సీలింగు మొదలగు విషయాలన్నీ తరువాత వస్తాయి. ఇప్పుడు అవన్నీ మాట్లాడితే చాలా ఇబ్బంది అవుతుంది. It is taken in parts.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Tenancy గురించే discussion జరుగుతుంది. కాని దీనిలో 2, 3 విషయాలు మిళితము చేయబడుతాయి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఈ subject కు confine కావలెననిఅన్నారు. Land reforms, tenancy మొత్తం మీద వచ్చినప్పుడు సీలింగ్సు మొదలగునవి involve అవుతాయి. అందువల్ల సీలింగ్సుమీద మాట్లాడక పోవచ్చు కాని, సీలింగ్సు touch చేయడానికి అభ్యంతరం ఉండదు అనుకొంటున్నాను. ఒక tenancy కి మాత్రమే confine కావాలిఅంటే, land reforms మొత్తానికి సంబంధించి కాదు. దాంట్లో అన్ని subjects వస్తాయి. అన్ని touch చేయవలసిన అవసరం ఉంటుంది. అందువల్ల ఆవిధంగా మాట్లాడడానికి allow చేయవలసిందని కోరుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :—ఒక బిల్లు House ఎదుట ఉన్నప్పుడు, ఆబిల్లుకు సంబంధించిన విషయాలు మాట్లాడకుండా ఏదేదో మాట్లాడుతాము, అన్నివిషయాలు మాట్లాడుతాము అంటే, ఇంక దేన్ని గురించి అయిన మాట్లాడవచ్చు. కనుక బిల్లుకు సంబంధించ నటువంటి విషయాలు మాట్లాడడం బాగుండదని మనవిచేస్తున్నాను.

20th August 1956]

Mr. SPEAKER :— The contention of the Hon. Members is that ceilings also form part of land reforms. As far as possible the members will try to confine to the provisions of the Bill which is before the House.

Sri Vavilala Gopalakrishnayya has given notice of an amendment that the report should be submitted to the Assembly on the 25th. We are not sitting up to 25th.

THE HON. Dr. B. GOPALA REDDI :—It can be 22nd or 23rd.

THE HON. SRI K. CHANDRAMOULI :— Ordinance issue చేశాము కాబట్టి అది expire అయ్యేలోపల ఇది కావలసి యుంటుంది. కనుక ఈ sitting లోనే పూర్తిచేయాలని మనవి చేస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU — ఈ sitting లోనే పూర్తిచేస్తాము. దానికేమి అభ్యంతరంలేదు. అయితే ordinance issue చేశారు. అది expire అయిపోతుంది అనేదిమాత్రం పూర్తిగా correct కాదు. ఈనెల 8 వ తారీకునుంచి ఆరువారములు అంటే సెప్టెంబరు 24 వ తేదీవరకు time ఉంటుందన్నమాట.

Mr. SPEAKER :— 19th of September is the last date before which the ordinance expires and we cannot have another sitting before that date.

THE HON. Dr. B. GOPALA REDDI :— Besides, the President requires at least 10 or 15 days. They have been repeatedly asking not to hurry them up at the last moment. So, they want at least a fortnight's time to scrutinize and give the assent.

Mr. SPEAKER : So, I will fix 22nd August. I request the Hon. Chief Minister to see that copies of the Select Committee Report are supplied to the members on the evening of 22nd so that no member can say that he has not received the report of the Select Committee.

THE HON. Dr. B. GOPALA REDDI : Sir, the Select Committee may meet this evening and also tomorrow morning because we will be meeting tomorrow at 1 P. M.

SRI M. SATYANARAYANA RAJU : రేపు మధ్యాహ్నం 1 గంట లోపుగా నివేదిక ఈయడం సాధ్యమా ?

THE HON. Dr. B. GOPALA REDDI : After all, there will not be many points and if they are decided, the entire Bill can be gone

Sri B. Gopala Reddi] [20th August 1956

through. The Select Committee may sit from 3 P. M. to 6 or 6.30 P. M. today. I am sure they will be able to finish the Bill in two days.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, President గారు తమ మీద దీనిని రుద్దుతున్నారు, అయితే త్వరగా తేల్చలేకుండా ఉన్నాము గనుక 15 రోజులు time అడిగాము చెప్పారు. అటువంటప్పుడు Select-Committee రిపోర్టు వచ్చినతరువాత 2, 3 రోజులైన సభ్యులకు time ఇవ్వకుండా 23వ తేదీకి Session అయి పోతుంది కాబట్టి 22 కే దీన్ని పూర్తి చేస్తామని చెప్పడం అంత charitable గా లేదేమోనని మనవి చేస్తున్నాను. కనుక దీనికి thread-bear discussion కు అవకాశం ఇవ్వవలసి యుంటుంది.

Mr. SPEAKER: You will have full discussion on the matter. If there is need, we will sit for some time more. But the Bill will come up for discussion in the House on the 23rd and copies of the report will be supplied to members on the 22nd evening so that the members can get prepared for discussion on the 23rd. We shall think of the time necessary for discussion later.

Now, general discussion will commence. I don't think it will be proper for the members of the Select Committee to take part in the debate now. Mr. G. Yellamanda Reddi will commence the debate.

THE HON. Dr. B. GOPALA REDDI: But the members of the Select Committee must be in their seats to listen to the speeches made though they may not participate in the general discussion.

SRI G. YELLAMANDA REDDI :— అధ్యక్షా, మన ప్రభుత్వంవారు చాలాకాలముగా ప్రజలు ఆందోళన చేస్తున్న కౌలుదారీ రక్షణబిల్లును యీనాటికైనా తీసుకునివచ్చినందులకు, అది అంత తృప్తికరముగా లేకపోయినప్పటికినీ కొంతవరకైనా సంతోషిస్తున్నాము. అయితే యీ బిల్లులో మంచివిషయాలు లేకపోగా, చెడ్డలను గురించి అయినా మాట్లాడేముందు, అసలు ప్రభుత్వం యీ బిల్లును తయారుచేయించి తీసుకునివచ్చి ప్రతిపాదించడములో ప్రభుత్వము యొక్క విధానము ఏమిటి? ఉద్దేశము ఏమిటి ? యీ బిల్లు యొక్క పునాదులు ఏమిటి? అనే విషయాలన్నీ తెలుసుకున్నప్పుడే, యీ బిల్లు యొక్క సారాంశమును అవగాహన చేసుకోటానికి సంపూర్ణమైన అవకాశముకలుగుతుందని సభ్యులు గుర్తించ గోరుతున్నాను. మంత్రిగారు యీనాడు యీ బిల్లును ప్రతిపాదిస్తూ దీనికొరకు వేసిన లక్కరాజు సుబ్బారావుగారి కమిటీ చేసిన అపూర్వమైన సూచనలు, వాటిని గురించిన ప్రస్తావనలు, కౌలుదార్ల రక్షణను గురించిన విషయాలు యిక్కడ

ప్రస్తావించారు. ఈ బిల్లును తయారుచేయడములో సుబ్బారావుకమిటీవారి సిఫార్సులను ఆధారంగా తీసుకుని ఇది ఒక రకమైన phylosophy ని, సిద్ధాంతాన్ని సూచిస్తున్నది. దీనినిబట్టి మన ప్రభుత్వము యొక్క వైఖరి, విధానము, వ్యవహారము ఏ రకంగా మారుతున్నదో గుర్తించాలి. లేకపోతే ప్రభుత్వం కౌలుదార్ల రక్షణనే ప్రధాన లక్ష్యముగా పెట్టుకుని యీ బిల్లును తయారుచేసియున్నట్లయితే, దీనికి ఇంత విమర్శకు చోటు ఉండేదికాదు. ఇందులో ఉన్న ఆంతరంగిక లక్ష్యము ఏ విధముగా ఉన్నదో గూడా గ్రహించుకోవచ్చు. భూసంస్కరణలు అని ప్రభుత్వం వేసిన లక్కరాజు సుబ్బారావుగారి కమిటీ సిఫార్సులమీద ప్రభుత్వము ఒక చిన్న booklet ను తయారుచేసి యీ శాసనసభలో మన కందరికీ circulate చేశారు. ఆ సిఫార్సులను యీ బిల్లుకు పునాదులుగా తయారుచేశారు. ఎందువల్లనంటే ముఖ్యమంత్రిగారు ఆ సిఫార్సులనుగురించి వరుసగా సమాధానముయిస్తూ, కమిటీ రిపోర్టు వచ్చింది, అందులో వారి అభిప్రాయాలు యీ విధముగా చెప్పారు అని చెప్పారేగాని, ఆ రిపోర్టుమీద ప్రజాభిప్రాయము సేకరించటానికి ప్రభుత్వము పూనుకోకుండా, శాసనసభలో తన అభిప్రాయములు mould చేయటానికి ప్రయత్నిస్తూ ఆ రిపోర్టును పూర్తిగా బైటికి రానివ్వకుండా step by step గా బైట పెట్టుతున్నట్లుగా స్పష్టమగుచున్నది. ఈనాడు ప్రభుత్వము మనకు circulate చేసిన booklet చూస్తే, అసలు భూసంస్కరణలు అనేవే సాధ్యముకాదు. మనకు అవి అవసరము లేదని, అనేక విధాలుగా సారములేని వాదనతో, ప్రపంచములోని అన్ని పార్టీలవారు reject చేసిన వాదనలతో ముందుకువెస్తూ ప్రభుత్వము తయారుచేసి circulate చేసిన booklet ను చూస్తే, చాలా విచారించదగిన విషయమని, దానివల్ల ప్రయోజనము ఉండబోదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. Circulate చేసిన booklet లోని విషయాలు చదివితే, యీ బిల్లులో ఉన్న ప్రభుత్వోద్దేశము ఏమిటో మనకు స్పష్టముగా బోధపడుతుంది. భూస్వాములనుండి భూములను హఠాత్తుగా లాగుకుంటే, వారికి కష్టం కలుగుతుందట, కష్టం! భూస్వాములకు నష్టపరిహారము హెచ్చుగా యివ్వవలసి వస్తుందట. ప్రతి కుటుంబానికి భూగరిష్ట పరిమితి నిర్ణయించటానికి భూమి ఏమీ మిగలదట. అందువల్ల గరిష్టపరిమితిని నిర్ణయించడము అక్కరలేదంటున్నారు. దేశములో ఉన్న కాంగ్రెసుపార్టీగాని, మరే యితర పార్టీలుగాని ఏ ఉద్దేశ్యముతోనైతే, ఏ ఆశయముతోనైతే గత ఎన్నికలలో........

THE HON. Dr. B. GOPALA REDDI:—గౌరవసభ్యులు యల్లమందా రెడ్డిగారు చెప్పినదంతా విన్నామండి. ఈ tenancy reform కు సంబంధించినంతవరకూ, యీ బిల్లుకు సంబంధించినంతవరకూ చర్చించితే మంచిదని

నా కోరిక. నాదేదో భూములకు ceiling, దానికి సంబంధించిన యితర problems అన్నీ యీ బిల్లు సందర్భములో మాట్లాడితే, అవి అన్నీ యీ బిల్లుకు సంబంధములేదని అంటున్నాను.

(At this stage Mr. Deputy Speaker occupied the chair.)

SRI G. YELLAMANDA REDDI :— నేను అవిఅన్నీ మాట్లాడటము లేదండి: అసలు యీ Tenancy Bill ను ఏవిధంగా తయారు చేశారో, అసలు దీనికి పునాదిఏమిటో ఎటువంటి బిల్లును తీసుకుని రావలసియున్నదో, ప్రభుత్వము ఏవిధంగా బిల్లు తయారుచేసి తెచ్చారో చెబితేగాని, అసలు విషయము సభ్యులకు బోధపడదు. ప్రజలు ఏలాంటిబిల్లు కోరుతున్నారో నేనుచెప్పేది మన ముఖ్యమంత్రి గారు కొంత ఓపికతోఉండి విన్నట్లయితే, నా అభిప్రాయము, యీ బిల్లులోఉన్న లోపములు అన్నీ బోధపడుతాయి. అందువల్ల యీరోజున కౌలుదార్ల రక్షణ బిల్లులోని భావము అర్థమవుతుంది.

Mr. DEPUTY SPEAKER :— ఇప్పుడు మీచేతికి యిచ్చిన బిల్లుకు, దాని scope మంచిచెడ్డలకు సంబంధించి నంతవరకే మాట్లాడండి.

SRI G. YELLAMANDA REDDI:—అవును. ఈబిల్లు యొక్క లక్ష్యము దీని అంతరార్థము, దీనిలోని లోపాలు అన్నీ నేను చెప్పేదానివల్ల అవగాహన అవుతాయి. అప్పుడు యీ బిల్లు యొక్క ఉపయోగము ఏమిటో, ప్రజలు ఎంత వరకు దీనివల్ల లాభములు పొందగలుగుతారో చెబుతున్నాను.

నేను కమ్యూనిస్టుపార్టీ తరఫున మాట్లాడుతున్నానని అంటున్నారు. నేను పార్టీతరఫున మాట్లాడడములేదు. నేనుచెప్పేది అంతావింటే, నేను కాంగ్రెసుపార్టీ తరఫునే మాట్లాడుతున్నానని మీకు బోధపడుతుంది. ఈబిల్లు కౌలుదార్ల రక్షణకు ఏవిధముగానూ తోడ్పడదు. ఈ బిల్లులోని ఉద్దేశ్యము ఏమిటంటె కౌలుదార్లను శాశ్వతముగా నాశనముచేసే పద్ధతిలోనే కౌలుదారీ విధానములో ఏమాత్రము మార్పులేకుండా ఉండేటట్లుగానే ప్రభుత్వము ప్రధాన లక్ష్యముగా పెట్టుకొని యీబిలును తయారుచేయించి తెచ్చారు. ఈనాడు కేంద్ర ప్రభుత్వం నియమించిన Planning Commission వారుగాని, కేంద్ర ప్రభుత్వంగాని కౌలుదార్లకు శాశ్వతముగా రక్షణ గలిగించాలి అని చెబుతున్నప్పుడు, దున్నే వాడికే భూమి ఉండాలి అనే విధానమును సూచిస్తున్నప్పుడు, రైతుకు శాశ్వతముగా భూమిమీద హక్కు ఉండేటట్లుగా భూసంస్కరణలు కోరుతున్నప్పుడు, యీనాడు ప్రభుత్వం యీవిధమైన బిల్లును తీసుకుని రావడములో కేంద్ర ప్రభుత్వంవారి ఆశయమును నిర్వహించటానికి వీలులేకుండా పోతున్నదని

గుర్తించాలి. పేదప్రజలు యీరోజువరకు ఎంతోకాలముగా భూసంస్కరణలు, భూసంస్కరణలు అని గోలచేస్తూంటే, అవిరాకుండా ప్రభుత్వము యీ విధముగా కాలయాపనచేస్తూ ఏదోరకముగా అడ్డంకులు కలుగజేయడము శోచనీయముగా ఉన్నది. ఈ ఆందోళన దేశవ్యాప్తముగా ప్రజలలో ఉంటున్నది. ప్రభుత్వమునకు తెలియక పోలేదు. ఇదిఏదో కమ్యూనిస్టు పార్టీవారే చేస్తున్నారని చెప్పడములో అర్థములేదు. భూసంస్కరణలు దేశములో అందరికీ అవసరమే. ఇది కేవలము ఒకపార్టీకి సంబంధించినది కాదు. దేశములో పేదప్రజలు ఎంతోమంది ఉంటున్నారు. భూములు దున్నుకుని, అదే ప్రధానలక్ష్యముగా పెట్టుకొని జీవించేవారు ఎంతోమంది ఉన్నారు. అటువంటివారి చేతులలో భూములులేవు. భూములుఅన్నీ ఏకొద్దిమంది చేతులలోనో కేంద్రీకృతమయి యున్నవి. భూసంస్కరణల కొరకు దేశవ్యాప్తముగా ఆందోళన జరుగడము కేంద్ర ప్రభుత్వమువారు గుర్తించి, అది ఆమోదించి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద కౌలుదారీ విధానము ఏవిధముగా ఉండాలి, దీనికి పునాది ఎట్లాఉండాలి, కౌలుదారీ చట్టము యొక్క ఆశయము ఏమిటి, అది ఏవిధముగా జరపాలి అని నిర్ధారిస్తూ, వాటికితగిన Land reforms తీసుకుని రావటానికి, రైతాంగానికి శాశ్వతముగా సర్వహక్కులతో జీవనభృతి జరిగేటట్లుగా బిల్లుతీసుకొని రావాలని స్పష్టముగా కేంద్రప్రభుత్వము తెలియజేసింది. అందువల్ల Land reforms, Land tenancy, దానికి Protection, అన్నీ ఒకదాని కొకటి సంబంధించి ఉన్నవిగనుక నేను యీ బిల్లు సందర్భములో Land reforms దాని పునాదులు అన్నింటినీ గురించి మాట్లాడవలసి వచ్చింది. కేవలము కౌలుదారీ రక్షణఅంటే, అది ఒక్కవిషయము మాత్రమే మాట్లాడిన ప్రయోజనములేదు. ఈనాడు ప్రభుత్వంతెచ్చిన కౌలుదారీ రక్షణ చట్టము యొక్క లక్ష్యం ఏరకంగా ఉన్నదో, యిది ఎంతవరకు రైతులకు ఉపయోగిస్తుందో చూడాలి. ఏదో ప్రభుత్వము బిల్లుతెచ్చారు, ప్యాసుచేశామని సంతోషించ వలసినది కాదు యిది. ఈ బిల్లుద్వారా కౌలుదారకు శాశ్వతముగా రక్షణఉన్నదా, లేక వాళ్లు దీనివల్ల నాశనమవుతారేమో అనేది మనము ముఖ్యంగా దీర్ఘాలోచన చేయాలని మనవిచేస్తున్నాను. కౌలుదార్ల రక్షణకు యీబిల్లు ఏవిధముగా వ్యతిరేకిస్తున్నదో అర్థమవుతున్నది.

THE HON. SRI K. CHANDRAMOULI :—సెలెక్టు కమిటీ సభ్యుల పేర్లు యివ్వడములో ఇద్దరు, ముగ్గురు సభ్యులు అందులోనివారు యిక్కడ ప్రస్తుతములేరు. మనము యీరోజో, రేపో యీ Select Commitee business పూర్తి చేసుకోవలసిఉన్నది. అందువల్ల ఊరులోలేని కూర్మయ్యగారి పేరు, రాజేశ్వరరావుగారిపేరు తీసివేసి, వారి పేర్లకుబదులు జియ్యర్

దాసుగారిపేరు, వీరరాఘవులుగారి పేర్లు చేర్చవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి జియ్యరుదాసుగారి పేరు, శ్రీనివాసరావుగారి పేరు, తరువాత కృష్ణావతారముగారు లేరు కాబట్టి వాడ్రేవు గోపాలకృష్ణగారిపేరు యీ ముగ్గురిపేర్లు చేర్చవలసిందిగా మార్పుచేయాలని అంటున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :-వీరందరూ ఊరులోలేరు కాబట్టి యీ ముగ్గురిపేర్లు మార్చవలసి వచ్చింది. సెలెక్టు కమిటీ కూడా ఈ రోజో రేపో meet చేసి యీ పని పూర్తిచేయవలసివున్నది. కృష్ణావతారముబదులు వాడరేవు గోపాలకృష్ణగారిపేరు, శ్రీనివాసరావుగారిపేరు, జియ్యర్ దాసు గారి పేరు వేయాలని కోరుతున్నాము.

SRI N. SRINIVASARAO :— అధ్యక్షా, కూర్మయ్యగారు ఈ దినమున వస్తున్నారు. కనుక వారిపేరు ఉంచి నా పేరు తీసివేయా లంటున్నాను.

SRI K· V. S. PADMANABHARAJU :— ఉపాధ్యక్షా, కమిటీ పేర్లు ఒకసారి announce చేసిన తరువాత, మరల ఆ పేర్లు మార్చి, కొత్తపేర్లు వేయడము అది సాంప్రదాయ విరుద్ధముగా ఉంటుంది. కాబట్టి యిదివరకు వేసిన కమిటీ వారితో యీ business పూర్తిచేస్తే మంచిదేమో కాని, పేర్లు announce చేసి, మరల ఆ పేర్లను మార్చడమనేది అంత సమంజసము కాదేమోనని అనుకుంటున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI:—పేర్లు ఊరకనే ప్రతిపాదించడమే అయింది. ఇంకా సభవారి ఆమోదము జరుగలేదు. కాబట్టి పేరు మార్చవలసివస్తే, యీ లోపుగా మార్చుకోవచ్చును. అందులో యిబ్బంది యేమీలేదు. అదికాకుండా యీ కమిటీ special గా యీ దినమో, రేపో కూర్చుని పని పూర్తిచేసి, ఎల్లుండికల్లా రిపోర్టు అందించవలసి యుంటుంది. కూర్మయ్యగారువస్తున్నారనిచెబుతున్నారు. సంతోషమే. తరువాత రాజేశ్వరరావుగారు రారు. కాబట్టి వారిబదులు జియ్యర్ దాసు గారు, కృష్ణావతారంగారిబదులు వాడ్రేవు గోపాలకృష్ణగారిపేరు చేర్చవలెనని అంటున్నాను. ఇంతవరకు యిదివరకు యిచ్చిన పేర్లు సభవారి ఆమోదము యింకా జరగలేదుగనుక యీ మార్పుకు అభ్యంతరము ఉండదు.

Mr. DEPUTY SPEAKER :—ఈ బిల్లునుగురించిన చర్చ పూర్తిఅయిన తరువాత సభవారి ఆమోదమునకు సభ్యులపేర్లు చదివినప్పుడు, ఆక్షేపణలు ఉంటే చెప్పవచ్చును. కాబట్టి అప్పుడు గమనించి ఆ ఏర్పాటు చేసుకోటానికి అభ్యంతరం ఉండనక్కరలేదు. మార్చుకోకూడదని ఎక్కడనూలేదు.

20th August 1956]

SRI G. YELLAMANDA REDDI :— ప్లానింగు కమిషనువారు tenants protection కు సంబంధించిన బిల్లు ఏఏ రకముగా తయారుచేయవలెనో వారు చెప్పిన విషయాలు ఒకటి రెంకు సభవారికి తెలుపదలచుకున్నాను. దీనినిబట్టి మన ప్రభుత్వమువారు తయారుచేసిన కౌలుదారీ రక్షణచట్టము పూర్తిగా అసలు దాని లక్ష్యములకు విరుద్ధముగా ఉన్నదని మనకందరికీ స్పష్టముగా బోధపడు చున్నది.

"It is an agreed objective that early steps should be taken to enable tenants of non-resumable areas to become owners of their holdings. Progress in this direction has been slow. As an immediate measure, it is recommended that all tenants of non-resumable areas should be brought into direct relationship with the State. In this context reduction of rents has high priority. Once rents are brought down to reasonable levels it is important that each State should have a programme for converting tenants of non-resumable areas into owners and putting an end to vestiges of the tenant-landlord relationship."

రెండవ పంచవర్ష ప్రణాళికలో 194వ పేజీలో ఇట్లాఉన్నది.

"It is proposed that during the second five year plan steps should be taken in each State to impose ceilings on existing agricultural holdings. The ceilings would apply to owned land (including land under permanent and heritable rights) held under personal cultivation, tenants being enabled to acquire rights of ownership on lines indicated earlier."

మన రివెన్యూ మంత్రిగారు ఇవి మారిపోయినాయి అంటున్నారు. పునాదులు ఏమాత్రం మారలేదు. రాష్ట్రకమిటీలు ఆలోచించుకోవాలని చెప్పారేకాని అసలు లక్ష్యాలను విసర్జించాలని చెప్పలేదు. పంచవర్ష ప్రణాళికలో చెప్పినదానిని బట్టి భవిష్యత్తులో కౌలుదారీ విధానం ఎట్లాఉండాలంటే భూస్వామికి కౌలు దారుకు మధ్య సంబంధంలేకుండా గవర్నమెంటుకు కౌలుదారుకు సంబంధం ఉండేట్లా - మొత్తంమీద దున్నేవానికే భూమిమీద హక్కువచ్చేట్లా చట్టాలు ఉండాలి, కౌలు రేటునుకూడా దానికి అనుగుణంగా తగ్గించాలి, ఆవిధంగా చేస్తేనే Land reforms జయప్రదం అవడానికి అవకాశం ఉన్నదని ప్లానింగు కమిషన్ ఉద్దేశించింది. మన ప్రభుత్వంవారు దీనికి అనుగుణంగా కౌలు రేట్లను వివిధ అంశాలను రూపొందించి బిల్లును తయారు చేయవలసి యున్నది. కాని కౌలువిధానం శాశ్వతంగా ఉండేట్లా, కౌలుదారును వెళ్లగొట్టడానికి అవకాశాలు ఈ బిల్లులో పూర్తిగా ఉన్నాయని మనవిచేస్తున్నాను. బిల్లుకు సంబంధించి నంతవరకు ప్రభుత్వం వారు సూచించిన కౌలుదారీ రేట్లు ఈ విధంగా వున్నాయి. 1వ తరగతి Irrigation సౌకర్యం ఉన్నభూములకు నూటికి 50 వంతులు; రెండవ తరగతి

భూములకు 54 వంతులు; మెట్ట బావుల క్రింద 28⅓%; మోటబావుల క్రింద 45% వ్యాపార పంటలకు 45 వంతులు నిర్ణయించారు. మంత్రిగారు తమ స్టేటుమెంటులో సెలవిచ్చారు - దీనివల్ల రైతాంగానికి చాలా లాభం కలుగుతుంది; సుబ్బారావు కమిటీవారు చెప్పారు; దానిని ఆమోదించాము అని. ఇదిఅంతా చూస్తే చాలా హాస్యాస్పదంగా కనిపిస్తోంది. ఎప్పుడో reject చేయబడిన అభిప్రాయాలను క్రొత్త రూపంలో పెడతాం అని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉన్నది. బెజవాడ రామచంద్రా రెడ్డిగారివంటివారు సభ్యులుగావున్న సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు ఆ నాడు conservatives గా చెప్పబడేవారిచేత తయారు చేయబడిన రిపోర్టు. 5, 6 సంవత్సరాలవరకు recommend చేయబడింది. సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు 55 వ పేజీలో ఇట్లా ఉన్నది:

Paddy.		Landlord's share (rent)	Tenant's share.
"Under first-class irrigation sources.	...	45	55
Under irrigation sources grouped as second-class and below.	...	40	60
Commercial crops. - Whether raised on wet or dry lands.	...	40	60
Other crops	...	40	60"

ఇది 1951 వ సంవత్సరంలో అనగా 5 సంవత్సరాలక్రితం కాంగ్రెసు conservatives అని చెప్పబడే వారితో ఉన్న సమయంలో ఆ కమిటీ చేసిన recommendations. ఇపుడు కాంగ్రెసు socialist pattern of society కి కట్టుబడి అభివృద్ధి పంథాలో పోతోందని చెపుతున్నాము. ఇటువంటి పరిస్థితులలో మేము చెప్పినంత ముందుకు పోకపోయినా, ఒక అడుగయినా ముందుకుపోతారు అనుకుంటే అట్లా ముందుకు పోకుండా వెనుకకు పోయే పరిస్థితి కనిపిస్తోంది. రామచంద్రా రెడ్డిగారు చెప్పినదాంట్లో కమ్యూనిస్టు వ్యవహారం ఏమీ లేదు. ప్లానింగు కమిషను చెప్పింది చూచి, భారతదేశంలో tenancy rates ఏ విధంగా వున్నాయో చూచి ఏ basis మీద వున్నాయో మంత్రిగారు సెలవిస్తే బాగుంటుంది; పూర్తిగా అర్థం చేసుకొని వుండేవారము.

"In the First Five Year Plan it was stated that a rate of rent exceeding one - fourth or one - fifth of the produce should be regarded as requiring special justification. Progress in the regulation of rents has been uneven and in several States legislation lags behind. Considerable variations exist at present. Thus, in Rajasthan and Bombay the maximum rent has been fixed at one - sixth of the produce; in Delhi, Ajmer and in certain cases in Assam and Hyderabad at one - fifth; in Orissa, Himachal Pradesh, parts of Mysore and in certain cases in Assam, Hyderabad and

Vindhya Pradesh at one-fourth; in Punjab, Pepsu, parts of Mysore and in certain cases in Kutch at one-third; and in Bihar at 7/20th of the produce..............In West Bengal a cropsharer has to give 40 per cent of the produce if he meets the cost of cultivation and 50 per cent if the landlord meets the cost. In some States as in Andhra, rents have not been regulated at all. It is necessary that, as early as possible, the rents should be brought down to the level recommended in the First Five Year Plan. It would also be desirable to provide for the commutation of produce rents into cash rents. In addition to the usual form of regulation of rents it may be useful also to fix the maximum rent as a multiple of land revenue."

ప్లానింగు కమిషను కొన్ని ఉదాహరణలు చూపించి, భారతదేశ రాష్ట్రాల్లో కవులుదారీ విధానం వున్నదని, ఇంకా తగ్గించాలని నాలుగవ వంతుకు అయిదవ వంతుకు తగ్గించాలని సూత్రప్రాయంగా చెప్పారు. అంతేకాకుండా మన ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా హెచ్చరించారు.

ప్రత్యేకంగా మన పరిమళం కేంద్రానికి గుప్పున కొట్టింది కాబట్టి పేరు ఎత్తి మరీ చెప్పారు - మీరు చాలా వెనుకఉన్నారు; లేచి ఈ రకంగా చేయాలని చెప్పారు. లేవలేక లేవలేక చాలా ఆలస్యంగా లేచారు.

THE HON. Dr. B. GOPALA REDDI :—లేచి ఆవులిస్తున్నారు.

SRI G. YELLAMANDA REDDI :—యీ బిల్లు రెండవ పంచవర్ష ప్రణాళికలో సూచించిన దానిని కాని, experts సూచించిన కవులు విధానాన్ని కాని, భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలులో వున్న కవులు విధానాన్ని కాని, తీసుకోకుండా తమకు అనుగుణ్యంగా ఉన్నదికదా అని - ఆ రిపోర్టును ఏ పార్టీ అంగీకరించక పోయినప్పటికీ - ఆ రిపోర్టును బట్టి చేస్తున్నాము అని చెప్పడం చాలా విచారకమైన విషయం; ఇది ఏమాత్రం అంగీకారమయిన విషయం కాదని మనవి చేస్తున్నాను. Ceiling ఎట్లాగూ లేదు అంటున్నారు; కాబట్టి దీనితో ఆఖరు. కాలపరిమితిని తీసుకుని చూచినా ప్రభుత్వంవారు చాలా ఔదార్యం చూపించారని చెప్పవలసియున్నది. ఏ Tenancy Act చూచినా 5 సంవత్సరాలు guarantee ఇస్తారు. మన ప్రభుత్వంవారు మూడు సంవత్సరాలు ఇస్తూ కవులుదారు బ్రతికితే చస్తే గిస్తే land-lord కవులుదారుని తిరిగి పెట్టుకుంటే 6 సంవత్సరాలు apply కావాలని చాలా ఉదారంగా చెప్పారు. ఇది చాలా విచారకరమైన విషయం. కవులుదారుకు భూమిమీద హక్కులు వచ్చే విధానం కాకుండా ఉన్నది. ఇది ఏమాత్రం సంతృప్తికరంగా లేదని మనవి చేస్తున్నాను.

సుబ్రహ్మణ్యం కమిటీ 5 సంవత్సరాలు సూచించింది. ప్లానింగు కమిషన్‌వారు శాశ్వతంగా ఉండేట్లా చూడాలని అన్నారు. అది, ఇది లేకుండాఉన్నది. ఈ కాల పరిమితి ఏమాత్రం సంతృప్తికరంగా లేదని మనవిచేస్తున్నాను. స్వంత సేద్యానికి తిరిగి తీసుకునే విషయంలో ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించలేదు. కవులుదారీ చట్టం చేసేటప్పుడు అనేక విషయాలను అర్థంచేసుకోవాలి. చిన్న భూఖామందులు, ఉద్యోగస్థులు, మధ్య తరగతి ప్రజలు, widows, పెండ్లికాని స్త్రీలు, ఏ ఆధారం లేనివారి విషయంలో ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించలేదు. ఏ clause తీసికొని రాలేదు. ఈ విషయంలో serious consideration ఇవ్వవలసియున్నది. వారికి ఎంత వరకు right of resumption ఇవ్వాలనే విషయమై ఆలోచించనేలేదు.

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈ విషయంలో మీ అభిప్రాయం ఏమిటి ?

SRI G. YELLAMANDA REDDI :—అయిదు standard-acres కాని రు. 600 gross income వచ్చే భూమిపైకాని ఆ రకంగా హక్కు ఇవ్వాలని మా అభిప్రాయం.

THE HON. Dr. B. GOPALA REDDI :—Immediate resumption ఇవ్వాలనా ? చాలా conservative గా ఉన్నారే ?

SRI G. YELLAMANDA REDDI :— అందువల్ల యీ వేళ మన ప్రభుత్వము యొక్క దృక్పథంకూడా సీలింగ్ పెట్టే వైపుకే పోతున్నది. కాబట్టి భూఖామందులయొక్క భూములకు ఏదో సీలింగ్ పెట్టి రైతాంగానికి పంపకము చేసే లోపల దానిని యీ రైతాంగానికి తప్పకుండా కౌలుకు యివ్వవచ్చును. ఆ రకంగా ఆ సమస్యను పరిష్కారం చేయవచ్చును. కేవలము అది ఆచరణ యోగ్యము కాదని మంత్రిగారు త్రోసి పారవేయవచ్చును. Planning Commission వారు కూడా యీ విషయాన్ని categorical గా స్పష్టీకరించారు.

"Thus, owners with less than one-third of a family holding, may be free to resume their entire area for personal cultivation. As regards owners whose holdings lie between a basic holding and a family holding, the recommendation is that they should be permitted to resume for personal cultivation one half of the area held by the tenant, but in no event less than a basic holding. Where tenants are left without any land or with areas smaller than a basic holding, the suggestion is that the Government should endeavour to find land for them so as to bring the tenancy to the level of a basic holding. To an extent this effort would be facilitated when ceilings are imposed and areas in excess of the ceiling become available."

అందువల్ల యీ సమస్యను పరిష్కారము చేయడానికి మనము సీలింగ్ పెట్టదలచుకొన్నప్పుడు అధికంగావున్న భూమిని తీసి యీ లోపుగా యీ రకంగా కౌలుకు తప్పకుండా ఒక basic holding వరకూ వాండ్లకు భూములను యివ్వడానికి అవకాశముంది. ఆ రకంగా యివ్వడానికి తప్పకుండా ప్రయత్నము చేయాలని నేను మనవి చేస్తున్నాను. తర్వాత యీ విచారణ చేసే సందర్భములో Deputy Tahsildar గారికి అవకాశమిచ్చారు. ఈ Deputy Tahsildar భూస్వాముల కౌలుదార్ల విషయంలో మధ్యవర్తిత్వము నెరపడము ఎపుడూ కూడా తప్పనిసరిగా. దేశంలోకాని, రాష్ట్రంలోకాని పరిస్థితులు భూస్వామికే అనుకూలంగా వుంటాయి. కాని యీ కౌలుదారుకు అనుకూలంగా వుంటాయి అని అనుకోవడం అది కేవలము imaginary ఔతుంది లేక సిద్ధాంత రీత్యా correct ఔతుంది ఏమో కాని practical గా ఏ మాత్రము అవకాశముండదని నేను మనవి చేస్తున్నాను. R. D. O గారు యిచ్చిన తీర్పుమీద District Court లో final గా appeal చేసుకొనే విధంగా చేసినపుడే కొంత వరకు అవకాశముంటుంది.

Last point ఏమిటంటే యీ బిల్లులో అసలు ఇదివరకు తక్కువ కౌలు వున్నచోట దానిని భూస్వామి పెంచుకోడానికి అవకాశము లేకుండా చేయలేదు. ఆ భూస్వామి యీ చట్టము ప్రకారం తన కౌలును పెంచుకోవలెనంటే తాను తహసీల్ దార్ దగ్గర appeal చేసుకోడానికి ఆ రకంగా bargain చేసుకోడానికి అవకాశ మివ్వబడింది. ఇది చాల దారుణమైన విషయం. ఎందువల్లనంటే ముఖ్యంగా మెట్ట తాలూకాలలో అనేక ప్రాంతాలలో శాశ్వత కౌళ్లకు పోతే 100 ఏండ్ల కౌలుకు యీ రకంగా తీసుకొని వున్నారు. భూస్వాములు ఆ భూములను మాగాణి భూముల క్రింద మార్చి వేస్తున్నారు. యీ రకంగా ఇది పెట్టడము మూలంగా కౌలుదార్లు చాల నష్ట పడతారు. అందుకని నేను మనవి చేసేది ఏమిటంటే యీ విషయాన్ని తప్పకుండా Select Committee లో consider చేయాలని. భవిష్యత్తులో భూసంస్కరణలకు తోడు కౌలుదారుకు భూమిమీద సర్వహక్కులు కలుగడానికి అవకాశమును కల్పించాలి. రేట్లు తగ్గించబడాలి. ఆ రకంగా ముందుకు పోవలసిన అవసరముంది. కాని యీ రకంగా వెనుక పట్టుపట్టే మార్గాన్ని ఏమాత్రముకూడా ప్రజలు సహించరు. ఇది అందరమూ చెప్పి వున్నాము. కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీ సోషలిస్టు పార్టీ అందరుకూడా ఒప్పుకొన్న విషయమే. దీనిని మన ఆంధ్ర ప్రభుత్వము అందులో మన ముఖ్యమంత్రిగారి నాయకత్వాన వెనుకపట్టు పట్టించడానికి ప్రయత్నము చేయడము మాత్రము చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోతుందని నేను మనవిచేస్తూ విరమించుకుంటున్నాను.

[20th August 1956

SRI E. AYYAPU REDDI :— అధ్యక్షా ! ఈ బిల్లును గురించి Select Committee వారికి కొన్ని సూచనలు మాత్రము చేయవలెననే ఉద్దేశముతో ఈ సభ ముందుకు వచ్చినాను. ఈ బిల్లులో ముఖ్యంగా కోర్టుతరఫున కొన్ని వివాద గ్రస్థమైనటువంటి ఆస్తుల విషయంలో Court Guardians గాని Court Receivers గాని ఏర్పాటు జరిగినపుడు వారు ఆ వివాదగ్రస్థమైనటువంటి భూములను ప్రతి సంవత్సరము కోర్టువారియొక్క ఉత్తర్వు మేరకు బహిరంగముగా వేలము పెట్టి ఆ వేలము మొత్తమును కోర్టులో deposit చేయడమున్నా, తర్వాత ఆ దావా తీరిన పిమ్మట ఆ భూములను స్వంత హక్కుల స్వాధీనము చేసుకోవడము జరుగుతుంది. ఈ Act వలన ఈ Court Guardians, Court Receivers ఆ భూములను ఒక కౌలుదారుకు యిచ్చినపుడు ఆ కౌలుదారుకుకూడా ఈ Act వల్ల హక్కు ఏర్పాటు జరుగుతుంది. Jurisprudence లో ముఖ్యమైన ప్రధాన సూత్ర మేమిటంటే court కు వివాదాన్ని పరిష్కారము చేసుకోడానికి వచ్చినటువంటి పార్టీలకు court వారు క్రొత్త హక్కునుగాని క్రొత్త విధమైనటువంటి నిబంధనలను గాని ఏర్పాటు చేసేదానికి వీలులేదు అని ఉంది. ఈ Act క్రింద కోర్టు యాజమాన్యములో వున్న భూమి ఆస్తులకు ఒక క్రొత్త కౌలుదారు అనేవానిని తీసుకొచ్చి అతనిని ఇక్కడ ప్రవేశపెట్టి అతనికి క్రొత్త హక్కులు కలుగజేసి ఉభయపార్టీలకు కూడా అతీతంగా వుండేటట్లు జరుగుతుంది. దీనివల్ల చాల ఇబ్బందులున్నాయి. ఇపుడు ఉదాహరణకు ఒక్క సంవత్సరములో పరిష్కారము కావలసినటువంటి తగాదాకు ఆ సంవత్సరము ఒక Receiver ను గాని Court guardian ను గాని వేసి ఆ భూములను వేలము వేయవచ్చునని ఆ వేలములో ఎవరైనాగాని తీసుకుంటే అతనికి 6 సంవత్సరాలవరకూ ఆ భూమిలో వుండేదానికి హక్కుఏర్పాటు జరిగింది. కోర్టులో గెలిచినటువంటి ఆసామికి మొదటి సంవత్సరము తీరిన వెంటనే భూములను స్వాధీనము చేసుకొని స్వంత సాగు చేసుకునేదానికి హక్కు వుండదు. అందువల్ల అతనికి చాల అన్యాయము జరుగుతుంది. ఒక కౌలుదారుకి న్యాయాన్ని కలుగజేయాలనే ఉద్దేశముతో ఇంకొకనికి అన్యాయము ఈ Act క్రింద జరిపినవారమౌతాము. కౌలుదారుడు బహిరంగ వేలములో ఎక్కువ మొత్తానికి తీసుకొని తక్కువ ఫలితాన్ని అనుభవింపవలసినదేనా అని ఒక ప్రశ్న సర్వ సాధారణముగా ఏర్పడుతుంది. మనస్ఫూర్తిగా కండ్లారా తెలిసి వేలములో తీసుకొన్నటువంటి ఆసామికి అన్యాయము చేయడము మంచిదా ? భూమిమీద స్వంత హక్కు కలిగినవానికి 5 సంవత్సరముల వరకూ సాగు చేసుకునే హక్కు లేకుండా చేయడము అతనికి అన్యాయము చేయడముకాదా అనేది Select-Committee వారు ఆలోచించవలసి వుంటుంది. ఇక యీ Act క్రింద వచ్చే తగాదాలను పరిష్కారము చేయడానికి అధికారము తహసీల్దారుకు, R. D. O లకు

వచ్చింది. అందులో R. D. O యొక్క తీర్పు final. High Court లో Constitution ప్రకారం writ వేస్తే వేయవచ్చును గాని దానిపైన ఏలాంటి appeal చేసుకొనే అధికారము యీ Act క్రింద యివ్వబడలేదు. ఇది మాత్రము చాల ఘోరమని నేను చెప్పగలను. 6 సంవత్సరాల వరకూ landlord కు tenant కు వుండిన పరస్పర బాంధవ్యాలనూ, ఒకరి కొకరు ఎంత రుసుము చెల్లింపవలెనో R. D. O నిర్ణయిస్తే ఆ R. D. O యొక్క తీర్పుకు 6 సంవత్సరముల వరకూ బద్ధులై వుండవలసినదే. దానికి మించి appeal లేదని చెప్పడము నా అనుభవములో ఏ Act లోకూడా చూడలేదు. సర్వసాధారణంగా తహసీల్ దారుకు R. D. O. కు permanent courts అనేవి లేవు. వాండ్లు executive officers గనుక తిరుగుతూ వుండాలి. ఈ officers ప్రభుత్వానికి అప్పు వసూలు చేయవలసిన అవసరము వుందనుకోండి ఆ పార్టీలలో ఒక ఆసామి fair rent fix చేయవలసిందని ఈ officers దగ్గరకు వెళ్ళితే ఆ ఆసామి 20 వేలు ఈ అప్పుకు గాను వసూలు చేస్తానంటే ఆ తీర్పు దానిపైన ఆధారపడేదానికి కూడా అవకాశ ముంటుంది. అట్లాంటప్పుడు ఈ R. D. O. లకు తహశీల్దార్లకు ఈ Act క్రింద అధికారము ఇవ్వడమనేది జరుగకూడదు. మనకు శాశ్వతంగా Civil Courts వున్నాయి. కోర్టు అంటే ఒక రికార్డు సిబ్బంది ఉంటుంది. దానిపైన ఒక procedure కూడా వుంటుంది. ఆ procedure తీసివేసి తహసీల్ దారుకు R. D. O. లకు మాత్రమే సంపూర్ణమైన అధికారము ఈ Act క్రింద యివ్వడ మనేది చాలా అసమంజసముగా ఉంటుంది. కనుక Select Committee వారు దీనిని నిశితముగా పరిశీలించవలసినదని కోరుతున్నాను. ఇంకొక విషయం మాత్రము నేను మనవిచేస్తున్నాను.

ఈ 10 వ Section లో యీ Act వచ్చిన పిమ్మట ఒక landlord ఒక tenant 6 సంవత్సరాలు తక్కువగా లేకుండా కౌలు ఏర్పాటు చేసు కొనవలెనని వున్నది. నిర్బంధంగా 6 సంవత్సరాలు యిష్టం ఉండినా, లేక కుర్యో మొగ్గో మాకు 6 సంవత్సరాలు అవసరం లేదు, 3 సంవత్సరాలు చాలు అనే కౌలుదారు, landlord 6 సంవత్సరాలకు తక్కువగా చేసుకోడానికి వీలులేకుండా వున్నది. ఎందుకు యీ నిర్బంధ విధానం అనుసరించవలసినటువంటి అగత్యం ఏర్పడిందో మనకు objects of the Act లో తెలియపరచలేదు. 6 సంవత్సరాలు తప్పక ఉండాలంటే దానియొక్క పరిణామాలు యితర కార ణాలపై ఏ విధంగా వుంటాయో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లేదని నేను వారికి విన్నవించవలసి వుంటుంది. Tenancy కు Registration Act, Stamp Act వున్నది. భూములను ఒక సంవత్సరం కౌలుకు వ్రాసుకుంటే ఎలాంటి stamp చెల్లించవలసిన అవసరం లేదు. Registration అవసరం లేదు. 50 రూపాయల

పైగా rent వున్నటువంటి విషయాలలో లేక 5 సంవత్సరాల వరకు 50 రూపాయలు లోపుగా వున్నటువంటి tenancy కు కూడా ఉత్త తెల్ల కాగితాలమీద వ్రాసుకుంటే చాలు. కాని యిది 6 సంవత్సరాలుకు పెట్టడంవల్ల నిర్బంధంగా landlord, tenant వీరు stamp paper కొనుక్కుని register చేసుకుంటేనే యీ Act అనువర్తిస్తుంది కాని లేకపోతే లేదు. ఒకవేళ 6 సంవత్సరాలు register చేసుకోకపోతే వారికి యీ Act అనువర్తిస్తుందా లేదా అనే సందేహం కలుగుతుంది. ఈ Act చదివిన పిమ్మట agricultural leases కున్నటువంటి సులభ పద్ధతులు, వారి కిప్పుడున్న వసతులు ఈ 6 సంవత్సరాలు నిర్బంధంవల్ల తీసివేసినవారమవుతాము. కనుక దానినికూడా సవరించవలసిన అవసరం వున్నది. తరువాత ఈ కౌలు యిచ్చే విషయంలోకూడా యింకా కొన్ని exceptions యివ్వవలసి వుంటుంది. ఒక విధవరాలు మైనరుకు 10 ఎకరాలు తక్కువ ఆస్తి వుంటే దానిపైనే జీవనాధారం కలిగినటువంటివారికి ఈ Act అనువర్తింపకుండా చేయడం సమంజసమని మనవి చేస్తూ Select Committee సూచనలను నిశితంగా పరిశీలించవలెనని మనవి చేస్తున్నాను.

SRI A. KALESWARA RAO:—ఉపాధ్యక్షు మహాశయా! నేను మొత్తం మీద భూ సంస్కరణల విషయంలో ఈ ప్రభుత్వం reactionary గానే వున్నదని మనవి చేయక తప్పదు. మనం నవంబరులో విశాలాంధ్రలో చేరబోతున్నాం. అక్కడ తీవ్రమయినటువంటి భూ సంస్కరణలు, ceiling విషయంలో గరిష్ట ప్రమాణాలు, భూమి యొక్క హక్కులను సొంత వ్యవసాయం గురించినటువంటి గరిష్ట ప్రమాణాలు నిర్ణయించారు. కౌలు విషయంలోకూడా వారు చట్టం చేశారు. అక్కడకు పోబోతున్నాం. కొన్నాళ్ళక్రిందట మన గవర్నమెంటువారు ఒక కమిటీని వేశారు. మళ్ళీ కమిటీ సభ్యులలో ఒకరు Speaker అయినందువల్ల ఒకరిని మార్పుచేశారు. ఆ కమిటీ రిపోర్టు వచ్చింది. ఆ కమిటీ రిపోర్టు ఒక రైతాంగానికి, భూమి దున్నేటటువంటి వాళ్ళకు ఎక్కువ సౌకర్యాలు కలుగజేసినదని చెప్పడానికి వీలులేదు.

ఇప్పుడున్నటువంటి పరిస్థితులను వీలయినంతవరకు బహు నెమ్మదిగా తగ్గించడానికే కొంత ప్రయత్నం చేస్తున్నది. కనుక మనకు చాలా దూరంగా వున్న తెలంగాణాలో వున్న సంఖ్య మనతోకూడా వచ్చి పడుతున్నది. ఇక్కడ ceilings విషయంలో చాలా conservative గా చేస్తారనే భయంతో నేను వాయిదాకు ఒప్పుకున్నటువంటివాడిని. రైతాంగానికి ఉదారంగా దున్నేవాడికి భూమి యిస్తారనేఆశతో, వచ్చేటటువంటి కొత్త Government, విశాలాంధ్ర Government, ఇది చేస్తుందనేనమ్మకంతో నేను వాయిదా కోరినటువంటివాడిని. కనుక ఇప్పుడు ఒక

bill మాత్రం పెట్టాం. ఇది అవసరమే. రైతులను వెంటనే వెళ్ళగొట్టకుండా ఈ bill లో వున్నటువంటి రక్షణలు అంత తృప్తిగా లేవు. ఇప్పుడు రెండు మూడు విషయాలలో Select Committee వారు ఆలోచించాలని నా ఉద్దేశ్యం. 50 - 50 కు నేను యిష్టంలేనివాడిని. 50-50 కాకుండా కొంచెం సేద్యగాడికి ఇంకోరవ్వ ఎక్కువగా గిట్టేటట్టు చేయాలి. అసలు ఎందుకు ఈ కౌలుదారీ చట్టం చేస్తున్నాం? దీనియొక్క ఆంతర్యం ఏమిటి? దీని పునాది సిద్ధాంతం ఏమిటి? ఏమిటంటే వట్టి భూములను పట్టాదారులుగా వున్నటువంటి వాళ్ళు ఊరికే భూములున్నాయి గనుక అంతా అనుభవిద్దామని ప్రయత్నం చేస్తారు. కష్టపడేటటువంటివారు, ఎండలో పనిచేసేటటువంటివారు, చాకిరి చేసేటటువంటివారు, తన పెళ్ళాం పిల్లలతో ఎద్దులుతోలుకుని పేదరికంలో వున్నటువంటి రైతాంగానికి కొంత గిట్టేటట్టుగా, కొంత జీవనోపాధి కలిగేటట్టుగా చేయాలి. భూ సంస్కరణలకోసం కమిటీలను వేశారు. దాని విషయంలో ఎక్కువ యీ bill ద్వారా చేస్తున్నామని చెప్పడానికి నా మనస్సాక్షి ఒప్పడంలేదు. కనుక ఇప్పుడు రైతాంగం కౌలుదార్ల యొక్క వంతు యింకోరవ్వ ఎక్కువ చేయడమే న్యాయమని, అది Select Committee చేస్తారనీ అనుకుంటున్నాను. 50–50 మామూలు సంగోరుపాలు యిచ్చుకుంటాం. దానినే ఖాయంచేస్తే ఏమంత బాగు లేదు. కనుక Select Committee కవులుదారులకు కొంచెము ఎక్కువవాటా వచ్చేటట్టుగా చేయవలసినదని నా యొక్క మనవి. ఇంకొకటి ఏమిటంటే Committee Report లో ఒకమాట Committee వారే వ్రాశారు. అది రివిన్యూ మంత్రిగారు ఎందుకు మరచిపోయారు? మరచిపోకపోతే దానిని అమలులో పెట్టడానికి ఎందుకు ఇష్టం లేకపోయిందో తోచడంలేదు. ఏమిటంటే కౌలు పుచ్చుకునేటటువంటి రైతులు కౌలుదార్లు చిన్నవాళ్ళుగా వుండవలెననే టటువంటి మాట కమిటీలో వ్రాశారు. Ceiling పెట్టకపోవడంవల్ల 150 ఎకరాలుండే వాళ్ళుకూడ మళ్ళీ కౌలు పుచ్చుకొంటారు. కమిటీవారు వ్రాసినటువంటిది ఏమిటంటే మొత్తం తన సొంత భూమి కౌలు భూమి కలిసి 10 ఎకరాలు పల్లంకంటే గాని 20 ఎకరాలు మెట్టకంటేగాని ఎక్కువ ఉండకూడదు అని వ్రాశారు. కమిటీవారు వ్రాసినటువంటి దీనిని ఎందుకు మంత్రిగారు మరచిపోయారో అర్థం కావడంలేదు ఈ విషయంలో కమిటీవారి యొక్క సిఫార్సులను తప్పకుండా మీరు అమలు చేయవలసినదని నా యొక్క కోరిక. తరువాత ఈ వెళ్ళకొట్టడం విషయంలో— నిజమే. వాళ్ళు ధాన్యరూపకంగా యిస్తే పంటకళ్ళంలో యివ్వవలసినదే. కాని రొక్కరూపంగా యిస్తున్నప్పుడు వడ్డీ తీసుకోవచ్చును. వసూలుకు కోర్టులకు పోవచ్చును. జప్తు చేయించవచ్చును. గాని వెళ్ళకొట్టడం చాలా కఠినంగా వున్నది కనుక ఎక్కువ time యివ్వవలసినదని మనవి చేస్తున్నాను. Hyderabad

Sri A. Kaleswara Rao] [20th August 1956

Bill లో protected tenants కు, landlords కు వున్నటువంటి సంబంధం రద్దు పరచడానికికూడా యింకా కొన్ని సంవత్సరాలు యిచ్చినట్లయితే, compensation ఏదో ఒక విధంగా అసలు యిచ్చినట్లయితే, పోయేటటువంటి షరతులుకూడా వున్నాయి. అటువంటివేమీ మనవారు ఆలోచించలేదు: ఇకముందైనా హైదరాబాదు పోయినతరువాత అటువంటివి ఆలోచించి సవరణ చేస్తారని నేను ఆశిస్తున్నాను. కనుక ఈ విషయాలన్నీకూడా రేపు Select Committee ఆలోచించవలసినదనీ, రైతు ఎండలో కష్టపడి చెమటోడ్చి పెళ్ళాం పిల్లలతో దున్నేటటువంటి ఎద్దు చస్తే దిక్కు లేక ఎంతో బాధలు పడుతున్న వాడియందు కరుణించి విశాల దృష్టితో ఆలోచించి దీనిని వ్యవసాయకులకు యింకా ఎక్కువ ఉదారంగా చేయవలసినదని నేను సూచిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI G. NARASIMHA MURTY :— అధ్యక్షా ! ఈ బిల్లుకు సంబంధించి ముఖ్యముగా భూఖామందు, భూమిని కవులుకుచేసే రైతు వీరి యిద్దరికీ ఉండవలసిన సంబంధాలకు సంబంధించినంతవరకు ఒకటి రెండు విషయాలను నేను మనవి చేయదలచుకొన్నాను. ఏమంటే స్వంతంగా వ్యవసాయం చేసేటటువంటి స్వంతభూములు గల్గినటువంటి రైతులకు, ఇతరుల భూములను కౌలుకు పుచ్చుకొనిచేసే రైతులకు ఉండవలసిన సంబంధ బాంధవ్యాలు చాలా సుహృద్భావంగాను స్నేహపూర్వంగాను ఉన్నప్పుడే ఇటువంటి బిల్లు సవ్యంగా అమలుజరిగి ప్రజానీకానికి ఒక విధమైనటువంటి సౌఖ్యం, ప్రభుత్వానికి అధిక ఆహార ఉత్పత్తి విషయాల్లో విజయం సమకూర్తుంది. భూమికి సంబంధించినంతవరకు ఏ సంస్కరణను తీసుకొని వచ్చినప్పటికీ అధిక ఆహార ఉత్పత్తి ప్రధానమైనదనే విషయం మన అందరికీ తెలుసు. అందుచేత ఇప్పుడు ఈ బిల్లులోసూచించినటువంటి వంతుల పద్ధతి, స్వంతదారునకు ఇన్ని వంతులు, రైతులకు ఇన్ని వంతులు అనేటటువంటి పద్ధతులవల్ల భూములలో అధిక భాగం పండించేటటువంటి ప్రయత్నాలు కుంటుపడతవని స్వంతంగా వ్యవసాయముచేసే ఏ యొక్క రైతుకూ తోచకమానదు. నా అభిప్రాయం ఏమిటంటే ఎప్పుడైనా రైతుకు ఇన్ని వంతులు అన్నప్పుడు స్వంతదారు ఎక్కడో ఒక గ్రామములో ఉంటారు. వారికి అనేక గ్రామాల్లో భూములు ఉంటాయి. అనేక గ్రామాల్లో అనేకమంది రైతులు అమరకం చేసుకుంటారు. అన్ని చోట్లకూడ స్వంతదార్లు తనకు రావలసిన భాగం రైతు సవ్యంగా ఇస్తున్నాడా లేదా అని పరిశీలించుకోవడానికి తగిన కట్టుదిట్టమైన ప్రయత్నాలను చేసుకోవలసి ఉంటుంది. ఈ కట్టుదిట్టాలు ఎన్ని చేసుకొన్నప్పటికినీ, ఇప్పుడు మనం చేస్తున్న శాసనాలు ఎంత కట్టుదిట్టమైనప్పటికిన్నీ అవి ఏ విధంగా ప్రజల్లో దుర్వినియోగం అయి పోయి బలహీనం అయి పోతున్నవో మనకు తెలియని విషయం కాదు. అటువంటప్పుడు లక్షోపలక్షల రైతులను గలిగినటువంటి ఈ దేశంలో అంతమందిని స్వంతదారులు కాపలా పెట్టి చూడడం సాధ్యం కాదు.

అట్లా చూచినప్పటికీ ఎంత న్యాయంగా రైతు స్వంతదారునికి ఇచ్చినప్పటికీ, ఇంకా అధికంగా పండినది, కొంత ఇతను అపహరించాడు అన్న అభిప్రాయం స్వంతదారునకున్నూ, మనము ఇంత కష్టపడి ఈలా చేసినప్పటికిన్నీ మనకు ఏమి మిగలడంలేదు సరి కదా; మన స్వంతదారుడు మనలను అనుమానించుచున్నాడు అను నటువంటి భావం కౌలుదారునకున్నూ, తత్ఫలితంగా విభేదాలు పెరగడానికిన్నీ, ఈ విభేదాల కారణంగాసివిల్ కోర్టులకు, క్రిమినల్ కోర్టులకు నిత్యం తండోపతండాలుగా ఈ రైతులను తీసుకొని వెళ్ళడానికి ఉపయోగిస్తుందేకాని, ఈ పాళ్ళు పద్ధతి ఎంతమాత్రం పనికిరాదనినా అభిప్రాయం. ముఖ్యంగా ఒక విషయం ఏమిటంటే, ఈ భూమిని నేను చేస్తున్నాను అన్నప్పుడు పది సంవత్సరాలు నావగ్గరే ఉంటుంది, నా చేతుల్లోనే ఉంటుంది, నా స్వాధీనంతోనే ఉంటుంది, నేను దీనిని బాగు చేసుకొని అధికంగా పండించుకోనేటట్లయితే అధిక లాభం నాకే వస్తుందనే నమ్మకం కౌలుదారునకు ఉన్నప్పుడు తప్పకుండా దానిని బాగు చేయడం, హెచ్చుగా పండించడం జరుగుతుంది. కాని, నేను అధికంగా పండించినప్పటికినీ భూకామందులకు ఇచ్చి వేయడం కోసం కదా, ఇంత శ్రమ పడాలనే అలసత్వం రైతులలో కలుగుతుంది.

అలా కాక ఈ భూమికి ఇన్ని బస్తాలు, మాగాణి భూమి అయినట్లయితే, ధాన్యం పండే భూమి అయితే ఇన్ని బస్తాల ధాన్యం, లేదా ఏదో మెట్టపంటలు పండేదైతే ఇంత వేరుశెనగకాయ, ఇంత కొబ్బరి అనేటటువంటి పద్ధతిగా అయితే ఇంత అని, ఒక నిర్దిష్టమైన నిర్ణయం జరిగినప్పుడు ఆ నిర్దిష్టమైన మొత్తం పోగా మిగిలిన అధిక భాగం అంతా నాకే లాభం ఉంటుందనే ఉద్దేశంతో భూమి చేసే రైతు అధికంగా పండించేదానికి ప్రయత్నించుతాడు. దానివల్ల దేశంలో అధిక ఆహారోత్పత్తి విశేషంగా పెరుగుతుంది. అందుచేత దానికి స్థానికమైన ఏర్పాటులేమైనాచేసి ప్రభుత్వం రాష్ట్రమంతటాకూడా ఆయా ప్రాంతాల్లో ఉండే భూములకు తగినటువంటివిధంగా ఇదిగో ఈప్రాంతాల్లో మన రెవిన్యూ లెక్కలనుబట్టిగాని ఇదివరకు రిజిష్టరు అయిన కౌళ్ళనుబట్టిగాని లేకుంటే స్థానికంగా అనుభవంగలిగినవారినుంచి తెలుసుకొనిగాని, స్థానికంగా కమిటీలు అటువంటివాటిని ఏర్పాటుచేసి-ఇన్ని సంవత్సరాలు ఆలస్యమైన మీదట ఇంకొక నాలుగైదు నెలలు ఆలస్యమైనప్పటికీ మించి పోయేదేమి లేదుగాని-అటువంటి కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసి వంతులుమాత్రంకాకుండా ఇంత భూమికి పలానా భూమికి, ఈ రేటు ప్రకారంగా రైతు ఇనాందారునికి ఇవ్వాలి అనేటటువంటి పద్ధతి ఉండాలి. అలా ఉన్నప్పుడే రైతు అధికంగా పండించుకోవడానికి ఉత్సాహం కలుగుతుంది. ఆ విధంగా పండించుకొనే పంటలోనుంచి వచ్చే లాభం అంతా కూడా తనకే ఉంటుందనే నమ్మకం రైతునకు ఉన్నప్పుడే అధికంగా పండించడానికి ప్రయత్నించుతాడుగాని ఏవో వంతులు అనగానే ఉభయులమధ్యను తగువులు వచ్చే విధానములో పండించాలనే అభిప్రాయం రైతునకు ఉండదు. ఎంత

పండించినప్పటికీ మన రైతు మనకు బాగా ఇచ్చుచున్నాడనే విశ్వాసం ఏమీ భూస్వామిలో ఉండదు. అందుచేత ముఖ్యంగా ఈ విషయాన్ని రద్దు పరచడం కోసం ఆలోచించడం చాలా ముఖ్యమని నేను మనవి చేస్తున్నాను. పంతులు పద్ధతి రద్దుపరిచి ఈ భూమికి ఖచ్చితంగా ఇంత అనే ఒక నిర్ణయానికి తగిన ఏర్పాటులను ప్రభుత్వం చేయాలని మనవిచేస్తూ విరమించుచున్నాను.

SRI D. KONDAIAH CHOWDARY :—అధ్యక్షా! Tenancy Ordinance తర్వాత ప్రభుత్వము తెచ్చిన ఈ బిల్లును నేను సమర్థించుచున్నాను. కాని మిత్రుడు ఎల్లమందారెడ్డిగారు eloquent గా ఇది చాలా ద్రోహంగా ఉన్నది, ఏదో party ఆమోదించిన report ను ఆధారం చేసుకొని ఈ బిల్లును తెచ్చారని చెబుతున్నారు. వీరు ఆమోదించినవి, వీరు ఆమోదముద్ర వేసినటువంటి reports మాత్రమే చాల న్యాయమైనవని మిగతా నిష్పాక్షికమైన కమిటీలు చేసిన reportలన్నీ అన్యాయం అని చెప్పడం సబబు కాదని మనవిచేస్తున్నాను. అనేక బిల్లుల్లో అనేకమంది అనేక అభిప్రాయాలను పొందిఉండవచ్చు. ఒక్కొక్క పరిస్థితిలో Planning Committee విషయంలోకూడ ఇదివరకే గోపాలరెడ్డిగారు మనవి చేశారు. ఈ పరిస్థితులనుబట్టి వారి ఉద్దేశాలు, వారి తీర్మానాలు కూడా మారిపోతున్నవి అనే సంగతినిమాత్రం అందరూ గమనిస్తే చాల న్యాయంగా ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. లేకపోతే Planning Commission యొక్క తీర్పులన్నిటికీ కూడ ప్రతిపక్షమువారు బద్ధులు అవుతారా అని ఇదివరకు సూటిగా ప్రశ్న వేసినపుడు వారికి అనుగుణ్యంగా ఉంటేనే మేము బద్ధులము అవుతాం లేకపోతే మేము ఆమోదించజాలం అని వెంకటేశ్వరులుగారు ఇచ్చిన సమాధానాన్ని బట్టే తెలుస్తుంది. అన్నిటికీకూడా వాళ్ళు కేవలం వాళ్ళ దృష్టితో చూచినప్పుడు కొన్ని న్యాయాలు, అన్యాయాలుగా ఉండవచ్చును. కానీ నిష్పాక్షిక దృష్టితో చూడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. కాబట్టి అట్లు నిష్పాక్షికంగా చూడవలసిన అవసరం ఎంతో వున్నదని నేను మనవిచేస్తున్నాను. లేకపోతే ఇపుడు చూడండి. Last time మనవాళ్ళు రాజగోపాలాచారి ఆధ్వర్యంతో మద్రాసు ప్రభుత్వంలో ఈ Tenants Act ను pass చేశారు. కాని ఒక సంవత్సరానుభవాన్ని పురస్కరించుకొని ఆ Tenancy Bill లో ఎన్నో మార్పులను తేవలసిన అవసరం ఉన్నది. ఆ అవసరాలు అప్పుడు మన కమ్యూనిస్టువారు కూడా ఇప్పుడు మన ఎల్లమందారెడ్డిగారు చెప్పిన ఉపన్యాసము అటువంటి మార్పులు చాలా న్యాయంగాను, సవ్యంగాను ఉన్నాయని ఆమోదించారు. ఇటువంటి పరిస్థితులలో నిత్యం ప్రతి రాష్ట్రానికి ప్రతి కాలానికి మారేటటువంటి పరిస్థితులను పురస్కరించుకొని అప్పటికప్పటికి అవసరమైనవి మనం మార్పులు చేస్తూ ఉండవలసిందే. కాని ఏ Planning Commission వారో ఎవరో చెప్పారని అది కేవలం

వేదవాక్యం అని, దీనిని మార్చటానికి వీలు లేదని చెప్పడం కేవలం చాదస్తంగా యుంటుందే గాని అది ఇంకొక రకంగా చూస్తే వైదిక చాదస్తం అనికూడా చెప్పడానికి అవకాశముంది. అందువల్ల అటువంటి చాదస్తాన్ని పురస్కరించుకొని దానిని అందరూ ఆమోదించమని చెప్పటం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు report లో 50% – 50% అనే basis ను బట్టిచూస్తే రామచంద్రారెడ్డిగారి report కన్న వెనుకకు పోతున్నవని చెబుతున్నారు, కాని ఇపుడు ఉండే పరిస్థితులలో ఏ భూస్వామి అయినా కొంత భూమిని కొన్నాడు అనుకోండి. కొనుక్కున్నప్పుడు వాడికి incentive లేక సరిఅయినటువంటి return రాకపోయినప్పుడు ఏ భూస్వామి అయినా ఈ భూములమీద సరియైన ధనాన్ని వినియోగించి దానిని అభివృద్ధిపరుచుకోవడానికి అవకాశం ఉండదు. యీ విషయాలను చెప్పాలంటే బోలెడంత గ్రంథం అవుతుంది. యీ దృక్పథంలోకూడా గొప్ప మార్పు అవసరం. కొంత భూమిని అభివృద్ధిలోనికి తీసుకొనిరావలసివస్తే దానిని ఒక industry మాదిరిగా develop చేసి, return పుచ్చుకోవాలంటే భూస్వామి యెక్కువ డబ్బును దానిమీద వెచ్చించాల్సి ఉన్నది. అటువంటప్పుడు వారికి కేవలం 40%, 30% అనే భావాన్ని వాళ్ళకు కల్పిస్తే వాళ్ళు ఇంతకన్న remunerative గా యుండే ఇతర industries కు ఆ డబ్బును వినియోగించి తద్వారా వాళ్లు లాభం పొందడానికి ప్రయత్నించినపుడు ఈ భూమిమాత్రం తగిన ప్రతిఫలం ఇవ్వనప్పుడు ఆ డబ్బునుకూడ దీనిమీద invest చేసే అవకాశం ఉండదు. కాబట్టి ఇది కేవలం న్యాయమైన పద్ధతి కాదు. ఇప్పుడు చెప్పిన పద్ధతియే చాల సవ్యంగా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. పోతే శాశ్వతంగా కౌలుకు ఎందుకు ఇవ్వకూడదని చెప్పుతున్నారు. ప్రతి విషయంలో కూడా మీకు, మాకు ఇక్కడే భేదం వస్తుంటుంది. ఏలననగా శాశ్వతంగా ఇవ్వవలెనా లేదా అనే విషయంలో అనేకవందల సంవత్సరాలు జరుగబోయేటటువంటి భవిష్యత్తులో ఉండే conditions ను అనుసరించి ఇప్పుడు శాశ్వతంగా ఇవ్వడం అంటే ఒకప్పుడు శాశ్వతంగా ఇవ్వడంకూడా ప్రమాదంగానే పరిణమిస్తుంది. అలాంటప్పుడు శాశ్వతంగా కౌలుదారున కిస్తే దీనిమీద మళ్ళీ వాడు తగినంత డబ్బును వెచ్చించి ఈ భూమిని అభివృద్ధిలోనికి తీసుకునిరావడానికి వానికి అవకాశం లేకపోతే మళ్ళీ ప్రభుత్వాన్ని డబ్బు ఇవ్వమంటాడు. ఈరకంగా అయితే, కేవలం he will become a burden on the State. కాని కేవలం వాడు తన స్వంత ఆధారాలను పురస్కరించుకొని దానిని అభివృద్ధికి తేలేడు. కాబట్టి ఈ శాశ్వత కౌలు అనే పద్ధతి ఏమాత్రం న్యాయంగా లేదని మనవి చేస్తున్నాను. Period of lease కూడ six years అని ఎలమంద్రారెడ్డిగారు చెప్పినారు. Period of lease six years అంటే ఈరోజు ఏ కౌలు అయినాసరే six years అని చెప్ప

బడుతుండడం వల్ల దీనిలో పెద్ద తప్పు నాకు కన్పించడంలేదు. Any lease subsisting at the time of the ordinance అని దాన్నిమాత్రం three years అని చెప్పారు. కాని lease అంటే ఇదివరకు కొన్ని పరిస్థితులు గమనించి కొన్ని వాతావరణాలలో వాళ్ళు ఒక రకమైన కౌళ్ళకు enter అయి యున్నారు. దాన్ని ఇప్పుడు రద్దుచేసి వాళ్ళ agreement లను మళ్లీ ఈ వేళ పొడిగించడం న్యాయంగా ఉండదు. కాబట్టి కొత్తగా వచ్చే ఏ lease అయినా six years ఉంటుంది, వెనుకటి lease లు మాత్రం three years ఉంటాయి అనడం ఏమీ అపసవ్యంగా కనుపించటంలేదు. కాబట్టి ఇది కేవలం ప్రభుత్వం వాళ్ళంతా ఆరు సంవత్సరాలు చెబితే ఇది three years అని చెప్పటం గారడీగా మార్గాడడం తప్పితే ఇదివరకు ఉండిన వాతావరణ పరిస్థితుల్లో వాళ్ళకు, వాళ్ళకు ఉండిన సంబంధ బాంధవ్యాలవల్ల ఒక agreement కు వచ్చినప్పుడు ఆ agreement ను మాత్రం మనం ఈ దినం రద్దుచేయటంలేదు. ఆ agreement period అయిపోయినప్పటికి కూడా three years ఉండమంటున్నారు. కాబట్టి ఇవి six years కొత్తగా వచ్చే agreement లను పెట్టితే న్యాయంగా ఉంటుంది. కాబట్టి ప్రస్తుత పరిస్థితులను గమనించి మనం ఏదైన ఒక agreement చేసుకుంటే బాగుంటుంది కాని వెనుకటి వన్నీ రద్దుచేసి ఈరోజునుంచి వెనుకటిదికూడా ఆరు సంవత్సరాలు అని ప్రకటించడం ఏమీ సవ్యంగా లేదని మనవి చేస్తున్నాను.

Right of resumption ను గురించి ఈ బిల్లులో లేక పోవడం చాలా శోచనీయం. భూస్వామి స్వంత సాగు చేసుకోడానికి వీలుగా వెంటనే భూమిని resume చేసుకొందుకుగాను మద్రాసు గవర్నమెంటువారి అనుభవం దృష్ట్యా శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఒక amendment ను ప్రతిపాదించారు. మన బిల్లులో అట్టిది లేకపోవుటవలన చాలా కష్టంగా వుంది. చిన్న రైతులు కొన్ని యితర కారణాలవల్ల వారు సాగు చేసుకొనుటకు వీలు లేనప్పుడు కౌలుకు ఇచ్చిన భూమిని మళ్లీ వారు చేసుకుంటామంటే ఇవ్వక పోవడం న్యాయం కాదు.

ఉదాహరణకు 60 ఎకరముల భూమిగల రైతు ఉంటాడనుకోండి. అతని కొడుకు మైనర్‌గా ఉంటాడు. భూమిని ఇతరులకు కౌలుకు యిస్తాడు. ఆ మైనర్ major అయిన తరువాత స్వంత సేద్యం చేసుకుంటాను అంటే "నీకు 60 ఎకరాల భూమి వుంది కాబట్టి నీవు స్వంత సేద్యం చేసుకోడానికి వీలులేదు" అనడం న్యాయం కాదు. ఇది చాలా అక్రమమని మనవి చేస్తున్నాను.

Deputy Tahasildar గారికి, R. D. O. గారికి అధికారం యిస్తే చాలా అన్యాయాలు జరుగుతాయి. వారు భూస్వాముల గుప్పిటలో వున్నారు. కాబట్టి Civil Court కు appeal చేసుకోవడానికి హక్కు కావాలని కొందరన్నారు.

. కోర్టులతో ఏ మాత్రం అనుభమున్నవారైనా సరే యిట్లు అడుగరు. ఎంత delay అవుతుందో ఆలోచించాలి. కౌలు కాలపరిమితి 3 నుండి 6 సం॥ల వరకు వుంటుంది. ఈ లోగా Civil Court లో దావా వేసినట్లయితే Civil Court proceedure ప్రకారం విచారణ జరిగేసరికి ఈ కౌలు కాలం పూర్తయి పోతుంది. Court లలో delay ను తొలగించుటకు quick result కోసం స్థానికంగా ఒక Gazetted Officer ను నియమించాలన్నారు. R. D. O కునూ, Court Munsif కూ భేధమేమిటో నాకు అర్థం కావడంలేదు. R. D. O. లు Security Cases ను Criminal Procedure Code క్రింద వుండే కేసులను పరిష్కరిస్తున్నారు. వారు Law తెలిసినవారు, Judicial Procedure తీసుకోడానికి అర్హతగలవారు. స్థానికంగా వుండే అధికారులు యితర వ్యక్తుల అధికారాలకు లోబడిపోతారు. Court Munsiffs కూడా లోబడతారనడం హాస్యాస్పదం. Civil Court లో appeal చేసినట్లయితే 3 సం॥ల నుండి 10 సం॥ల వరకు delay జరుగుతుంది. ఈ delay ను తొలగించి, quick result పొందుటకుగాను R. D. O లకు, తహశీల్దారులకు ఆ అధికారం యిచ్చారు. అంతేకాని కోర్టుల కిస్తే ప్రభుత్వానికేమీ ప్రమాదం లేదు. Court లకు అప్పగించినట్లయితే time waste, డబ్బు దండుగ. అంతకన్న వేరే ప్రతిఫలమేమీ వుండదు.

R. D. O కున్నూ, District Munsiff కూ ఏమీ తేడాలేదు. ఇద్దరూకూడ Law లో బాగా తర్ఫీదు పొందిన వారే. Judicial Procedure ప్రకారం చేసే అధికారం యిద్దరికీ వుంది. ఇందువల్ల అక్రమాలు జరుగుతాయనుకోడం పొరపాటు. స్థానికంగా వుండే అధికారులంతా భూస్వాముల చేతిలో వున్నారు. వీరి వలననే అక్రమాలు జరుగుతాయి.

ఈ బిల్లు క్రింద కొన్ని మినహాయింపులు చేశారు. Tea and Coffee పోను grazing fodder ఈ బిల్లులో మినహాయించాలని Speaker గారిని కోరుతున్నాను. పశువులను మేపుకోడానికి కొంత భూమి కౌలుకు యిస్తున్నారు. దీనిలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల యిది restrictions of field క్రింద వస్తుందో రాదోనని అనుమానం. కాబట్టి దీంట్లో grazing fields మినహాయించాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI T. N. VENKATASUBBA REDDI :—Sir, I first would like to reassure my Hon. Member Sri Yellamanda Reddi about the extracts read out from the draft plan to point out to him that the objective of the Government of India and the Congress party is unchanged. The ultimate objective is the Socialistic Pattern of Society and there is no doubt about it, the only difference being that the Congress Party desires to bring

it about without having any economic chaos in the country or causing great hardship to any one section of the present citizens of India. We have got an existing economic pattern and our objective is quite definite. There is no doubt about it. The Congress Party desires to bring about that objective in a manner that will give the greatest welfare to the entire nation. My party will at no time do anything that is merely motivated by any political objective. So I desire to reassure the Hon. Member that the objectives remain unchanged and we will bring it about in the manner that will result in the greatest welfare of the people.

Now Sir, the Hon. Minister while introducing this Bill said that the Ordinance was first issued because the Government saw a tendency in the State to evict tenants for various reasons like agitation by people that there would be land reforms and all sorts of other things. So, the intention of the Government was to bring about an ordinance to prevent this eviction and bring about a certain amount of tenancy reform, the chief objective in that being that the share of the tenant shall be such that it will leave him a small profit and the other being that the period of tenancy is ensured by prescribing a minimum.

I may point out, Sir, that regarding the share in produce of the land, the basic principle is that the share is determined by the quality of the land and by the facilities of the land and that it is commensurate with the net profit that it will give to the tenant. Generally, we will talk about a delta area where 20 or 22 bags is reported to be taken from the tenant; or, if you come to Rayalaseema where the land is given at a little more than the land revenue, you will see that this quantity that is given by the tenant is strictly relative to the cost of cultivation, because what happens is that when the landlord leases out his land for a certain amount, he takes into consideration what it would cost him if he cultivated the land himself. Naturally, big land - owners cannot cultivate all the land, because there will be a lot of inefficiency in the cultivation of land. So they give it out to these tenants who cultivate the land and they will pay such rent which takes into consideration the effort that is involved in cultivating that land. Now the Government's objective is to see that this rent is fair. I want to know how this can be brought about. What the Goverenment said in this Bill is that it shall not exceed 50 per cent or 40 per cent whatever it is. But let us see what this will result in. The Government has now prescribed that the tenant shall not be disturbed for 3 years and he will pay whatever rent that is being paid now or that may be determined by the authorities concerned. What will happen at the end of the 6 years? Now if this rent that has been prescribed by the revenue officials is lower than what that land was producing by virtue of various qualities that it had and various facilities that it had, naturally, there will be more demand for

the land by new tenants who will offer to pay the difference in an unofficial way. And this tenant who has possibly been cultivating this land for generations will be sent out of this land and somebody else introduced. I am only pointing out that it may not be practicable. I do not dispute the objective of the Government, but I only point out that this may not be practicable. What will happen is that this class of tenants who for various reasons have not been able to acquire land themselves will be sent out of that land. Because we have got to bear in mind the existing conditions in our province. It has been the habit to invest in land mainly for the reason that it offers a security and that it is not easily disposable. There are very big landlords but there are very large number of people who have invested in 1 acre, 2 acres, 3 acres, 5 acres and 10 acres depending on their conditions. They have invested taking into account the return that this land gives. Whether the land costs Rs. 10,000/- or Rs. 10/-, you will invariably find that an investor, however big or small, invests in a land even if it offers 2 or 2½ per cent interest for the main reason that it is not easily disposable and our Hindu Law says that any ancestral property which is left to minor children cannot be misused by the guardians or whoever are left. Supposing some orphan children are left the land will not be bought very easily by others because of our Hindu Law unless for clearing debts and other things. That is the main reason why people have invested in land. What will happen by this reform is that probably this investment will drift to other places and the minor children that will be left will be probably be cheated in many cases. I just want to point out because this is a very important factor to protect the future generation of our children. I have pointed out how it may not be practicable to ensure that the tenants will get these lands at the fair rents because at the end of the first three years or at the end of any sixth year, that land can be resumed and the law of supply and demand will act and people will come forward to take away these lands from the existing tenant. In this respect we have got to bear in mind what will happen to the fertility of the land. Before any of these legislations were brought about, normally, people who were allowing their lands to be cultivated by tenants, allowed these tenants to continue for generations, and I am sure this is so all over the State because there was no need to disturb the tenants and the tenants, in their own nterest, and in the interests of the landlord, and adopted certain agricultural practices to see that the fertility of the land did not go down. When he knows that at the end of the sixth year if this rent that he has been paying is not the maximum that would be got on that land and if he realises that he is likely to be evicted, he saps the land. He does not apply proper fertility nor the proper rotation of crops. There are some crops which give much yield but sap the land unduly, and eventually result in national loss. I would request the Select Com-

mittee and the Government to bear this fact in mind. So, Sir, my submission about this point is that I request the Government to adopt a procedure by which they will efficiently achieve their objective, one of having fair rent and the other to see that the tenant is not disturbed from his avocation. For that, I think, Sir, that taking all considerations, they may fix a maximum for the State and that the resumption of any land in our State may be only on certain occasions when a minor grows up and wants to cultivate the land or such other condition, because I want to point out, Sir, that some capital is invested in the land for the security of the children even though the investor is employed in some other profession, but when the children grow, they should have the opportunity to resume the land and cultivate it and by fixing the maximum in our province, we will be seeing that even in areas where it is now reported that very high rent is given, a little reduction may come about; because in our areas like Rayalaseema, it is not at all practicable to fix any rent because there will be variations. In this respect, concerning our areas, Sir, I want to point out that it is very difficult for any revenue official to fix the fair rent because from almost within 10 yards the quality of land is so wide that it is very difficult for the revenue officials to fix any rent and I am sure there will be lot of complaints true and untrue about the officials in the way they fix the rent. So if you say that a maximum is fixed for the entire State, then the other things within that maximum will be regulated by the quality of the land.

As my Hon. friend Sri Ayyapureddi has pointed out, it seems to be not a good practice to say that the decision of any officer under any Bill shall not be subject to question by any courts of law. Sir, in this respect, it is very important to point that the need to separate the Judiciary from the Executive has been with the only one intention to see that any misinterpretation of law or any judgment that is not according to the existing law by any executive officer, shall be decided by the Judicial Department which is independent of the executive; and by making laws like this one after another, I may humbly point out Sir, that we are defeating that purpose and making the executive powerful, and this practice, I humbly submit, should not be encouraged.

Another very important thing is, whatever the Government may decide, if it decides to fix the fair rent according to this Bill, then it becomes very necessary that the small landholder who has got 3 acres or 5 acres (whatever the Government decides upon the definition of small landholder) should be exempt from all the provisions of these laws for this very simple reason that these small landholders are small people like any body else in other walks of life and I do not see any justification that their incomes, meagre as they are, should be reduced by any law that we are bringing about for

the welfare of the tenants. Sometimes it will be found in many cases that the small landholder is much poorer than the very tenant that is cultivating the land. For various reasons, they may not be in the habit of cultivating the lands and for this reason it will be very wrong to deprive these small people of anything that they are getting now by any provisions of the law. I request the Government to examine and if it is possible to exempt these small landholders from the provisions of the law. It is also necessary Sir, to exempt Religious and Charitable Endowments from the provisions of this Bill, because after all, it is not like a private individual however big it may be. It has been donated for the benefit of the people in general, the highest income that it should get, should be given to it and the provisions of this law should exclude the Religious and Charitable Endowments.

Sir, I have no hesitation in saying that I applaud the objectives of the Government. I am only anxious that the law should be brought about in such a way that in practice they will be achieved and I request the Government to examine all possibilities of seeing how best they can achieve it. Thank you, Sir.

SRI B. RAMA REDDI :—అధ్యక్షా, అన్ని రాజకీయపక్షాలవారికి ఎన్నికల ప్రచార నినాదంలో దున్నేవాడికే భూమి ఇస్తామని చెప్పడం అలవాటైపోయింది. అందుచేత సిద్ధాంతరీత్యా ఏ పార్టీకూడా ప్రతిఘటించటానికి వీలు లేనటువంటి కౌలుదార్ల రక్షణ అనే బిల్లును ప్రభుత్వము ఇంతవరకు తీసుకు రాకపోవడం చాల శోచనీయం. ఆలస్యంగానైనా ఇప్పుడు తీసుకు రావడం ముదావహం. "తేనె పట్టులో ఎన్నికన్నాలున్నాయో" అన్ని లోపాలు ఈ బిల్లులో ఉన్నాయి. నేను Lawyer ను కనుక మరి కొంచెము ఎక్కువగా కనబడ్డాయి. కాని సిద్ధాంతరీత్యా ఏకీభవించాననే చెప్పుతున్నాను. గత 5, 6 ఏండ్ల నుంచి 1955 ఎన్నికలలోగూడా దున్నేవాడికే భూమి ఇస్తామని చెపుతూ ఉండడంవల్ల భూస్వాములు చాలమంది రైతులమీద eviction suits వడేసి, decree లు పొందిన తరువాతకూడా రైతులు తొలగక పోతే sections 144, 145 తీసుకు రావడం చాల చోట్ల జరిగింది. నా అనుభవంలో నా వకాల్తునామా క్రింద చేస్తున్న కేసులే చాలా ఉన్నాయి. మా గ్రామంలోనే అడవిలాగు ఉన్న భూమిని శుభ్రముగా చేసిన తరువాత దున్నేవాడికే హక్కు అన్న కారణంచేత భూస్వామి, ఆ భూమిని ఆశ్రయించుకున్న 10, 15 కుటుంబాల వారిని వెళ్లగొట్టడానికి ప్రయత్నం చేయడం, వాళ్లు వెళ్లక పోవడం, ఇంతకంటె ఎక్కువశిస్తు ఇస్తామన్న రైతుకు ఇవ్వడం, ఆ రైతు ఎక్కువ శిస్తు ఇవ్వలేదు సరికదా అసలు భూమి దగ్గరకే వెళ్లకపోవడం మొదలైనవన్నీ జరుగుతున్నాయి. ఈ Act లో

retrospective effect లేకుండా చేయడం చాల పొరపాటు. చాల చోట్ల భూమినుంచి రైతులను తొలగించడం జరిగింది. అందుచేత ఈ Act ను మామూలుగా అమలులోకి వచ్చే రోజునుంచికాక, 3, 4 ఏండ్ల ముందుగానే పెట్టాలి. ఎందువల్లనంటే నినాదాలు గాలిలో ఎగురుతూనే ఉన్నాయి. అన్ని రాజకీయ పక్షాలు house tops నుంచి proclaim చేస్తున్నారు. అనేక చోట్ల ejectments జరిగినాయి. అందువల్ల వెనుకటినుంచికూడా అమలులో పెట్టడం సబబు. నిజంగా అలా అమలులోకి వస్తుందని అనేకమంది న్యాయమైన కౌలు దార్లు ఎంతో ఆతృతతో చూస్తూ ఉండగా ఈ బిల్లులోని provisions గతానికి వర్తించకుండా ఉండడంమూలాన చాలా ఆశాభంగం కలిగింది. ఇప్పుడు pending లో ఉన్న suits గురించి కూడా దానిలో ఏమిలేదు. 1956 జనవరికి ముందే ఒప్పగింత అయిపోతే పనికిరాదని, ఇప్పుడు pending లో ఉన్న suits కు మాత్రమే వర్తిస్తుందని ఈ బిల్లులో ఉంది. ఆ కేసులకు డిప్యూటి కలెక్టరుగారు, తహశీల్దారు గారు ఒక విధంగా పరిష్కారం చేస్తుంటే District Munsiff గారు ఇంకొక విధంగా పరిష్కారం చేస్తుంటే అర్థం ఏమిటి ? దీనిని ఎవరో ఒకరు మాత్రమే పరిష్కారం చేయాలి. ఈ విషయమై సెలెక్టు కమిటీవారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మామూలుగా చిన్న చిన్న భూస్వాములకు, 5 ఎకరాలకు ఎంతో limit పెట్టి వాళ్లకు right of resumption ఇవ్వడం చాల అవసరం. దానినికూడా Select Committee వారు ఆలోచించాలని కోరుతున్నాను.

అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు వీటిని civil court లకు వేయడమే సబబు, అయితే procedure civil court లో కాలవిలంబనం అవుతుందని కొండయ్య చౌదరిగారు చెప్పారు. Civil court లో delay అవుతుందన్నమాట నిజమే. అయితే దీనికి ప్రత్యేకంగా Government చేసే rules లో elaborate procedure కాకుండా, క్లుప్తంగా summary procedure ను prescribe చేసినట్లయితే civil courts లో కూడా త్వరగానే తేలుతుంది. గుమాస్తాలోనుంచి డిప్యూటీ తహశీల్దారుగా promotion అయినవాళ్ళు చాలమంది ఉన్నారు. అనుభవం లేనటువంటి డిప్యూటీ తహశీల్దారుకు 6 సంవత్సరాలపాటు భూస్వామికి రైతుకు మధ్య తీర్పు చెప్పడానికి అధికారం యివ్వడం జరిగింది. Revenue Inspector నుంచి upper-devision clerk అయి, అక్కడనుంచి త్వరగా promotion వచ్చి తహశీల్దారు అయినటువంటివాళ్లు చాలమంది ఉన్నారు. వాళ్ళకు ఇటువంటి బాధ్యతకలిగిన పనిని enquiry చేసి తీర్పుయిచ్చే అధికారము ఇవ్వడంలో అర్థంఏమీలేదు. Deputy Collector లలో అనుభవం కలిగినవారు చాలమంది ఉన్నారు. వారిని ఎందుకు వేయకూడదని కొండయ్య చౌదరిగారు అంటున్నారు. Deputy Collector గెజిటెడ్ ఆఫీసరు,

ఎక్కువ బాధ్యతతో ప్రవర్తిస్తారన్నమాట నిజమే. Executive minded గానే ఉంటుంది వారి ఆలోచన. అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు భూస్వామి రైతులమధ్య క్లిష్టమైనటువంటి విషయాలుకూడా ఉంటాయి. అవి తీర్పు చెప్పడానికి వారికి సావకాశం ఉండదు. వీటికి civil court లోనే తగిన న్యాయం జరుగుతుంది, కాబట్టి డిస్ట్రిక్ట్ మునసబ్‌గారికి ఇస్తే బాగుంటుంది. దానిలో ఏమీ ఆక్షేపణ ఉండదు. Tenant చనిపోయినట్లయితే ఆ హక్కు lenial heirs కు సంక్రమిస్తుందన్నారు. Lenial heirs అంటే ఇద్దరుండవచ్చు, ముగ్గురుండవచ్చు. వారు వచ్చి నేనే heir అని భూమిలో కూర్చుని లేవకపోతే వానిని tenant క్రింద recognise చేయాలా ? కాక criminal procedure apply చేసి Section 144, 145 పెట్టడమా ? ఇటువంటి సమస్యలన్నీ ఉన్నాయి! ఇటువంటి క్లిష్టమైన స్థితిలో ఎవడు lenial heir కాగలడో తీర్పు చెప్పమని డిప్యూటి తహశీల్దారుకు అప్పజెప్పడంలో అర్థం యేమీలేదు. 6 ఏండ్లు విచారణ చేసి తీర్పు చెప్పలేని R. D. O. లు చాలమంది ఉన్నారు. అందులో వారి తప్పేమీ లేదు. వాళ్ళకి training ఇవ్వలేదు. ఆపైన ఇళ్ళంటుకొన్నా వాళ్ళే, elections వచ్చినా వాళ్ళే, loans ఇవ్వవలసివచ్చినా, ఏవి వచ్చినా వాళ్ళే చూసుకోవలసివచ్చినపుడు తీరుబడి ఎక్కడ ఉంటుంది ? అట్లా అయితే special staff వేస్తామని అంటారు. ఏమైనప్పటికీ legal training లేదు కాబట్టి ఆ కేసులను civil court కు మార్పించినట్లయితే బాగుంటుంది.

పంటలకు శిస్తు నిర్ణయించడంలో కూడా 28⅓% అని పెట్టారు. అట్లా కాకుండా ¼, ⅓ అని పెట్టిఉంటే బాగుండేది. 28⅓% అని పెడితే వాళ్ళకు ఎలా తెలుస్తుంది ? కళ్లందగ్గర కూర్చుని గంపలు నెత్తిన పెట్టుకొని లెక్కలు చూచుకుంటూ ఉండాలన్నమాట.

The Hon. Dr. B. GOPALA REDDI :—⅓ కి 5% తగ్గించాలి. ⅓ అంటే 33⅓%. దానిలో 5% తీసేస్తే 28⅓%.

Sri B. RAMA REDDI—మా తెలుగు మాష్టారు దగ్గర తిరగని గడియారం ఉండేది. Time ఎంతైనదని అడిగితే 1కి 4 కలపండి, 5 కలపండి అని చెప్పుతూ ఉండేవాడు. ఇప్పుడు మంత్రిగారు చెప్పిందికూడా అట్లాగే ఉన్నది. 5% తీసివేయండి, కలపండి అనే చిక్కు లేకుండా ఏకంగా ¼ అనిగాని, ⅓ అనిగాని పెడితే చదువుకోని వాళ్లకు కూడా అర్థం అవుతుంది.

Government owned lands విషయంలో exemption ఒకటి పెట్టారు. ఇప్పుడు survey inams ఉన్నాయి. సిద్ధాంతరీత్యా వాటికి గవర్నమెంటే owner. అవి

Sri B. Rama Reddi] [20th August 1956

కూడా కౌలుకు ఇస్తున్నారు. వాటిని కౌలుదార్లే అనుభవిస్తున్నారు. వాటిని ఎందుచేత మినహాయించారో నాకు అర్థం కావడంలేదు. Right of owner-ship ultimate గా గవర్నమెంటుకే ఉన్నది. వాటిని చాలాచోట్ల వ్యవసాయం చేసుకునే రైతులకే ఇచ్చారు. వాళ్లను మినహాయించడంలో అర్థం ఏమి ఉన్నది ?

THE HON. SRI K. CHANDRAMOULI :—Government lands అంటే లంకలు, బంజరు భూములు. ప్రతి విషయానికి మీరు అపార్థం చెప్పడంలో expert గా ఉన్నారు.

SRI B. RAMA REDDI :—వారు అపార్థం వచ్చేటట్లు draft చేయడంలో experts. కాని, నేను క్లుప్తంగా చెప్పిన విషయాలను సెలక్టు కమిటీ దృష్టిలో పెట్టుకొని దానికి తగిన సవరణ చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

SRI N. SRINIVASA RAO :—అధ్యక్షా ! దేశములో అనేక అభివృద్ధికరమైన రాజకీయ పార్టీలవారు కోటకముందే గూడూరు రామచంద్రరావు పంతులుగారు, ఇంకా అనేకమంది నూటికి నూరుపాళ్ళు జాతీయభావాలు కలిగినటువంటివారే ఇటువంటి చట్టాలు కావాలని, ఈ ఉద్యమానికి ప్రాతిపదిక వేశారని అధ్యక్షులవారికి మనవి చేస్తున్నాను. అయితే అంతకంటె ముందుది గ్రంథస్తము కాలేదు. గ్రంథస్తమైనటువంటి వారు, నూటికి నూరుపాళ్లు జాతీయవాదులైన వారే. దేశములో ఉన్నటువంటి ఆర్థిక విధానాన్ని, సాంఘిక విధానాన్ని సమన్వయం చేస్తూ కొన్ని గ్రంథ రచనలు చేశారు. అదంతా చెప్పాలంటే, నేను opposition party వాణ్ణి కాదుగనుక నాకు ఎక్కువ సమయము ఉండదు. అందులో పొట్టివాడిని గనుక పొట్టితనంగానే చెప్పుతాను.

"పాలేరు కీయంగ వలసిన ధాన్యంబు పిచ్చకుంచాలతో ఇచ్చువారు,
బదులిచ్చినట్టి యాబది కుంచములకు ఇంకొక పది చేర్చి పద్దులు వ్రాయువారు,
అక్కరకై కొంత అప్పుయిచ్చి ఎప్పుడు తక్కువకూలికే పనులుచేయించువారు,
మాలవానికి సరిహద్దులోపల మాన్యమున్న గదుముకొని తమ
పొలములోపల కలుపువారు,
అగుచు, పీడ్పించుచుండిరి ఇట్టులక్కటకటా ధనికులెల్లను
దయారస రహితులగుచు "

అని మంకిపూడి వెంకటరత్నం శర్మగారు 1924 సంవత్సరంలో ఎర్రజండా ఈ దేశములో కన్పడకముందే ఆలోచించి దీన్ని వర్ణించారు. అయితే ఈ "ధనికులెల్లను దయారస రహితులగుచు" అనే పదజాలములో పొరపాటునో, అలవాటునో

మనదేశములో ఉండేటటువంటి చాలా పెద్ద భూస్వాములు అనే పెద్దలు, progressive party తో చేరినటువంటివారు, పిచ్చి కుంచాలతో గింజలు ఇస్తున్నారని తెలిసికూడ, ఈ కూలీలను చాలా హీనంగా చూస్తున్నారు. కొంతమంది suspend చేయబడ్డారు. మరికొంతమంది లేదు. ఈ అభివృద్ధికర మైనటువంటి పార్టీ అని చెప్పుకొనే టటువంటివారు కూలీలను పిలవడంలోనేమి లేకపోతే కూలీలకు ఇచ్చే కుంచాలను తగ్గించడంలో అయితేనేమి, కౌలుదార్ల వ్యవహారాలలో అయితే నేమి, వాళ్లు చెప్పే సిద్ధాంతాలకును, ఆచరణకును ఎక్కడా సంబంధం లేదని నా వాదన. అది వాదనే కాదు, సత్యముకూడ. నేను ఒక్కవిషయం మనవి చేస్తున్నాను. 1952 లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా హెచ్చు మంది శాసనసభకు వచ్చినారు. ఇప్పుడుకూడా గణనీయమైనటువంటి వోట్లు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పుచ్చుకొన్నారు. అందులో pure Socialists ఉన్నారు, Praja Socialists ఉన్నారు, Communists ఉన్నారు, Independents, తరువాత Communist-cum-Independents ఉన్నారు. మరిన్ని హృదయ సంబంధ మైనటువంటి సానుభూతిని మాత్రమే ఎర్రజండాకు ఇచ్చినవారు ఉన్నారు. అప్పుడు వోటుచేసినవారందరుకూడా కనీసం ఈ నిర్ణయమైనటువంటి కూలీని, ఈ నిర్ణయ మైనటువంటి rate ను ఇవ్వమని moral గా, వోటుచేసిఉంటే, వారు ఇది ఆచరణగా చేస్తే, వీరు పెట్టినటువంటి చట్టము తక్షణము దేశములోకి వస్తుంది. లేకపోతే ఋణపరిష్కార చట్టము, మద్యపాన నిషేధ చట్టము ఇవి ఏ విధంగా ఉన్నాయో, ఆ విధంగానే ఇదిగూడ ఉంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఈ పేదల విషయాన్ని దీర్ఘంగా, సమగ్రంగా ఆలోచించి, ఏ రాజకీయ లక్ష్యాలు దృష్టిలో పెట్టుకోకుండా నిష్పాక్షికమైనటువంటి అభిప్రాయాన్ని మా పితామహులైనటువంటి, కొంత త్యాగము చేసినటువంటి కాశేశ్వరరావు గారు వెల్లడిచేశారు. అది వారు కేవలం ఏ లాభాన్నిగాని, ఏ elections ను గాని దృష్టిలో పెట్టుకొని చేసినటువంటిది కాదు. యదార్థమైనటువంటి, most material, భౌతికవాద సంబంధమైన, గతితార్కిక, భౌతికవాద సంబంధానికి అతీతమైన వాదంగానే వారు చెప్పారని నేను అనుకొంటున్నాను. మిగతావారు చెప్పిన దాంట్లో గతితార్కిక భౌతికవాద సమ్మిళితంగా చెప్పాలని అనుకొన్నప్పటికీ రాబోయే elections ను దృష్టిలో పెట్టుకొని ఈ శాసన సభలో కౌలుదార్లను గురించి ఖండితంగా మాట్లాడినటువంటి ఈ అఖండ భూమండల కార్మిక నాయకోత్తముణ్ణే తప్పక ఎన్నుకోవాలని వోటర్లు గుర్తిస్తారనే భావముతో మాట్లాడినవి కొన్ని ఉన్నాయి. వాటితో నేను differ అవుతున్నాను. ముందు వారి ఇంటిలో ఉండేటటువంటి వారితో ఇది సక్రమంగా అమలు జరిపించగలిగితే, ఈ చట్టము అక్కరలేకుండా చేయగలిగితే, ఇక్కడ శాసన సభలో మాట్లాడవలసిన అవసరం

Sri N. Srinivasa Rao] [20th August 1956

లేదు. ఇదేదో Act అంటున్నారు. కాని Act కంటె fact గొప్పది. ఆయుర్వేదబిల్లు సందర్భములో ఒకరిద్దరు ఆయుర్వేద డాక్టర్లు ఏకమైనట్లు, ఈ కౌలుదార్లకు సంబంధించినటువంటి బిల్లులో గంధర్వులందరూ ఒకటే. ఏదో మీ దయవల్ల కొద్దిమంది లేనివాళ్లము వచ్చాము. కనుక అయిదు నిముషాలు ఎక్కువ అవకాశము ఇవ్వవలసిందని అధ్యక్షులవారిని కోరుతున్నాను. ఇట్లాంటి బిల్లుమీద రాంగేగారు ఆరు గంటలసేపు మాట్లాడారు. అందుచేత ఇక్కడ కనీసం 60 నిమిషాలైనా అవకాశమిస్తే సంతోషిస్తాను. మేము కేవలము వ్యవసాయ కూలీలము - లేకపోతే కౌలుదార్లము కాబట్టి దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నాము. కాని మేము గోపాలరెడ్డిగారి ఖండువాగాని లేక బాపినీడుగారి కళ్లజోడుగాని కావాలని కోరడంలేదు. ఆ దృష్టితో కాదు మేము చెప్పునది. ఒక ప్రమాదకరమైనటువంటి భావము ఈనాడు దేశములో ముందుకు వెళ్లుతున్నది. ఎవరు ఏసిద్ధాంతాలు చెప్పినా సర్వమానవ సౌభ్రాతృత్వమునకున్ను, సర్వమానవ ప్రేమకున్నూ అనుగుణంగా చేసుకొని, రక్తపిపాస వాదులూ, రక్తరాహిత్యంగా పరిపాలించాలనే వాదులుకూడ అందరూ మా రక్షణే కోరుతున్నారని అనుకుంటున్నాము. అయితే ఈ సందర్భంలో ఎంత మంది sincere గా కోరుతున్నారనేది లెక్కలు వేసుకొంటున్నాము. దానికి ప్రత్యేకముగా తూకముకూడా వేస్తున్నాము. అటువంటి సందర్భంలో ఏమిటో ప్రమాదము వచ్చేస్తుంది, మీరు పడిపోతున్నారు, అనేటటువంటి దృష్టితో ఈ Act గురించి వింత వ్యాఖ్యానాలు చెప్పగలిగినటువంటి అవసరం లేదు. Soviet Russia లోను అనేకచోట్లకూడా lawyers ఉన్నారు. వారందరికీ ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ వేళ దేశములో ఉన్నటువంటి standard of living ను పెంచడంకోసం practical గా ప్రయత్నం చేస్తున్నటువంటి పంచవర్ష ప్రణాళికలలో ఏ ప్రాతిపదిక పైన ఈ వేళ ఉత్పత్తిదారునికి మీరు ఇస్తే వాడు ఉత్పత్తి చేసుకోడానికి వీలుంటుంది అనే విషయాన్ని సహృదయంగా మీరు ఆలోచిస్తే ఇది అవుతుంది తప్ప technical గా మీకు సంజీవయ్యగారు చెప్పినట్లు tact ను ఆలోచిస్తే fact మాత్రము దొరకదు. నా request ఏమిటంటే "రాజీవాక్షులకైనను భోజనమే జగతికెల్ల బొంతలమల్లా" అని ఒక భట్రాజుగారు అన్నారు. ఇతరులు ఒక హరిజనుడు ఇంటిదగ్గరకు వచ్చి పడిపోయాడు. ఈ శోష ఎందుకు వచ్చిందో గ్రహించ లేకపోయారు. ఎందుకంటే ఆకలివానికే ఎరుక ఆకలిబాధ. వాడు ఆకలివల్ల శోషవచ్చి పడిపోయాడు. అప్పుడు కొంచెము గంజిపోస్తే తిరిగి లేచాడు. ఏమయ్యా హరిజనా, నీ కేమి కావాలి, డబ్బు కావాలా అంటే, అతడు డబ్బుగాని మరేదిగాని ఆశించకుండా కలియుగంలో నా కొక పద్యము వ్రాసిపెట్టండన్నాడు. అప్పుడు ఆ భట్రాజు;

"తేజీలు అందలంబులు జూజూ మాత్రంబెగాని క్షుధ దీరేనా
రాజీవాక్షుల కైనను భోజనమే జగతికెల్ల బొంతల మల్లా"

అని వ్రాశాడు. కనుక వారికి కావలసింది ముఖ్యంగా తిండి, కాకపోతే Chief Minister గారు భోజనంలో రెండు spoons నెయ్యి ఎక్కువ వేసుకోవచ్చు; డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు ఒక గంటె తగ్గించుకోవచ్చు హరిజనుడు ఒక చుక్క వేసుకోవచ్చు, లేక వేసుకోకనే భోజనము చేయవచ్చు. మాకు అలవాటై పోయింది కాబట్టి మాకు అజీర్ణము చేయదు, dysentry రాదు. కనుక food అనేటటువంటిది universal గా అన్ని దేశాలవారికి, అన్ని పార్టీలవారికి కావలసింది. మంచి పశు జాతిని అభివృద్ధి చేయడానికి, మంచి కోళ్ల జాతిని అభివృద్ధి చేయడానికి, మంచి గొర్రెలను అభివృద్ధి చేయడానికి, fish ను అభివృద్ధి చేయడానికి, ఒక్క మానవుని మినహాయించి దేశములో పిపీలికాది బ్రహ్మ పర్యంతం ఇమిడిఉన్న జలరాసులను శోధించి, ఛేదించి, అందులో ఉన్నటువంటి రాళ్లను, manganese ను ఇవన్నీ మీరు పరిశోధన చేస్తున్నారే! వీటన్నిటిలోను పరిశోధన చేసేటటువంటి మానవశ్రమకు కావలసినటువంటి ప్రధాన ఆహారాన్ని ఉత్పత్తి చేసే వ్యవసాయకూలీని రైతును గురించి మీరు అందరూ సహృదయంతో ఆలోచిస్తే దీనికి పేచీలు, పూచీలు ఉండవని మనవి చేస్తున్నాను. మీకు చాలా నిండు నమస్కారాలు. బట్ట ఉత్పత్తిదారుల విషయంలో వారు కోరిన కోర్కెను ప్రతిదానిని చక్కగా మీరు అంగీకరిస్తున్నారు. ఎందుచేతనంటే, బట్ట ఉత్పత్తిదారులతో మాకుకూడ సంబంధం ఉంటున్నది. దాదాపు 25, 30 వేల మగ్గాలదార్లు, మా హరిజనులలో కూడా ఉన్నారు. మా మిత్రులు గౌరవనీయ సభ్యులైనటువంటి కోటయ్యగారు నేయిస్తున్నారేగాని మేము వడికిస్తున్నాము, నేయిస్తున్నాముకూడా. మీరు census తీసుకొన్నట్లయితే, ఆంధ్రదేశములో ఉండేటటువంటి హరిజనులలో ఎక్కువమంది నేతయే కాకుండా spinning కూడ చేసేటటువంటి, కోయిలకుంట్లలో ప్రధానమైనటువంటి 70 నంబరు 80 నంబరు గలిగినటువంటి, నూలును Harijans and Christians Societies మాత్రమే spinning చేస్తున్నారు అనే విషయాన్ని మీదృష్టికి తీసుకువస్తున్నాను. అందుచేత బట్టలుఇచ్చేవారి విషయంలో, వారి బట్ట, పొట్టకు మాత్రం పొట్టల వారికి ఏమీ అభ్యంతరం లేదు. అయితే బట్టా, పొట్టకు కావలసిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసేవారి విషయం neglect చేస్తే మాత్రం, చాలా ఘోరంగా ఉంటుంది. ఎందుచేతనంటే, "గంజిలేనివాడు గుంజినా లేవడు; మేలుకొన్నగాని మెదల బోడు" అని మన వేమన్నగారు చెప్పారు. అందుచేత ఈ ఆహార ఉత్పత్తికిని, ఆహార ఉత్పత్తిదారులకును, base గా ఉండేటటువంటిది భూమి. ఇంకా మనము Soviet Russia లాగా సముద్రంమీద కొన్ని మంచిలుకట్టి దానిమీద కొంత ఆహారోత్పత్తి చేసో, లేకపోతే గాలిలో కొంత

10

Sri N. Srinivasa Rao] [20th August 1956

కృత్రిమ ఆహారాన్ని సృష్టించేటటువంటి Scientists మన భారతదేశంలో పుట్టి నారో లేదో, పుట్టి ఉంటే వారి అభిప్రాయాలను మనం అర్థం చేసుకొనే స్థితిలో ఉన్నామో లేదో నాకు తెలియదు. గాని అసలు ఉన్నటువంటి భూమిలో ఉత్పత్తి చేయడానికి ఉత్పత్తిదారునికి కావలసినటువంటి సౌకర్యాలు కలుగజేయడానికి ఈ తాత్కాలిక శాసనమే కాకుండా సీలింగు అనేది చాలా బ్రహ్మాండంగా పని చేస్తుందని నేను అభిప్రాయపడుచున్నాను. మన కాశీశ్వరరావుగారు చెప్పినట్లు ఈ వ్యవహారాన్ని గనుక ఇక్కడ పెడితే, "నానాటికి తీసికట్టు నాగంభొట్లు" అని మనలో ఉండేటటువంటి పెద్దవారే దీన్ని ఏమో చేస్తారు. రానున్నది జగదా విశాలాంధ్ర. "విశాలాంధ్రనిర్మింపగా వీరులమిదే కదలరాము దశదిశలను మారుమ్రోగ ధైర్యముతో మా జాతికి" అని ఎప్పుడో నేను వ్రాసుకొన్నట్లు మనమంతా అక్కడికి వెళ్లుచున్నాము. అక్కడ ఉండేటటువంటి వారు చాలామంది progressive గా ఉన్నారు. వారియొక్క శాసనానికి, మనశాసనానికి అనుకూలంగా పెట్టవచ్చును. ఈ రెండు మాసాల విలంబనాన్ని ప్రమాదంగా తీసుకొని ఇక రాబోయే ఎన్నికల కోసం మాత్రమే అతివాద మిత్రులు most reactionary, most conservative అనేటటువంటి పద జాలాన్ని గుంభిస్తే, ఏమీ లాభము లేదు. మనము అక్కడ కలుసుకొన్న తరువాత ceiling ఎంతఉండాలి అనేటటువంటి విషయం ఆలోచించవచ్చు. రైతాంగంలో ఉండేటటువంటివారు చాలా మంది ఉన్నారు, కౌలుదార్లు ఉన్నారు. సీలింగు కోరేటటువంటి వారుకూడా చాలా మంది ఉన్నారు. వారు మనము కలుసుకొని దానిని అభివృద్ధికరంగా తీసుకు రావడానికి ప్రయత్నం చేయవలసి యుంటుంది. ఇప్పుడెట్లాగూ దీనిని Select Committee కి వేస్తున్నాము కాబట్టి ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లును తయారు చేయవలసిందని, మనవి చేస్తున్నాను.

ఇకపోతే, కౌలుదారీ చట్టమును గురించి సెలెక్టు కమిటీని వేసేటప్పుడు, వణిక్ ప్రముఖులను గురించి యిటీవల సుంకముల మంత్రిగారు వారు కలిసి ఒక కమిటీని వేశారు. ఆ కమిటీలో వణిక్ ప్రముఖులనుకూడ చేర్చారు. వారు కమిటీలో సంగతులన్నీ చర్చించి, చాలా న్యాయమైనవి, మంచి రాబడి వచ్చే సూచనలు చేశారు. సభ్యులలో చాలమంది experience ఉన్నవారు కాబట్టి మంచి ఉపయోగకరమైన సూచనలు చేయగలిగారు. అదే విధముగా ఈ Tenancy Bill విషయములోకూడా tenants class కు సంబంధించిన సభ్యులు, అందులో experience ఉన్నవారు, మంచి చెడ్డలు తెలిసినవారిని వేస్తే, యీ కమిటీ వేసిన ఉపయోగము కనబడగలదు. అలా వేసివుంటే మేము సంతోషించిఉండేవారము. కాని అట్లా జరగలేదు. Tenancy వ్యవహారములో తెలిసినవారిని చాల తక్కువమందిని

వేశారు. వేసిననూ మాకు భయములేదు. ఎందుచేతనంటే యిప్పుడు చేయబోయే నిర్ణయాలు తాత్కాలిక నిర్ణయములు అవుతాయేమో, అవి త్వరలోనే విశాలమైన రూపము దాల్చి మార్పులు చెందుతాయేమో ననే ఉద్దేశ్యముతో రావచ్చు. దానినిగూడ నేను ఎక్కువ శంకించడములేదు. కాని భవిష్యత్తులోమాత్రం ఇటు వంటి సెలెక్టు కమిటీలు వేసేటప్పుడు ఏ subject ను గురించిన బిల్లుకొరకు వేసే కమిటీలలో, ఆ subject లో experience ఉన్న సభ్యులను వేయాలని అంటు న్నాను. ఇప్పటివరకూ ప్రభుత్వం ఆ విధంగా చేయకుండా trade union వ్యవహా రము వచ్చినప్పుడు డాక్టర్లను వేయడం, డాక్టర్ల వ్యవహారము వచ్చినప్పుడు Actors ను, Actors వ్యవహారానికి factory వారినీ, ఈ విధముగా వేయడం జరిగితే, యిక ఆ కమిటీలలో వారు చేసే సూచనలు ఎంత సౌలభ్యముగా ఉంటాయో అర్థము చేసుకోవచ్చు. ఆ విధముగా చేయడము అంత సమంజస మైన విషయము కాదని నేను భావిస్తున్నాను.

తరువాత ఆఖరుమాటగా నేను ఒక విషయముమాత్రము చెప్పి ముగి స్తాను. స్పీకరుగారు నాకు అవకాశము యిచ్చినందులకు, ముందుగా వారికి నా కృతజ్ఞతాభివందనము చెబుతున్నాను. కాని వినోబా భావేగారు చెప్పినట్లు ప్రజలు అందరికీ బుద్ధిదానం, ధనదానం చేయమని అన్నారు. ఇక స్పీకర్ల కందరికీ యిలాంటి విషయాలు వచ్చినప్పుడు సభ్యులుచెప్పుకునే విషయాలు పూర్తిగా విన డానికి సమయదానం, శ్రమదానం ఎక్కువగా చేయమని చెబుతున్నాను. గనుక ఆ విషయము అధ్యక్షులవారి దృష్టికి తెస్తూ, వారినిగూడ సమయదానం, శ్రమ దానం చేయమని కోరుతూ విరమిస్తున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, కౌలుదారీ బిల్లు రావాలనే ప్రయత్నంలో కొన్ని సంవత్సరాలు గడచిపోయినవి. కౌలుదా ర్లను వెళ్ళగొట్టడం జరిగింది. ఇంకా జరుగుతూనే ఉన్నది. దానిమీద ఒకబిల్లు Ordinance ద్వారానైనా తీసుకునివస్తే బాగుంటుందని ప్రభుత్వానికి చెప్పాం. Non-official Bill ను నేనేతెచ్చాను. అది మేమే తెస్తామని ప్రభుత్వం చెప్పింది. చివరకు ఆలస్యముగానైనా ఒకబిల్లును తీసుకుని వచ్చినందులకు ప్రభుత్వాన్ని అభి నందించ వలసిన అవసరము ఉన్నది. అయితే యీబిల్లు యీరూపములో వస్తుంది అని నేను అనుకోలేదు. కాని దాన్ని కమిటీరిపోర్టు కోరికమీద తెచ్చారు. ఆరిపోర్టు రాగానే, Ordinance ను తీసుకుని రమ్మన్నారు. గనుక, Ordinance ద్వారా ప్రభుత్వము ఎలాగైతేనేమి ఒకటి ప్రకటించింది. ఆలస్యముగానైనా సరే, ఒక Ordinance ద్వారానైనా అది ప్రభుత్వము ఆచరణలో పెట్టడానికి పూనుకుం టున్నందుకు సంతోషము. ఆకమిటీ రిపోర్టు అభివృద్ధి నిరోధకము. ఈరోజునుంచీ

Committee వారు చేసిన సూచనలో ఒకవంతైనా అమలు జరపడము మంచిదని అంటున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :— Including Lakkaraju Subbarao Committee రిపోర్టు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Including అని కాదు Including అంటే,-

THE HON. Dr. B. GOPALA REDDI —కుప్పుస్వామి కమిటీరిపోర్టు, రామమూర్తి కమిటీ రిపోర్టు కాకుండా, లక్కరాజు సుబ్బారావుగారి కమిటి రిపోర్టుతో సహా అని.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—మొదట లక్కరాజు సుబ్బారావు కమిటీతో ప్రారంభించారు. పాఠము కాస్త నేర్చుకోదలిస్తే, పాతవి గూడ అమలులో పెట్టే పాఠముకూడ నేర్చుకోమని చెప్పటానికే నేను ఆమాట చెప్పాను. ఆ తరువాత ceiling విషయము మాట్లాడకుండా Land reforms విషయము తేలదనేది ప్రధానసమస్య. Ceiling విషయములో కాశీశ్వరరావు పంతులు గారు చెప్పినట్లు మనము హైదరాబాదు పోయినతరువాత, అక్కడ వారిని మనము కలుసుకున్నప్పుడు, ఆ విషయము తేల్చుకోవడము తేలికఅని వారు అన్నారు. అసలు ఇదిమనము తేల్చుకోలేక పోయినాము అనే బలహీనత మనకు ఎందుకుఉండాలి? ఇక్కడ ఆవిషయము తేల్చటానికి మనముమాత్రము బలవంతులము కామా? మనకు యిక్కడ వ్యవసాయ ఉద్యమాలులేవా? రైతుఉద్యమాలు లేవా? రైతు ఉద్యమాలతోటి వాళ్లుపోట్లాడి మాకు హక్కుఉంది అనేది నిలుపుకోటానికి ఏదిఅయితే చేస్తున్నారో, అక్కడికి పోయేటంతవరకు మేము తేల్చటానికి మాకు దమ్ములులేవు అని చెప్పుకోవడము మాత్రము మనకు అప్రతిష్టకాదా అని అంటున్నాను. హైదరాబాదులోకన్నా యింకా చాలా Reformatory గాను, అభివృద్ధికరంగానూ ఉండేటట్లుగా చేసుకోవచ్చు అంతేకాని, మేము హైదరాబాదు ప్రజానీకముయొక్క దారిలోతప్ప ముందుకు నడవలేము అని చెప్పుకోవడముఅంటే, అది నిజముగా తెలంగాణా ప్రజానీకాన్ని చాలా అభినందించవలసిందే. నేనుకూడ అభినందిస్తాను. కాని మన రైతాంగంకూడ వారి అభినందనలు పొందటానికి ముందుకు వస్తుందని అనుకుంటున్నాను.

Mr. DEPUTY SPEAKER :— శ్రీ కాశీశ్వరరావుగారు తెలంగాణా ప్రజలమీద అభిమానము చెప్పుకుని, మీరు మన పరాక్రమము చెప్పుకొని ప్రయోజనము లేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— వారు చెప్పారు గనుక నేను ఆ విధంగా చెబుతున్నాను, లేకపోతే నేను చెప్పను.

ఇకపోతే, లక్కరాజు సుబ్బారావు కమిటీ రిపోర్టు రాకముందు చాలా కమిటీ రిపోర్టులు ఉన్నవి. మనము ఈ కమిటీ రిపోర్టు ఎప్పుడు కావాలని అంటామని అంటే, ఎప్పుడైనా ఏదైనా సమస్య వస్తే, ఆ సమస్యను దూరముగా పెట్టడానికి ఉపాయము ఏమిటంటే, యింకొక కమిటీని వేయడమే. మొట్టమొదట All India Congress Committee కుమారప్పన్ అధ్యక్షతక్రింద ఒక కమిటీని వేశారు. వారు చాలా తీవ్రంగా సమస్యలన్నీ విచారించి, అనేకమైన ప్రతిఘటనలను ఎదుర్కొని పెద్ద రైతాంగము యొక్క ఊపులకుకూడ తట్టుకుని ఒక రిపోర్టు తయారుచేసి ప్రభుత్వానికి అందించగలిగారు. అది మద్రాసు ప్రభుత్వమువద్దకు వచ్చింది. ఆ సమయములో వున్న ముఖ్యమంత్రి శ్రీ రామస్వామి రెడ్డిగారికి అది సహించలేని రిపోర్టుగా కన్పించింది. వారికి దానిమీద చర్యతీసుకోడానికి ఇష్టం లేనందున, రాఘవేంద్రరావుగారిని, యిదంతా సమగ్రంగా ఆలోచించి report చేయమని చెప్పారు. శ్రీ రామస్వామి రెడ్డిగారు "Parity of Economy" అనే పుస్తకములో తన అభిప్రాయములు చెప్పారు. భూసంస్కరణలను సమగ్రంగా విచారించి, శ్రీ రాఘవేంద్రరావు తన అభిప్రాయాలతో ఒక పుస్తకము వ్రాసి ప్రభుత్వానికి పంపించారు. ఈ కమిటీ వ్యవహారాలతో మద్రాసు ప్రభుత్వము ఎంత వెనుకబడిపోయిందో అర్థమవుతున్నది. తరువాత రాష్ట్రములోని పన్నయాల్స్ అందరూ ఎదురుతిరుగగా, అది కేంద్రప్రభుత్వము యొక్క దృష్టికి తీసుకొనిరాగా, వారు ఆ అవాంతర పరిస్థితిని ఎదుర్కోటానికి ఉపాయము ఏమిటా అని ఆలోచించి రాఘవేంద్రరావును ప్రత్యేక ఉద్యోగిగా వేశారు. ఆయన తన రిపోర్టును తయారుచేసి ప్రభుత్వానికిచ్చినతరువాత,దానిని confidentialగా ఉంచారు. రాఘవేంద్రరావుగారు రిపోర్టు తయారుచేసినప్పుడు అప్పటి దేశములోని పరిస్థితులన్నీ విచారించి వ్రాశారు. వారి రిపోర్టులో పెద్ద భూస్వాములు కౌళ్ళ రేటు హెచ్చుచేస్తున్నారు, వాటిని యిప్పుడు మార్పు చేస్తే ప్రమాదము వస్తుందికాబట్టి పాతపద్ధతే బాగా ఉన్నదని సిఫార్సు చేస్తూ, ఈ సమస్యను వెనుకకు నెట్టివేశారు. కొన్ని కొన్ని ముఖ్యమైన విషయాలు వారు వ్రాశారు. వ్రాయలేదని నేను అనను. కాని ప్రధానమైన సూత్రాలు వచ్చేటప్పటికల్లా శ్రీ రామస్వామి రెడ్డిగారి అభిప్రాయాలు ఏవైతే ఉన్నవో, వాటిని ఒప్పుకుంటూవచ్చాము. అందువల్ల ఆ రిపోర్టు బైటికే రాలేదు. తరువాత సుబ్రహ్మణ్యం కమిటీ అని వేశారు. సుబ్రహ్మణ్యం కమిటీవారు రాఘవేంద్రరావు రిపోర్టును ఆధారంచేసుకొని అదివరకు వ్రాసిన కమిటీ రిపోర్టులలోని విషయాలే చేర్చి ఒక సమగ్రమైన రిపోర్టును తయారు చేశారు. అది నిజముగా వెనుకబడిన రిపోర్టే అని చెప్పక తప్పదు.

Sri Vavilala Gopalakrishnayya] [20th August 1956

కాని మద్రాసు ప్రభుత్వంయొక్క ఆనాటి ధోరణికన్నా, అది చాలా ముందడుగు గానే వున్నదని చెప్పవచ్చు. ఆ విధముగా వారు రిపోర్టులోని సంగతి తెలుసు, వారు రాఘవేంద్రరావుగారి రిపోర్టును ఎందుకు దాచిపెట్టారో తెలియలేదు. ఆ రిపోర్టును వెంటనే ప్రకటించమని కోరితే, వారు ప్రకటించారు. అది ప్రకటించడమువల్ల దానిలోని వివరాలు తెలిసినవి. అది అయినతరువాత మనము ఉమ్మడి మద్రాసు రాష్ట్రమునుంచి రాకము పూర్వే తంజావూరు పన్నయాల్సు బిల్లు అని, ఆ జిల్లాలో వున్న మిరాసీదార్లకు పన్నయాల్సుకు తగాదాలు రాగా, అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న శ్రీ రాజగోపాలాచారి గారు తంజావూరు పన్నయాల్సు బిల్లును ప్రవేశపెట్టి పాస్ చేయించి దానితో పైభాగమును, tenants కు మాత్రమే హక్కు యిచ్చారు. Tenants కు యిచ్చిన హక్కు రక్షణతోబాటు అక్కడ ఉన్న వ్యవసాయ కార్మికులు ఎవరైతే ఉన్నారో, వారికి విధిగా minimum rate ఎంత ఉండాలి, వారిని తీసివేయటానికి వీలు లేకుండా, ఏమి చేయాలి అనే proposals కూడా అందులో పెట్టారు. అందువల్ల అటు tenants నున్నూ యిటు cultivating labourers నున్నూ అందరినీకూడ రక్షించగలిగిన బిల్లుగా వుంది. ఆ తరువాత బిల్లు ప్యాసు అయింది. అంతలోగా ఆంధ్రరాష్ట్రము ఏర్పాటు జరుగుతున్నది. ఈ సమయంలో ఈ బిల్లును రాష్ట్ర వ్యాప్తముగా చేయమని అంటే, కొద్ది రోజులు చూచి చేస్తాము అని చెప్పారు. దాని ప్రక్కన ఉన్న గుడియాత్తం తాలూకాలో యీ యాక్టును apply చేశారు. అది జరిగిన తరువాత మనము యిక్కడికి వచ్చి వేశాము. వచ్చిన తరువాత ఆ రిపోర్టుల కాపీలు కావాలని మన ప్రభుత్వంవారు అడిగారు. రిపోర్టు అంటే, యిన్ని రిపోర్టులు ఉన్నప్పుడు, యిందులో ఏ రిపోర్టు మీద ఆధార పడుతారు? ఇంతటిలోకి కేంద్ర ప్రభుత్వం planning కొన్ని సిఫార్సులు చేసింది. ఆ సిఫార్సులలో ముందుకు పోదామా, వెనుకకు పోదామా అని ఆలోచించి, మన planning కు యిచ్చిన సిఫార్సులు చూస్తే ఆంధ్రలోఉన్న పెత్తందార్లకు చాలా భయంకరంగా కనపడేటప్పటికల్లా దానినుంచి తప్పించుకోటానికి మార్గాలు ఏమిటా అని ఆలోచించి, తమయొక్క interests కాపాడుకోటానికి ఎవరైతే రక్షిస్తారో, అది ఏ పార్టీకైనా చెందనివ్వండి, అంటే నేను పార్టీ విషయము యిక్కడ చెప్పడము లేదు. వాళ్లయొక్క ప్రత్యేక ప్రయోజనము గురించి నేను ఆలోచిస్తున్నానేగాని అందులోకూడా ఉన్నారు - ఉదాత్తులు. ఏ పార్టీలో లేరో చూడండి. ఈ విధంగా బాధ పెట్టేవారు ఏ పార్టీలో లేరు? అన్నిపార్టీలలోనూ ఉన్నారు. అందువల్ల నేను కోరేది యేమిటంటే, కాంగ్రెసు ప్రభుత్వం తరఫున వచ్చిన వారుకూడ యివతల ఆ కమిటీలో పనికిరారు, అక్కర లేదు, అన్నవారు కూడా చాలా మంది లేకపోలేదు. తరువాత ఈ కమిటీని వేశారు. దానిలో ఎప్పు

డైతే ఆ కమిటీలో వున్న personnel తెలిసిందో, రాబోయే పరిణామము కూడ అందరికీ అర్థమయిపోయింది. అందులో ఏదో ప్రమాదమున్నదని దానిని బహు జాగ్రత్తగా అతి confidential గా దాచి పెట్టారు. ఆ ప్రమాదమైన రిపోర్టు ఎప్పుడు బైటికి వచ్చిందంటే, ప్రభుత్వానికి ఆ రిపోర్టువల్ల ప్రయోజనము లేదు, ఇష్టము లేదు అని తేలినంత వరకూ దాచి వుంచారు. కాని యీ లోపుగానే ఎట్లాగో ప్రెస్సువారికి తెలిసి అది publish చేశారు. ఇక బైటికిరానే వచ్చింది, యిక జాగ్రత్త పడకపోతే లాభము లేదని చివరికి Ordinance ద్వారా బిల్లును ప్రకటించి, తరువాత పత్రికల వారికి గూడా యిచ్చారు. ఆ రిపోర్టు ద్వారా tenants విషయములో అసలు భూస్వాములను ఎవరిని రక్షించాలి, అనేది ఆలోచించింది కాని tenants రక్షించాలి అనే విషయము రాలేదు. Tenants చాలా మరుపుగలిగిన వ్యక్తులు. కాని tenants ను కూడ రక్షించుటకు land reforms ఒక దమ్మిడీకికూడ కొరగావు అనే ఉద్దేశ్యముతో ఒక Ordinance ను మాత్రము వెంటనే ప్యాసు చేయాలని అన్నారు. అదిగో! మీరు అడిగారుగనుక, అందుకు మేము ఒప్పుకున్నాము, అంతవరకు చేశామని అన్నారు. నిజముగా లక్కరాజు సుబ్బారావుగారి కమిటీ రిపోర్టును అమలు జరిపేటట్లయితే బహుశ ఆంధ్ర రాష్ట్రములో అందరికీ భూమి ఉండదనుకుంటాను. మొత్తముమీద లెక్క వేసి చూస్తే 3 లక్షల ఎకరాలకు మాత్రము మినహాయింపు తగులుతుంది అని ఆ రిపోర్టు ప్రకారంగా ప్రభుత్వం యిచ్చిన statistics మీద ఆధారపడినట్లయితే, 3 లక్షల ఎకరాలు చూచుకొని మనము మొత్తముమీద అందరికీ పంచటానికి పొలము ఎక్కడినుంచి వస్తుంది ? ఎందుకు యీ బాధ అంతా అని అంటున్నారు. వీరి రిపోర్టుమీద ఆధారపడేటట్లయితే పంచిపెట్టటానికి పొలము ఏమాత్రములేదు అని చెబుతున్నాను. ఉన్నవారికే మరింత ఎక్కువ రావచ్చు.

మరొక విషయము, ఇప్పుడు వున్న పొలమును కదిలించనక్కర లేదు అని వారు చెప్పారు. ఇప్పుడు వున్న పొలమును కదలించ నక్కర లేక పోతే, కొత్తగా ఏర్పరుచుకునే పొలానికి మాత్రం 750 రూపాయల శిస్తు 450 రూపాయల పొలం వున్నదానికి మించి వుండకూడదని, కొత్త వారికి చెప్పారు. ఇక పాతవారి విషయం ఏమిటి ? పాతవారికి లేకపోతే ఇవ్వవలె నని ఉన్నదేమో నని అనిపించుతుంది. అందువల్ల ఆవిధమైన రిపోర్టు రావడం అనేది లాభము లేదు. కాని కౌలుదారీ విషయము కూడ ప్రభుత్వం ఆలోచించకపోతే వీలుకాదని, పరిణామములో ఉన్నవాటినన్నింటినీకూడ అప్పట్లో ఆలోచించారు. దానికిగాను Ordinance pass చేశామని అన్నారు. Ordinance ప్యాస్ చేసేటప్పుడు ఇతర రాష్ట్రములలో జరిగే సందర్భాలు అన్నీకూడా ఆలోచించారా ? Planing Commission వారు చెప్పిన విషయము మనము ఒప్పుకో

వాలని. అది వేదవాక్యమా ? అది వేదవాక్యమని మనము ఒప్పుకోకపోతే మనకు దమ్మిడీ అయినా రాదనిమాత్రము జ్ఞాపకము వుంచుకోవాలి. అది నిజముగా statutory గా మన నెత్తిమీద లేదని కాని, practical గా Planning Committee క్రిందనే మనము వున్నాము. మనయొక్క India Constiiution అమలుజరుపు తున్నారని ఎవరైనా అనుకుంటే పొరపాటు అనే అనుకోవాలి. దానిలో వున్న హక్కులు అన్నికూడ మనము నిర్వహిస్తున్నమాట నిజమే. కాని వారు పెట్టే టటువంటి షరతులను constitutional గా కాకుండా legal గా కాకుండా యదార్థ స్థితిలో అమలుజరిపి, మనము వారిదగ్గరనుంచి డబ్బు అడిగి తీసుకుని వచ్చాము. అందువల్ల మీరు ప్రతిసారి land reforms చేశారా, అది చేశారా, ఇది చేశారా అని అడుగుతున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోకూడ వారు వ్రాశారు. మన నెత్తిన ఒక విసురు విసిరారనికూడ మీకు మనవిచేస్తున్నాను. Second Five Year Plan ను గురించిన రిపోర్టులోని 189 పేజీ చదువుచున్నాను.

In the First Five Year Plan it was stated that a rate of rent exceed ing one-fourth or one-fifth of the produce should be regarded as requiring special justification. Progress in the regulation of rent has been uneven and in several States legislation lags behind. Considerable variations exist at present. Thus in Rajasthan and Bombay the maximum rent has been fixed at one-sixth of the produce, in Delhi, Ajmere and in certain cases in Assam and Hyderabad at one-fifth of the produce.

THE HON. Dr. B. GOPALA REDDI :— దీనిని యల్లమందా రెడ్డి గారు చదివినారు.

Mr. DEPUTY SPEAKER :— వారి సూచనలను చదివివేయాలని చెప్పవచ్చు, కాని అవి అన్నీ binding అని చెప్పడానికి వీలులేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఆంధ్రరాష్ట్రంలో ఎటువంటి బిల్లు చేయబడలేదని వారు చెప్పారు. (శ్రీ) యల్లమందారెడ్డిగారు చదివినారు కాబట్టి నేను చదవడంలేదు. ఎవరు చదివినా ప్రభుత్వంవారి నోటీసులోనికి తీసుకురావడమేకదా ఉద్దేశం. Land reforms కు సంబంధించి మనం ఏమీ ప్రయత్నం చేయలేదు. హైదరాబాదులోనికి మనం వెళ్ళబోతున్నాము; కాబట్టి land tenure fix చేయడానికి బిల్లు తెచ్చాము అంటున్నారు. కిరాయిలు గురించి ప్లానింగు కమిషన్ అనే పుస్తకంలో వ్రాశారు. భూములపై ceilings ఏర్పాటు చేయకుండా ఏ ప్రయత్నం చేసినా ప్రయోజనం లేదు. ఒక్కొక్కరికి చాలా పొలం ఉంటోంది; ఆయనే భూస్వామి; రైతు; tenant గా ఉంటున్నాడు.

Existing పరిస్థితులు ఉండాలనే అభిప్రాయం లేకుండా మారుస్తున్నాము అంటున్నారు. ఆర్డినెన్సులో గడువు విషయం చెప్పినప్పుడు ఈ రోజునుండే ప్రయత్నం చేస్తే ఏమీ లాభంలేదు. భూ సమస్యపై రకరకాల వివాదాలు జరుగుతున్నప్పుడు, ఒక్కొక్కరోజున పత్రికలో ఒక్కొక్క వార్త వస్తూంటే, అంతకుముందుగా పొలం దున్నుతూవుండే ఒక్కొక్క tenant ఖాళీ అవుతూ వచ్చాడు. అందుచేత ఈ చట్టం retrospective effect తో అమలు కావాలనేది ముఖ్యమైన విషయం. సెలక్టు కమిటీవారు retrospective effect గురించి ఆలోచించవలసి యున్నది. ఎప్పటినుంచి అమలు చేయాలనే విషయంలో, 1947 నుంచి అమలు చేయాలని అంటే, దూరం అవుతుంది అంటారేమో. ఆంధ్రరాష్ట్రం వచ్చినప్పటినుంచికాని పన్నయాల్సు బిల్లు వచ్చినప్పటినుంచికాని చట్టం అమలుచేయడం న్యాయంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. గడువు ఎన్ని సంవత్సరాలుండాలనే సమస్య ఒకటి యున్నది. బొంబాయి గవర్నమెంటువారు 10 సంవత్సరాలు అంటున్నారు. ఇతర రాష్ట్రాలలో వుండే లెక్కలను చెబితే time అయిపోతుంది. మిగతా రాష్ట్రాలలో 5 సంవత్సరాలనుంచి 7 సంవత్సరాలవరకు చెబుతూ వచ్చారు ఆరు సంవత్సరాలవరకు అని మన కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఇందులో ఆరు సంవత్సరాలు గడువు ఇచ్చినారు, ఎవరి చేతులలో పొలం వుంటుందనే సమస్య వస్తే నెలరోజులలోగా పాత బకాయిలు చెల్లిస్తే ఉంటుంది; లేకపోతే లేదు. ఆర్థిక పరిస్థితి మనకు తెలుసు. Market tight గా ఉన్నప్పుడు ordinance తెచ్చి డబ్బు ఇవ్వాలని అడిగితే ఎవరి చేతులలో డబ్బు ఉంటుంది ? డబ్బు ఇవ్వగలిగినవాళ్ళు పొలం ఉన్నవాళ్లే. అటువంటివాళ్ళు డబ్బు ఇస్తున్నారంటే tenancy రక్షించుకోడానికి ఇస్తున్నారన్నమాట. అతనికి డబ్బు ఇవ్వకుండావుంటే tenancy పోతుంది. అందుచేత tenancy రక్షించుకోడానికంటే ఎవరూ డబ్బు ఇవ్వరు. జనవరినాటికయితే పన్నులు చెల్లించాలి కనీసం డబ్బు చేతికి వచ్చే ఏప్రెలునాటికైతే కొంతవరకు నయం ఏప్రెలు వరకయినా ఉండకపోతే సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. ఇంక resumptions and exemptions అని రెండున్నాయి. Exemption అంటే ఈచట్టం క్రిందకు రాకుండా వుండేవి. Resumption అంటే మళ్లీ తీసుకోడానికి అనుకూలంగా ఉండేవి. నా అభిప్రాయంలో రెండూ ఉండాలనే మనవి చేస్తున్నాను. Resumptionకు అయిదు standardఎకరాలుకాని, రు 1600-లు family holdingగా ఆదాయం కలిగిన దానిని కాని వెనుకకు తీసుకునే అవకాశం ఇవ్వాలి. Exemptions వితంతువులు, అనాథలు, బళ్లో చదువుకునే మైనరులు - ఇటువంటివారికి కావాలి. వీరిని ఇప్పుడున్న సొసైటీ పరిస్థితులలో వదలివేయడం న్యాయంకాదని అనుకుంటాను. రెండెకరాలు పూర్తిగా మినహాయించాలి. వీళ్లకు కూడా కొంతలోకొంత రక్షణఇచ్చే పద్ధతి ఆలోచించాలి. దీనివల్ల వచ్చేఇబ్బంది

నాకు తెలుసును. ఇంతకంటె పేదవాళ్ళ చేతుల్లో ఆభూములు ఉంటే ఏమిచేయాలనే ప్రశ్నవస్తుంది. అందుచేత ఇటువంటి విషయాలలో ఒక సిద్ధాంతంగా వ్రాయ లేదు. చైనాలో, కొన్ని ప్రధాన సిద్ధాంతాలు తీసుకుని ఎక్కడెక్కడ పరిస్థితులు ఎట్లాఉంటాయో వాటికి అనుగుణంగా అన్వయం చేయడం అవసరం. సెలక్టుకమిటీ వారు చైనాలోఉండే land reforms కూడా పరిశీలించాలని కోరుకున్నాను. వీటిలో వివాదాలువస్తే ఏమిచేయాలనే సమస్య వచ్చింది. స్థానిక కమిటీ చర్చించుటకు అవకాశము ఇచ్చాము అన్నారు. దీనికిబదులు రైతుతరఫున ఒకరు, భూస్వామి తరఫున ఒకరు. కూడా ఉండి ముగ్గురితో conciliation committee ఏర్పాటుచేసి ప్రెశిడెంటుగా తహసిల్దారునివేస్తే సమన్వయం చేయడానికి వీలు ఉంటుంది. డిప్యూటీ కలెక్టరుదగ్గర appeal చేసే సందర్భంలో తిరిగి రైతుతరఫున ఒకరు, భూస్వామితరఫున ఒకరు ఉండి డిప్యూటీ కలెక్టరును ప్రెశిడెంటుగా ట్రిబ్యునల్ వేస్తే సరిపోతుంది. కొంతమంది సభ్యులు అభిప్రాయభేదం ప్రకటించ వచ్చును. కాని నా అభిప్రాయంలో ఇటువంటి కొన్నివిషయాలు executive orders ద్వారా పరిష్కరించ వలసియే యున్నది. అంతేకాని ప్రతిదానికి కోర్టుకు అధికారాలుఇస్తే ఎన్నో అభ్యంతరాలు పెడతారు అందుచేత కొన్ని summary disposals ఉండాలని చెబుతున్నాను. పన్నయాల్సు చట్టంలో దీనిని మనం ఒప్పుకున్నాము. చెప్పుకోడానికి అవకాశం వుంటుంది. కొంతఅయినా pressure కనిపిస్తోంది. Exemptions లో రెండురకాలున్నాయి. Plantation crops, orchards కు అనువర్తించకుండా చేశారు; బాగానేఉన్నది. కాని పొగాకు పండించడానికి కవులు తీసుకోడంలో తేడా వున్నది పొగాకు పండించడానికి కౌలుకు తీసుకునే రైతులు చిన్నరైతులు కారు, పెద్దరైతాంగం. వీరు చిన్నరైతుల దగ్గరకుపోయి barrens పెట్టుకోడానికి 3, 4 ఎకరాలను ఏ మూడువందలకో, నాలుగువందలకో తీసుకుంటూరు. ఇలాచాలా అన్యాయం జరుగుతుంది. Legal aspects నాకు తెలియవు కాని tenantకు lessee కి తేడా ఉండాలి. చిన్న రైతాంగానికి money crops వేయడానికి వీలుగా exemptions ఉండాలి. లేకపోతే చిక్కులువస్తాయి. శ్రీ రాజగోపాలచారిగారు Debt Conciliation Bill తీసుకువచ్చారు, భూమి ఉన్నవానికి వర్తింస్తుంది అని. పేదవాడు భూమి ఉన్నవాని దగ్గరకుపోయి తనకుఉన్నది దాచుకున్నాడు. భూమి ఉన్నవాడు scale down అయినాడు. దానితో పేదవానిపని scale down అయిపోయింది. మరొక విషయం ఏమిటంటే agricultural labour విషయంలో కూడా ఈబిల్లులో కొంతరక్షణ చూపించవలసి యున్నది. ఈబిల్లులో దానిని ఎట్లా తీసుకురావడం అనే అనుమానం ఎవరికయినా ఉంటే పన్నయాల్సు చట్టం చూడవలెనని కోరుతున్నాను. ఈ చట్టంక్రింద వచ్చే రక్షణలు కౌలుదారుకు మాత్రమే కాకుండా వానిక్రింద పనిచేసే వ్యవసాయకూలీకి కూడా ఉండేట్లా

చూడవలసి యున్నది. పొలాల్లో కౌలుదారు ఇల్లు కట్టుకుంటే దానివిషయమై ఇక్కడ ఏమీచెప్పలేదు. కౌలుదారు ఇల్లు కట్టుకునివుంటే వానికేఇవ్వాలి. లేక పోతే చాలాకష్టం కలుగుతుంది. సెలక్టుకమిటీ ఈ విషయాలన్నీ విచారించాలని కోరుతున్నాను.

SRI P. GUNNAYYA :—ఉపాధ్యక్షా! ఇదివరకు Assembly compound లో canteen వుండేది. భోజనము, tiffin ఏదైనా చేసుకోడానికి అవకాశము కల్గేది. మీరేమో 8 గంటలనుంచి 1-30 గంటల వరకు Assembly పెట్టు తున్నారు. ఇది చూచుకొని పల్లేసరికి భోజనము లేదు. మీరేమో సభ్యులందరనీ అనారోగ్యవంతులుగా చేస్తున్నారని నా అభిప్రాయము. కాబట్టి రేపటినుంచైనా ఇక్కడ canteen పెట్టడానికి ఏర్పాటు చేయండి. లేకుంటే 11 గంటలనుంచి 4 గంటలవరకు Assembly జరుపడము మంచిదని నాఅభిప్రాయము. ఆ విధంగా అధ్యక్షులవారు చేస్తారని ఆశిస్తున్నాను.

Mr. DEPUTY SPEAKER :—తమ ఆరోగ్యానికి భంగము కల్గుతుందని తోస్తే పోయి భోంచేసి రావచ్చును.

SRI PRAGADA KOTAIAH :— ఉపాధ్యక్షా! కౌలుదార్లకు రక్షణ యిచ్చే దానికి ఒక బిల్లును ఆంధ్రప్రభుత్వము తీసుకొచ్చినందుకు అభినందిస్తున్నాను. ఐతే మన లక్కరాజు సుబ్బారావుగారి కమిటీ అనంతరము ఒక సమగ్రమైనటు వంటి భూసంస్కరణలచట్టము వస్తుందని ఆశించాము. కాని ఆలాంటిది ప్రస్తుతము కనుపించలేదు. కనీసము కౌలుదార్ల విషయంలోనైనా కొంత సానుభూతిని ప్రకటించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు నేను ప్రత్యేకంగా అభినందిస్తు న్నాను. ఐతే ఒకసారి శాసనాన్ని చదివినపుడు మాత్రము కౌలుదార్లకు రక్షణ యిచ్చేటటువంటి సందర్భము కనిపించడము లేదు. ముఖ్యంగా యీ 13-వ clause లో A ఒకటి, B ఒకటి చూచినట్లయితే ఏదో ఒక సాకు చెప్పి కౌలుదారును నెట్టివేయడానికి భూఖామందుకు సంపూర్ణమైన అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇస్తామన్న తేదీకి ఒక నెల రోజులకు డబ్బు యివ్వకపోతే నెట్టి వేయవచ్చును. అని అన్నారు. కాని ముఖ్యంగా commercial crops విషయము తీసుకుంటే చాల కాలమువరకు కూడా కౌలుదారుకు డబ్బు చేతికి రాక పోవచ్చును. ఆ సందర్భ ములో కౌలు సకాలంలో యివ్వలేదనే కారణంచేత అతనిని భూమినుంచి నెట్టివేయ డానికి అవకాశముంటుంది. అలాగే (B) లో కూడా—"has done any act or has been guilty of any neglect which is destructive of or permanently injurious to the land" అని వుంది. దీనిని ఒక సాకుగా జూపించి కౌలుదారును నెట్టి వేయడానికి అవకాశం వుంటుంది. కాబట్టి యీ రెండు విషయాలుకూడా

Sri Pragada Kotaiah] [20th August 1956

సెలెక్ట్ కమిటీ కొంచెము జాగ్రత్తగా పరిశీలనచేసి కౌలుదారుకు సాధ్యమైనంత వరకూ బిల్లులో పొందుపరచిన విధంగా 6 సం వత్సరాలలోపున నెట్టివేయకుండా వుండే దానికోసము ప్రత్యేక రక్షణ కల్పించవలసిన అవసరముంది. ఐతే యీ fair rent fixation వ్యవహారంలో చాల litigation కు దారి తీసేదానికి మాత్రమే మన చట్టము సహాయకారి కావచ్చును. ఒక తహసీల్‌దారు కాని, చివరకు incharge లో వున్న Deputy Tahsildar కూడా ఈ fair rent fixation చేయాలంటున్నారు. కాని యిలాంటివారిని భూఖామందులు సులువుగా influence చేసి తమకు మాత్రమే మేలు జరిగేటట్లుగా వారు చేయవచ్చును. అందువల్ల యీ డిప్యూటి తహసీల్‌దారు, తహసీల్‌దారు కాకుండా R. D. O. యే fair rent fix చేయడానికి మనము చట్టంలో పొందుపరచినట్లుగా వుంటే కౌలుదారుకు కొంత రక్షణ కలుగడానికి అవకాశము వుంటుంది. ఐతే appeal చేసుకొనే విషయంలో చిన్న అభిప్రాయభేదాలు అవతరించాయి. Civil Court కు వెళ్లాలా ? Civil Court కు వెళ్లితే జాప్యం కాదా అనే అభిప్రాయం తెలియజేశారు. ముఖ్యంగా pleaders అందరు కూడా Civil Court కు వెళ్లితే జాప్యము జరుగుతుంది అని అంటున్నారు Civil Court కు వెళ్లితే జాప్యము జరిగే పరిస్థితులు వున్నపుడు ఒక Ditrict Munisiff తో గాని District Judge తో గాని ఒక Tribu-nal ను ప్రతి జిల్లాకు ఏర్పాటు చేసినట్లయితే అట్టే జాప్యము లేకుండా R. D. O. చేసిన నిర్ణయాలమీద వెంటనే appeal చేయడానికి అవకాశముంటుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఇపుడు యీ చట్టము వర్తించకుండా కొన్ని తరగతులు ఇక్కడ చూపించారు. ఈ తరగతులలో ముఖ్యంగా 5 ఎకరాలు 10 ఎకరాలు వున్న రైతులకు కూడా యీ చట్టములో ఏ clause కూడా వర్తించకుండా చేయవలసిన అవసరముకూడా వుంది. ముఖ్యంగా 5 ఎకరాలు, 10 ఎకరాలు వున్న రైతు ఏదో major calamity వచ్చి ప్రత్యేకమైన పరిస్థితులలో కౌలుకు యిచ్చుకున్నట్టుంటే, యీ మొత్తము చట్టము వారికికూడా వర్తించాలన్నట్టుంటే సాధారణమైన చిన్నరైతుకు మాత్రం చాల చిక్కులు కష్టనష్టాలు కలిగే ప్రమాదము కూడా వున్నది. అందువల్ల 10 ఎకరాల లోపున వున్న రైతుగా వుండే భూఖామందుకు యీ చట్టము వర్తించకుండా చేయాలి. అంతే కాకుండా tenant విషయంలో కూడా కొన్ని హద్దులు ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. ఒక tenant 10 మంది భూఖామందులదగ్గర ఒక్కొక్కరిదగ్గర 5 ఎకరాలచొప్పున 50 ఎకరాలు తీసుకొని చివరకు సరిగా సేద్యము చేయలేనటువంటి పరిస్థితులు ఏర్పడవచ్చును. అందువల్ల కౌలుదారు అనేటటువంటి అతనికి కూడా ఇంత భూమి తీసుకొని సేద్యము చేయడానికి అర్హతవున్నదనే విషయాన్ని కూడా మీరు నిర్ణయించకపోయినట్టువుంటే భూమిలో పంటలు పడిపోయేటటువంటి

ప్రమాదముకూడా వస్తుంది. ఇది జరిగితే ఇపుడు భూస్వామి పోయి కొంతమంది కౌలుదార్లు మాత్రమే గుత్తదార్లుగా బయలుదేరేటటువంటి ప్రమాద పరిస్థితులు ఏర్పడుతాయి. అందువల్ల కౌలుదారు కూడా ఎంత భూమిని కౌలుకు తీసుకొని సేద్యము చేయడానికి అవకాశముండాలో అదికూడా స్పష్టంగా యీ బిల్లులో చెప్పాలని నేను మనవి చేస్తున్నాను. పోతే అన్నింటికంటె ప్రధానమైనటువంటి మరొకవిషయము వున్నది. అది భాగము, పాలు పంపిణీ. అదేదో వారికి 50 వీరికి 50 అంటున్నారు. కాని అదికూడా సమంజసముకాదేమోనని నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే శ్రీకాకుళం మొదలైన జిల్లాలకు వెళ్లి చూచినట్లయితే ఇప్పటికే పండిన పంటలో సగము యిస్తున్నారు. పంటలో సగము యివ్వడము కాకుండా ఖర్చుల క్రిందకూడా ఎకరానికి బస్తానో బస్తాన్నరో ధాన్యము అదనంగా యిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఇప్పటికే వున్నటువంటి విధానాన్ని పూర్తిగా అమలులోనికి తేలేక పోయినట్లయితే తప్పనిసరిగా ఉత్పత్తి చేయవలసినటువంటి చిన్న చిన్న కౌలుదార్లని చెప్పండి - రైతు లనండి - వ్యవసాయదారులు, కూలీలని చెప్పండి - వారిలో కొంత నిరుత్సాహమేర్పడే పరిస్థితికూడా వుంటుంది కాబట్టి యీ పాలుపంపకము విషయంలో మాత్రము కనీసము 60% అయినా సరే కౌలుదారుకు చెందేటట్లుగా ఏర్పాటు చేయవలసిన అవసరముంటుంది. ఈ విషయాన్ని గురించికూడా మన Select కమిటీవారు పరిశీలన చేయాలని నేను మనవి చేస్తున్నాను. పోతే ముఖ్యంగా ఏదో ఒక సాకు చూపి కౌలుదారును మాత్రము ఎప్పుడైనా సరే క్షణం లోగా నెట్టి పారవేసే టటువంటి అవకాశము లేకుండగా యీ చట్టములో సంపూర్ణమైన రక్షణ కౌలు దారుకు కల్పించడానికిగాను clause 13 A and B సంపూర్ణంగా revise చేయవలసిన ఆవశ్యకత వున్నదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI B. ADINARAYANA :—అధ్యక్షా ! ఈనాడు కౌలుదారీ చట్టము తీసుకొచ్చారు. దీని విషయంలో భూఖామందుకు దున్నుకునేవానికి చెరిసగము భాగము యివ్వాలని అంటున్నారు. దీనిలో ఏమాత్రము న్యాయములేదని నేను చెప్పుతున్నాను. కారణ మేమిటంటే, రైతు తన భార్యాపిల్లలతో తెల్లవారు జామున లేచి రాత్రివరకు కూడా పొలములో వుండి పని చేసి ఆ ఫలితాన్ని పొందడానికి అవకాశము లేకుండాపోతుందేమోనని నేను అనుకుంటున్నాను. వాండ్లు ఈవిధంగా కష్టపడి ఈ ఫలితాన్ని అనుభవించుదామనుకున్నప్పుడు ఈ ఫలితములో సగము అవతలకేమో పోతూవుంటే రైతులకు నిరుత్సాహము రాకతప్పదు. అది కాకుండా రెండవది ఏమిటంటే ఈదున్నే రైతులకు కౌలుపరిమితి 3 సంవత్సరాలకు పైగా 6 సంవత్సరాలకు లోపుగా వుండాలని నిర్ణయానికి వస్తున్నారు. అది చాల

Sri B. Adinarayana] [20th August 1956

అన్యాయము. అందులో ఏమిటంటే భూమిలోనికి పోయి కష్టపడి ఏదైనా ఫలితాన్ని తినాలనేటటువంటి ఆశతో, ధైర్యముతో అతను పనిచేయడానికి అవకాశము పోతుంది. అతను అష్టకష్టాలు పడి పండించినా ఫలితము తనకు రాదు అని తెలిస్తే భూమిని సారవంతము చేయడానికికూడా అవకాశము తక్కువగా వుంటుందని నేను భావిస్తున్నాను. ఈ విషయంలో ఖచ్చితంగా రైతుకు శాశ్వతమైన హక్కు ఏర్పడిననాడే అతను అన్ని విధాలకూడా కష్టపడి పని చేయడానికి అవకాశ ముంటుంది. లేనిపక్షంలో ఈ భూమి కొన్ని సంవత్సరాలపాటు నావద్ద వుండిన తర్వాత నా చేతులలోనుంచి పోతుంది, నాకు దక్కదనే భయముతో అతడు సాగు చేయడానికి, దానిపైన అప్పు తెచ్చి లేకపోతే కష్టపడి పనిచేయడానికి కూడా అవకాశము వుండకుండాపోతుంది. ఇదిమాత్రము జాగ్రత్తగా ఆలోచించాలి.

3, 4 ఎకరాలు పాళ్ళకున్నటువంటి వాళ్ళను lease period అయిపోగానే వాళ్ళ భూములు వాళ్ళకు దక్కేటట్టు చూడవలసిన బాధ్యత వున్నది. ఈనాడు అది లేనిపక్షంలో ఈనాడున్నటువంటి పద్ధతిలో చిన్న చిన్న రైతులు ఎంతో కష్టపడవలసివస్తుంది. Widows తినడానికి తిండిలేక, కట్టడానికి బట్టలేక కష్టపడతారు. కాబట్టి వాళ్ళ విషయంలో జాగ్రత్తకు అవసరం వున్నది. వీటి విషయంలో చాలా జాగ్రత్తగా పరిశీలన చేసి Select Committee కూడా జాగ్రత్తగా చూడవలసిన అవసరం వున్నది. తరువాత విషయా లన్నిటినీ కూడా ప్రభుత్వం చక్కపరచకపోయినయెడల ప్రభుత్వానికి మాత్రం ఏదో చేస్తున్నాం, ముందుకు పోతున్నాం, రైతాంగానికి సదుపాయం చేస్తునాం, అనేటటువంటి మాటకు విరుద్ధంగా కనిపిస్తుంది. కాబట్టి ఇదిచక్కగా చేయాలని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI K. PUNNAIAH :—అధ్యక్షా! Tenants Protection Act రైతులకు భూమిమీద హక్కును కలిగిస్తుందనే అభిప్రాయం రాష్ట్రంలో వున్నటువంటి కౌలుదారు లందరికీ కూడా వున్నది. కాని మాఎదుట ఉన్నటువంటి Bill లో రైతులకు భూమిమీద హక్కు విషయమై ఎక్కడాకూడా ప్రస్తావించబడలేదు. ఇదిచాలా శోచనీయమైనటువంటి విషయం. ఇప్పు డున్నటువంటిపరిస్థితికి హెచ్చు ఏమీ కనపడడం లేదు. 6 సంవత్సరాల period మాత్రమే పొడిగించారు. అంతకుతప్ప మిగిలిన రక్షణలు యీ Bill లో ఏమీలేదని తెలియచేయు చున్నాను. మొదటినుంచీ కూడా మనం చెబుతున్నాం, దున్నేవానికే భూమిహక్కును కలిగిస్తాంఅని. అందుకు అనుగుణ మైనటువంటి సంస్కరణలు తీసుకువస్తామని election లో గాని యితరత్రా గాని మనం అందరం ప్రచారం చేసినటువంటివారం. అయితే యిప్పుడు ఏ order of society ని మనం నిర్మించేటందుకు యిటువంటి Bill ల ద్వారా పూనుకున్నామో సందేహంగా వున్నది. Socialistic Pattern of Society

సోషలిస్టు సామాజిక వ్యవస్థను స్థాపిస్తామని మనం చెప్పాము. ఈ socialistic వ్యవస్థ నిర్మించేందుకు ప్రధానమైనటువంటి Tenant Protection Bill వంటిది భూమి హక్కును స్థిరపరచేందుకు ఉపయుక్తంగా ఉండాలి. మన సిద్ధాంతానికి వ్యతిరేకంగా మనంచేస్తున్నటువంటి Bill లో వున్నదని ప్రజలందరూ కూడా అనుమానించడం మాత్రము జరుగుతుంది. ఇది యదార్థమైన విషయం. ఇప్పటికైనా మించిపోలేదు. Select Committee వారు యీదృష్టితో యీ Bill ను మార్చాలి. కేవలం ఏదో కొంతవరకు పాలుభాగమే చెల్లిస్తే సరిపోదని దృష్టిలో పెట్టుకుని భూమి హక్కును కూడా సాగు చేస్తున్నటువంటి కౌలుదారుకు సంక్రమించేందుకు Select Committee వారు ఆలోచించాలని కోరుతున్నాను. రెండోది 50 per cent పాలుభాగంగా నిర్ణయించినట్లు Bill లో కనపడుతుంది. అయితే దానిప్రక్కనే మళ్లీ section 3-(2)లో "The cultivating tenant shall bear all the cultivation expenses inclusive of the cost of seed, ploughing, manuring, harvesting and thrashing," అని వున్నది కాబట్టి 50 per cent నిర్ణయం చేసినా రైతు expenses అంతాకూడా భరించుకుని 50per cent భూభాగమందుకు చెల్లించడం చాలా కష్టంగా వుంటుంది. కాబట్టి 50 per cent నిర్ణయంచేస్తే expenses అన్నీకూడా owner of the land భరించేటట్లుగా చేయండి. లేకపోతే యిదివరకే చెప్పబడినట్లుగా హైదరాబాదులో వున్నట్లు $\frac{1}{4}$ of the produce must go to the owner అనే పద్ధతిలో ఆలోచించాలని కోరుతున్నాను. అదియును కానపుడు at least 60 per cent of the produce must go to the tenant అనిఅయినా ఆలోచిస్తే రైతులు కొంతవరకు సంతృప్తి పడతారు. కౌలుదారులకు కొంతవరకైనా మేలు చేసినట్టుగా వుంటుంది. ఇక మినహాయింపుల విషయంలో, పేదరైతులు, widows చాలా పేదవారుగా వుంటారు. కాబట్టివాళ్లవిషయమై 5 ఎకరాలు మినహాయించాలి. వ్యవసాయ రంగములో మనధోరణి మారాలి. ప్రభుత్వం mind స్పష్టంగా ప్రజలు అర్థం చేసుకోగలిగారు. కాశ్వేరరావుగారు చెప్పినట్లు reactionary ధోరణిలో కనపడుతున్నది గాని సోషలిస్టు సామాజిక వ్యవస్థ ధోరణి కనుగుణ్యంగా కనపడడంలేదు. కాబట్టి Select Committe వారు జాగ్రత్తగా ఆలోచించాలి. ప్రజలు పైన వున్నారు Protection of Tenants Act విషయమై చాలా జాగ్రత్తగా ఆలోచిస్తున్నారు. కౌలుదారుకు భూమిహక్కును కల్గించేటట్లు Select Committe వారు ఉచితమైన మార్పులుచేసి socialist సామాజిక వ్యవస్థకు కృషిచేయాలని కోరుతూ విరమించు కుంటున్నాను.

(At this stage Mr. Speaker resumed the chair)

SRI S. RANGANATHA MUDALIAR :—Mr. Speaker, Sir, this Bill, being in a sense a measure of emergency, is intended to replace

the Ordinance of 1956. It is requested by the special select committee to meet as often as possible and as quickly as possible before the 22nd instant and to place the report for consideration by this House. Before offering my suggestions for modifying or altering or otherwise improving certain terms and certain provisions of the Bill I would commend to the House certain laudable features of the Bill. The intention expressed in the Bill to exclude mere intermediaries parading as tillers is laudable. Secondly the Bill has adopted the principle, which is considered to be correct universally as the basis of fixing the fair rent, the principle being the share of gross produce in preference to other principles. Thirdly. in the fixing of what is called 'maximum rent', I would suggest to the Hon. Minister that the expression 'maximum rent', is not happy, and so in the place of the words 'maximum rent' the words 'fair rent' may be substituted. The term 'maximum rent' is not a happy expression, So I suggest the words 'fair rent' may be substituted. In this connection it is laudable that the interests of the landlords as well as those of the tenants are taken into consideration.

As Regards the modifications I would suggest, in the first place, I have to state that it is not known why the agriculture year should be meant to commence from the first day of June. I would suggest that the agriculture year within the meaning of this Bill should coincide with the Fasli year to avoid confusion in the preparation of accounts. So I would commend to the consideration of the Hon. Minister that the agriculture year may be so amended as to mean the Fasli year commencing from the first day of July every year. With regard to fair rent my suggestions are as follows. In the case of first class irrigation sources the rate of rent payable by the tenant shall be 45 percent of the gross produce for first class lands, whereas the Bill provides for such lands 50 per cent of the gross produce. Because 45 percent of the gross produce will be a reasonable share to the tenant; to give fifty per cent will be too much from the point of view of the landlord. This will not affect the interest of the tenant in as much as the tenant is entitled to take straw in its entirety. In the case of first class sources of irrigation there is the security and certainty of at least one crop, if not two crops, being harvested and the labour of the tenant may not be much. So I think instead of fifty per cent of the gross produce, 45 percent will be the reasonable share that should be given to the tenant, the remaining 55 percent to go to the landholder. In the case of wet lands coming under the category of (1) (b) of clause 3, fifty percent of the gross produce which is the present prevailing rate in many of the districts in this State may be adopted. That is, fifty per cent instead of forty-five percent proposed in the Bill. In the case of ordinary dry lands and other lands fifty percent of gross produce will be adequate because in

these cases the cost of cultivation is not high. In the case of wet lands coming under sub-clause (c), $28\frac{1}{3}$ percent is too low from the point of view of the landholder. It would lead to the landlord terminating the tanancy and taking up land under his direct cultivation with hired labour. So $33\frac{1}{3}$ percent of the gross produce will be a reasonable rent. The extra labour of the tenant justifies the increased share to him. So $33\frac{1}{3}$ percent will be a fair rent to the landlord and the remaining may go to the tenant. Sub-clause (2) of clause 3 seeks to encourage cultivation of commercial crops and 45 percent of the gross produce is considered reasonable. But these considerations do not apply to the cultivation of sugarcane and plantains, because the stock is not adequate to meet the large and growing demand of the people. Further they require a heavy initial expenditure and considerable labour throughout. So in the case of sugarcane and plantain 45 percent of the gross produce is reasonable. But such considerations do not apply to other commercial crops, like chillies, cotton, groundnut and onions. In these cases labour is not very great, and so fifty percent would be reasonable in these cases.

Then there are certain other things which I wish to bring to the notice of this House and through this House to the Select Committee. Take the case of the definition of 'plantation crop' It now includes only tea, coffee and rubber and such other crop as may be notified by the Government. I would suggest the inclusion of orchards also to come within the meaning of plantation crop. Then coming to clause 4, i.e. agreement regarding form of tenancy etc., it is said in the clause that every landlord and his cultivating tenant shall come to an agreement in regard to the form of tenancy and in particular whether the rent shall be paid in the form of a share in the produce etc. I ask if it would not be safe to insist on a written agreement in all these cases. So it must be made clear that an agreement in writing is required. So the words 'in writing' should be added in the clause. Then I would suggest that sub-clause (b) of clause 6 may be omitted. For once the parties, that is, the tenant as well as landlord agree under clause 3 there is no need for them to go to the Tahsildar or any other officer. In the case of agreed rent under clause 5 the same is the case. So sub-clause (b) of clause 6 may be safely omitted.

THE HON. Dr. B. GOPALA REDDI :— Suppose it happens to be sixty percent of the gross produce, what happens ?

SRI S. RANGANATHA MUDALIAR :— The fair rent, if it is fixed once for all, whether as fifty percent or forty percent or $28\frac{1}{3}$ percent, there is an end of the matter.

THE HON. Dr. B. GOPALA REDDI :— Suppose it is fixed in terms of bags ; ten bags or twelve bags or fourteen bags and things like that, what happens ?

SRI S. RAGANATHA MUDALIAR :— If it happens to be more than fifty percent he will go to the court.

THE HON. Dr. B. GOPALA REDDI :— If it is converted in terms of bags or in terms of cash, what happens ?

SRI S. RANGANATHA MUDALIAR :— Reckoned in terms of gross produce, if it comes to fifty per cent or less he will not go to court. He will take only at the rate of 50 percent or 45 percent or 28$\frac{1}{3}$ per-cent.

SHE HON. Dr. B. GOPALA REDDI :— Suppose he takes at the rate of 30 percent instead of fifty percent ?

SRI S. RANGANATHA MUDALIAR :— What will be the rate of gross produce ?

THE HON. Dr. B. GOPALA REDDI :— Fifty percent.

SRI S. RANGANATHA MUDALIAR :— What is the rate fixed under clause 3 as fair rent ?

Mr. SPEAKER :— It will come under one of those clauses (a) or (b) or (c) or (d) according to the nature of the land.

THE HON. SRI K. CHANDRAMOULI :— The most important point here is this. First we give freedom both to the tenant and the landlord to come to mutual agreement. It is not a fixed rent we have shown. It is only the maximum rent we have shown. It should not exceed fifty percent or forty-five percent as the case may be. If the agreement is amicable, it is all right ; we need not interfere. But afterwards also, there is a clause which says: if they disagree, either party may go and seek redress. But in any case, it should not exceed fifty percent ; it may be less.

SRI S. RANGANATHA MUDALIAR :— Now I understand why the word 'maximum' is put. But instead of giving room for dispute can we not once for all fix that the rent shall be fifty percent, forty-five percent, forty percent, and so on.

Mr. SPEAKER :— That is done under clause 3. But where an innocent tenant contracts to pay more, that contract cannot be enforced. They can resort to the officer to fix the rent.

20th August 1956]

SRI S. RANGANATHA MUDALIAR :— My doubt is this. Clause 3 fixes a maximum rent. What the Hon. Minister says is that it should not exceed 50 per cent or 45 per cent as the case may be. My suggestion is, 'why not you fix the rent once for all at 50 per cent, 45 percent and $28\frac{1}{3}$ percent?

Mr. SPEAKER :— It is done under clause 3.

THE HON. SRI K. CHANDRAMOULI :— Mr. Ranganatha Mudaliar's doubt is, just like in Madras State why not we also fix the rent once for all, and then there will be no alteration on either party. But that leads to several complications and difficulties to the tenant mostly and not to the landlord. That is why we wanted to give more freedom by showing the maximum. Even there it should not exceed the maximum; but it may be less. If you agree to less and less, it will be advantageous to the tenant and not to the landlord. And then, 'fixing' means a very difficult thing. As the nature of the land varies, fertility. varies, facilities vary; so many complications will set in and this will lead to troubles and struggles, and there will be no end to these troubles.

SRI S. RANGANATHA MUDALIAR :—Fixing the rent on gross produce does not matter whatever be the fertility or otherwise of land. For, supposing for a fertile land I fix a rent of only two putties, the landlord will get rent only at this proportion.

Then there is another thing I want to mention. From what the Hon. Minister says, I see, there is too much of discrimination in favour of the tenant. Why should there be a crusade against landlords? There are poor landlords also. Their case also should be taken into consideration. There must be some certainty; there must be some certainty and security. When you are not fixing the rent, what will happen is, every time the tenant or the landlord sees the Tahsildar, he will run to him to have the rent fixed. There will be ever so many disputes, and so I think in the interest of the landlord as well as of the tenant fixity of fair rent may be considered. There need not be too much of discrimination in favour of the tenant. The tenant, of course, is entitled to consideration, but the poor landlord also is entitled to consideration.

Coming to clause 10, with regard to the lease entered into by the landlord and tenant, it is said that the period of lease should be for six years. Now the question of stamp duty and registration charges has to be taken into consideration. Are you going to exempt these leases from stamp duty and registration. If the lease is for six years and if the agreement is to be in writing, are you going to insist the lease

deeds to be written on stamp paper and registered. If that is so, you are taking away with your left hand what you have given by your right hand to the tenant. So I would suggest that as in the case of agreements entered into under the Co-operative Act which are exempt from stamp duty and registration, these leases should also be exempted.

Mr. SPEAKER :—Agricultural leases for five years and less if the total rent reserved is less than Rs. 100/- are exempt.

SRI S. RANGANATHA MUDALIAR :—If it is six years ?

Mr. SPEAKER :— It may be more than Rs. 100. Government may think of it later on. So far as this Bill is concerned we need not bother about stamp duty.

SRI S. RANGANATHA MUDALIAR :— All right. Then I come to clause 12. The word 'lineal' in lineal heirs may be omitted. In the case of landlord you have defined what 'landlord' means. You have said that "a landlord means the owner of a holding......and includes the heirs, assignees, legal representatives of such owner or person deriving rights through him." But in this clause you are putting an additional term 'lineal heirs' meaning direct descendants. Suppose one is without direct descendants and he adopts; or some other heirs come in. Why should those people be excluded ? So I would suggest to the Minister that the word 'lineal' may be dropped, and the clause may be allowed to read thus :

> 'If a cultivating tenant dies, his widow and his heirs shall have the option to continue' etc.

I think the word 'lineal' is unnecessary.

Mr. SPEAKER :— It is put in perhaps to keep away all distant heirs.

SRI S. RANGANATHA MUDALIAR :—Then with regard to the right of resumption by landlords, nowhere has any explicit provision been made that the landlord has got the right to resume his land after the termination of his tenancy. Does the tenancy automatically expire? Does landlord become entitled to enter on his land ; or is he given any protection ? Supposing a tenant refuses to vacate and hand over possession to the landlord, is the landlord obliged to go to a court of law ? I would suggest that a clear provision may be made that on the termination of the tenancy the landlord can enter upon his land. No doubt there is provision made for the termination of the tenancy during six years for several reasons. I have no quarrel with them. But after the termination of the sixth year, if a tenant holds out what is the remedy under the Act ? Nowhere it is stated in the Bill that on the termi-

nation of the tenancy the landlord can enter upon his land. So my suggestion is commendable and worth consideration.

Then, Sir, some exemption may be made under the Bill. Small landlords may be exempt from the Bill. At least a minimum holding of five acres may be exempt from the Bill. There are tenants who are more well-to-do than some of the landlords. So such landlords owning five acres and less or ten acres and less may be exempt from this Bill.

THE HON. Dr. B. GOPALA REDDI :—Is it for personal cultivation or otherwise?

SRI S. RANGANATHA MUDALIAR :—Personal cultivation. So some exemption is necessary, at least for five to ten acres of land.

Lastly, Sir, with regard to exemption.

Mr. SPEAKER :—Resumption for personal cultivation?

SRI S. RANGANATHA MUDALIAR :—Exemption, Sir, not resumption. Small landholders owning five to ten acres may be exempt from the operation of this Bill.

THE HON. Dr. B. GOPALA REDDI :—That means that those landlords can give their lands on rent for 70 per cent and 80 per cent of gross profit.

SRI S. RANGANATHA MUDALIAR :—No, they will cultivate their lands themselves.

THE HON. Dr. B. GOPALA REDDI :—You are talking of resumption.

Mr. SPEAKER :—That is what he means.

SRI S. RANGANATHA MUDALIAR :—I say 'exemption'. They should be completely exempted from the operation of this Bill. Supposing I own two or three acres?

THE HON. Dr. B. GOPALA REDDI :—A landlord owning five acres or less may lease out his land for 70 per cent or 80 per cent gross profit rent.

SRI S. RANGANATHA MUDALIAR :—That may not arise.

THE HON. Dr. B. GOPALA REDDI :—No, no, it arises.

Mr. SPEAKER :—What he means is, that this enactment shall not apply to people who own five acres and less.

[20th August 1956

SRI S. RANGANATHA MUDALIAR :—Yes, five acres and less; and you may add a qualification, if necessary 'provided they cultivate it themselves'.

THE HON. Dr. B. GOPALA REDDI :—Oh, for personal cultivation.

SRI S. RANGANATHA MUDALIAR :—Yes, for personal cultivation.

THE HON. SRI K. CHANDRAMOULI :—Now in the Ordinance we have put in three years. At the end of three years the landlord can cultivate his land himself. Nobody can prevent him from doing it. Similarly after six years, the lease period under the Bill, the landlord can cultivate his land himself. The only thing is, that once the land is given on lease, he should not say, after one or two years, 'I am cancelling the lease'. Then if Mr. Mudaliar's suggestion to exempt holdings of five acres and less, is to be accepted, there will arise the difficulty, as was said by the Chief Minister, that the landlords will give lands on rent for seventy percent and eighty percent of gross produce.

SRI S. RANGANATHA MUDALIAR :— Such a contingency may not arise. Then, as regards the powers given to the Tahsildar and Deputy Tahsildar, I would suggest that instead of Tahsildar and Deputy Tahsildar, the Revenue Divisional Officer and the Collector may be considered. The Revenue Divisional Officer is the officer to inquire subject to the final decision of the Collector, because that will help expeditious disposal of these matters. These are my suggestions and they may be considered.

Mr. SPEAKER :—There are some other Members who wish to take part in the debate. They will do so after the Bill comes from the Select Committee.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా! ఇక్కడ చాలా విషయాలను గురించి గౌ॥ సభ్యులు మాట్లాడినారు. నేను వాటిని గురించి కాకుండా ఒక్క point మీద rates విషయంలో మాట్లాడదలచుకొన్నాను. ఈ బిల్లులో కొన్ని తరహాల భూములుగా నిర్ణయించి అందులో మొదటి తరహా భూమికి 50-50 రేటు అని ప్రభుత్వం దీనిని ప్రతి పాదించింది. దీనికిముందు అసలు తహసీలు దారుగారు fair rent ను నిర్ణయించేటప్పుడు తాసీలుదారుగారు కొన్నిటిని దృష్టిలో ఉంచుకోవాలని చెప్పారు. "The Rental value of the lands used for similar purpose in the locality, the profits of Agriculture on

similar lands the prices of crops and commodities, theagricultural labour prevailing in the localities, grades of wages prevaling in the localities." ఇటువంటివి అన్నిటినీకూడా తీసుకోమన్నారు. ఈ 50 : 50 అని నిర్ణయించినపుడు పైన సూచించిన వీటన్నిటినీ దృష్టిలో వుంచుకొని నిర్ణయించారా ? లేక వీటికి సంబంధం లేకుండా అతీతంగానేమైనా ఈ రేటును నిర్ణయించారా ? అని మొట్ట మొదట నేను సందేహించవలసిన అవసరం వచ్చినది. 50-50 అని నిర్ణయించా రంటే ఈ నాడు కృష్ణాజిల్లా ప్రాంతాలను చూస్తే ఇది చాలా ఆశ్చర్యముగానే కనబడుతుంది. ఎందువల్లనంటే, అచ్చట catch crops విషయం, రెండవ పంట విష యం కూడా ఉన్నది. అక్కడ మినుము, పెసర పడించటం జరుగుతూ ఉంది. సగటున చూచుకొన్నప్పుడు ఎకరానికి, కనీసం రెండు బస్తాలైనా సరే మినుములు పండుతాయి. ఆ మినుముల ఖరీదు ఈ నాటి ధరల ప్రకారం రెండు బస్తాలకూ 120 రూపాయలు కౌలుదారుకే మిగులు తుంది. అది పోను ధాన్యంతో ఒక బస్తా, గడ్డి అవి అంతా ఉంటూ ఉండేవి. వాటన్నిటితో ఈ నాడు 50 వంతులు భాగం పెట్టాలనేది ఈ బిల్లులో నిర్దేశించబడడం జరిగింది. కాగా అలాంటప్పుడు కౌలుదారుకు కొత్తగా మనం ఈ బిల్లు రూపంలో ఇచ్చేటటువంటి రక్షణ ఏమిటి ? అని నా కీ నాడు సందేహం కలుగుతూ ఉంది. మొదట పంట తీసుకొంటే బస్తా 1కి ధరలు రూ. 15 నుంచి రూ. 18, వరకు ఉన్నాయి. ఈ నాడు 16 బస్తాలలో 8 బస్తాలను ఇవ్వాలని అంటున్నాము. 20 బస్తాలు పండితే సుమారు 10 బస్తాలు అతనికి వస్తాయి. 10×20 చొ॥ రెండువందల రూపాయలు అతనికి మిగులుతున్నాయి. కానీ మినుముల ద్వారా అతను ఎంతో పోగొట్టు కొంటున్నాడు. కనీసం ఈ నాటి లెక్కల ప్రకారం ధాన్యం పండే పొలాల్లో మూడు బస్తాలకు తక్కువ లేకుండా మినుములు పండుతాయి. మూడు అరవైలు 180 రూపాయలు అతనికి వస్తున్నవి అటువంటప్పుడు ఈ నాడు అతనికి ఈ Act ద్వారా మనం ఇప్పించేది చాల తక్కువ అని, లెక్కల ప్రకారం చూస్తే కూడా 40 రూపాయలకన్న ఎక్కువ గిట్టదని నేను స్పష్టం గాచెబుతున్నాను.

వ్యవసాయ సంస్థలకు కౌలుదారుల రక్షణ అత్యవసరమని భావించికూడా ఈ బిల్లులో అదనంగా 30 రూ. లు మాత్రమే కౌలుదారుకు యిస్తామనడం న్యాయంకాదు. ఇది కౌలుదారీ రక్షణబిల్లు కానేకాదని నేను మనవిచేస్తున్నాను.

Catch crop లో భాగంపెట్టినా మన్నారు. కృష్ణాజిల్లాలోని కైకలూరు తాలూకాలోను, బందరు తాలూకాలోనూ రెండవ పంట వుంది. అవి చాలా తక్కువ పంట పండుతాయి. వాటికి ఖర్చు లెక్కువ పెట్టాలి. దీంట్లోకూడా

50 : 50 అంటే కౌలుదారుకు ఏమీ మిగలకపోగా ఇంట్లోంచి తీసుకువచ్చి ఖర్చుపెట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రెండవ పంటలో 50 : 50 అనడం అర్థ రహితం. ప్రభుత్వం నియమించిన ఉద్యోగస్థులు చేసిన సూచనలనే ప్రభుత్వం అమలుచేయుటలేదని చెప్పవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. బిల్లులో సూచించిన ప్రకారం ఒక్కొక్క కౌలుదారు 160 రు॥ల వరకు ఖర్చుచేయవలసివుంటుంది. 160 రు॥లు ఖర్చుపెడితే ఇప్పటి లెక్కల ప్రకారం 400 రు॥ల ఆదాయం వస్తుంది. దానిలో 160 రు॥లు ఖర్చులు, శిస్తులు పోను మిగిలినది చెరిసగం అయినా వుండాలి. అందుచేత దీనిని 40 : 60 అనితీసుకోవాలని కోరుతున్నాను.

Commercial crops లో 45 : 55 అని పెట్టారు. ఇది చాలా ఆశ్చర్యంగా వుంది. ఏ పద్ధతిలో నిర్ణయించారో అర్థంకాకుండా వుంది. కృష్ణాజిల్లాలో 45 : 55 అంటే అందరూకూడా ఆక్షేపిస్తారు. ఎక్కడ చూచినప్పటికీ చెరిసగం అని వుంది. 45 : 55 అనేది చాలా తక్కువ. దీంట్లో రెండవ పంట పండితే అది రైతు అనుభవిస్తున్నాడు. గడ్డికూడా రైతు అనుభవిస్తున్నాడు. ఈనాడు అదంతా పోయి ఇంతవరకు ఈనాముగా వున్నదానిని ఇంకొక విధంగా ముద్రవేసి 45 ; 55 అని అమలు జరుపుతున్నట్లుగా వున్నది.

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇప్పుడు 50 : 50 వుంది.

SRI V. VISWESWARA RAO :— కొన్నిచోట్ల ఇంకా తక్కువకూడా వుంది. 6 : 4 ఉన్నట్టి ప్రాంతాలుకూడా కొన్ని వున్నాయి. అటువంటప్పుడు చెరువుక్రింద మాగాణి భూమికి 45 : 55 అని నిర్ణయించడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :—'Not exceeding 45%' అంటే — 'It can be 35% or it can be 40% or it can be 25%.'

SRI PILLALAMARRI VENKATESWARLU :—'Not exceeding' అంటే maximum, minimum కూడా అంతే అయివుంటుంది. అంతకన్న తక్కువకు యిచ్చేవారెవ్వరూ వుండరు.

SRI V. VISWESWARA RAO :—Not exceeding అన్నప్పుడు అదే నిర్ణయించుకోడం జరుగుతుంది కాని తగ్గించడం జరుగదు.

Commercial crops విషయంలో 45 : 55 అని నిర్ణయించారు. చాలా ఆశ్చర్యంగా వుంది. చెరుకు రైతుల విషయం తీసుకుంటే ప్రభుత్వంవారి లెక్కల ప్రకారం ఆ రైతుకు 1040 రు॥లు ఆదాయం వస్తుంది. 45 : 55 ప్రకారం

కౌలుదారుకు 600 రు॥లు వస్తుంది. మిగిలిన 400 రు॥లు భూస్వామికి వస్తాయి. ఏ విధంగా చూచినప్పటికిన్నీ కౌలుదారుకు వచ్చిన 600 రు॥లు అతని కయిన ఖర్చులకే సరిపోతాయి. ఇంతకూ కౌలుదారుకు ఏమీ లాభం వుండదు. ఈనాడు కృష్ణాజిల్లాలోని ఎక్కువ ప్రాంతాలలో భూస్వామికి 1 వంతు, కౌలుదారుకు 2 వంతులు ప్రకారం జరుగుతోంది. 30 టన్నులు పండినట్లయితే 10 టన్నులు 20 టన్నులు అన్నవిధంగా జరుగుతోంది. అటువంటి సంస్థలలో 45 : 55 అని నిర్ణయించి చెరకు రైతులను అంగీకరించమనడంలో అర్థంలేదు. చాలా ఆశ్చర్యంగా వుంది. (Interruption) ఉయ్యూరు దగ్గర 13 టన్నులు యిస్తుంటే కనుమూరు దగ్గర 9½ టన్నులే యిస్తున్నారు. ఉయ్యూరు దగ్గరఖర్చులు తక్కువ, అది ఆచరణలోకి తీసుకోకూడదు. ఏదో ఒక case తీసుకొని దాని ప్రకారం మొత్తమంతా అమలు చేస్తే న్యాయంగా వుండదు. Average rate తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

వేరుశెనగకు ఎంత ఖర్చు అవుతుంది? విత్తనాలకు ఎంత ఖర్చు అవుతుంది? మొత్తం ఫలితాన్ని పొందేటప్పటికి ఎంత ఖర్చు అవుతుంది? ఎంత మిగులుతుంది? అని లెక్కల ప్రకారం చూస్తే ఎక్కడా కూడా 45 : 55 అనేది అమలులోకి రాదు. ఇటువంటివన్నీ తీసుకు వచ్చి ఈ బిల్లులో పెడితే ఇది కౌలుదారుల రక్షణ చట్టం మాత్రం కాదు. ఇదివరకు ఒక విధంగా పీడించుకు తింటున్నారు దాని రూపం మార్చి ఇంకొక విధంగా ముద్రవేసి పీడిస్తున్నారు. అందువల్ల దానిని Select Committee లో ఆలోచించి ఈ rates ను తగ్గించాలని కోరుతున్నాను.

వర్జీనియా పుగాకు విషయంలో అంతా తల్లక్రిందులుగా జరుగుతోందని చెప్పవలసి వస్తోంది. 4, 5 ఎకరాలలోపు భూమిగల చిన్న రైతుల దగ్గరనుండి 10, 20, 30 ఎకరాలుగల భూస్వాములు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేయడం జరుగుతోంది. ఈ పొగాకు వేయడంలో చాలా ఖర్చు అవుతుంది. ఈ నాటి లెక్కల ప్రకారం ఆదాయం బాగానే వస్తోంది. విడుదల సౌకర్యాలు, లేక పోవడంవల్ల కొన్ని సందర్భాలలో నష్టం వస్తోంది. ఇప్పుడు చిన్న రైతుల నుండి పెద్ద భూస్వాములు కౌలుకు తీసుకుంటున్నారు. కాబట్టి ఆ భూమిని మళ్ళీ చిన్న రైతులు తీసుకొని సాగు చేసుకోడానికి అవకాశం కల్పించవలసిన అవసరం వుంది. కృష్ణా జిల్లాలో 70 ఎకరాల భూమిగలవారు చిన్న చిన్న రైతులదగ్గర 100 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని "ఇది నాకు permanent గా వుంటుంది; 4, 5 సం॥ల వరకు పొగాకు వేసుకొందుకు హక్కు వుంది" అని సంతోషిస్తున్న వారున్నారు. ఇట్టి పరిస్థితులలో చిన్న రైతులకు తిరిగి తమ భూములను తీసుకొనే

Sri V. Visweswara Rao] [20th August 1956

అవకాశం కల్గ చేయాలని కోరుతున్నాను. అట్లాంటి అవకాశామున్నప్పుడే ఆ ప్రాంతంలోని రైతులకు మనం రక్షణ చేయకల్గుతాము.

ఇందాక శ్రీ యల్లమందారెడ్డిగారు మాట్లాడుతూ శాశ్వత కౌలుదారులు ఒక agreement కు వచ్చినవారున్నారన్నారు. అటువంటి ఘట్టాలు కనిగిరి తాలూకాలోనూ, నెల్లూరు జిల్లాలోనూ వున్నాయి. అట్టివారికి యిది effect కాకూడదు. అట్టి భూములనుండి ఏదో విధంగా కౌలుదారును తొలగించి, భూస్వామి ఆక్రమించకుండా చేయాలి. భూస్వాములు శాశ్వతంగా కౌలు కిచ్చెయ్యాలి అనే రూపంలో ఈ బిల్లు వుండకూడదు. భూస్వాములు వారి భూమినంతా కూడా శాశ్వతపు కౌళ్లకు యిచ్చెయ్యాలనీ, వారి ఆస్తులను కౌలుదారులు లాక్కోవాలనే వుద్దేశ్యం న్యాయం కాదని నేను మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI K. SUBBA RAO :— అధ్యక్షా, Select Committee లో విచక్షణా జ్ఞానం కలవారు చాలమంది ఉన్నారు. వారందరూ ఆలోచిస్తారనే అనుకొంటాను. మా ప్రాంతంలోని 1, 2 పరిస్థితులను సెలెక్టు కమిటీ వారికి, సభవారికి చెప్పదలచుకొన్నాను. "grown on lands under the Government irrigation sources classified in the revenue accounts as first class is 50%" అన్నారు. ఇప్పుడు జరుగుతోందే అది. కాని "grown on lands under the Government irrigation sources is 40% on the gross produce" అన్నారు. మా ప్రాంతంలో భూఖామందులు కొంతమంది ఉన్నారు. 5 ఎకరాలు 10 ఎకరాలు 15 ఎకరాల కన్నా జాస్తీగా ఉన్నవాళ్లు లేనేలేరు. ఎక్కడో అపురూపంగా నూటికి ఒకరు ఉంటే ఉంటారు. వీళ్లు చెరువులక్రింద సాగుచేస్తున్నారు. ఎప్పుడో కాని చెరువులకు నీళ్లు రావు. ప్రపంచమంతా అతివృష్టిగా ఉన్నప్పుడు మా చెరువులకు నీళ్లు వచ్చే పరిస్థితులు కలుగుతూ ఉంటాయి. అందువలన అక్కడి భూఖామందులు కొంతమంది 5 వేలు, 6 వేలు ఖర్చుపెట్టి బావులు త్రవ్వించారు. Electricity ఇస్తాము. ఎక్కువ పంట పండించవచ్చునని 3 వేల రూపాయలు ఖర్చుపెట్టి Electric pumps వేసినారు. 5 వేలు 6 వేలు ఖర్చుపెట్టి బావులు త్రవ్వించి, 3 వేల రూపాయలు ఖర్చుపెట్టి electric pump వేసి వ్యవసాయం చేసేటప్పుడు ఏదో అనాదిగా వస్తున్నాడు కదా అని అతనికే ఆ పంట చేసేదానికి ఇస్తే 55 : 45 ఇవ్వాలని చెప్పడం చాలా అన్యాయం. ఒక్కొక్క electric pump ను తెచ్చుకోవడానికి గాను 7 పండ్ల వాయిదాలతో సంవత్సరానికి 280 రూ॥లు చొ॥ కట్టేటట్లుగా Government దగ్గర అప్పుతెచ్చారు. విద్యచ్ఛక్తి వచ్చింది గదా! ఎక్కువ ఆహారము సంపాదించుకోవచ్చుననే ఉద్దేశ్యంతో ఈపనులు చేసిన పరిస్థితిలో 55 : 45 అనేది చాల

కష్టంగా ఉంటుంది. అటువంటప్పుడు బావులకొరకు అయిన ఖర్చులో ఎవరెవరు ఎంత చెల్లించవలసినది కమిటీవారే నిర్ధారణచేసి ఈ బావులకైన ఖర్చు, పంపుల ఖర్చు electricity ఖర్చులు వాళ్లే ఇచ్చుకొనేటటువంటి condition మీద 55 : 45 ఇస్తామంటే ఒప్పుకోవచ్చు. కాని అట్లాకాకుండా ఏదో చట్టం ఉన్నదిగదా, అన్ని ఖర్చులు మీరే పెట్టుకోండి, మేమేదో 45% మాత్రం ఇస్తామనే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి ఇటువంటి సందేహాలకు ఆస్పదంకాకుండా చట్టం సవరించాలని కోరుతున్నాను. రాయలసీమ ప్రాంతంలో నీరు కరువుగా ఉండి, ఎట్లాగో భూగర్భంలో నుంచి 100 అడుగులు పైకి తీసుకుని వ్యవసాయం చేసేటటువంటి పరిస్థితులలో భూఖామందులు పెట్టిన మూలధనానికి సరైనటువంటి ప్రతిఫలం కలిగే పరిస్థితి ఏర్పాటుచేస్తారని నేను ఆశిస్తున్నాను.

SRI B. V. SIVAYYA :— సెలక్టు కమిటీ ముందు మేము చెప్పదలచుకొన్న కొన్ని ముఖ్యమైన అంశాలన్నిటినీ సాక్ష్యరూపంలో వెలిబుచ్చడానికి అవకాశం ఉంటుందో లేదో సెలవిస్తారా ?

Mr. SPEAKER :— The Select Committee has got the right to record evidence. Besides you may take part in the debate on the report of the Select Committee.

SRI N. SRINIVASA RAO :— ఈ బిల్లులో ఏ ఏ రకాల భూములకు ఎంతెంత భాగం చెల్లించాలో నిర్ణయింపబడి ఉన్నది. Gross produce అనేది ఏ విధంగా నిర్ణయించాలో clear గా ఉన్నట్లు కనబడదు. కాబట్టి దానికి మంత్రిగారి సమాధానం ఏమిటో సెలవిస్తారా ?

Mr. SPEAKER :— 6 వ clause లో ఉన్నది.

SRI P. SREERAMULU :— అసలు ఇట్లాంటి బిల్లుల మీద మాట్లాడడానికి ప్రతి పక్ష సభ్యులకే ఎక్కువ అవకాశం రావడంవల్ల ప్రభుత్వ పక్ష సభ్యులలో ఒక విధమైనటువంటి దురభిప్రాయం ఏర్పడింది. ఇలాంటి బిల్లులకు కేవలం వారే అనుకూలురు. ప్రతి పక్ష సభ్యులు వ్యతిరేకులు అనే అభిప్రాయం పోగొట్టడానికైనా మేమిచ్చినటువంటి పేర్లలో 100 కి 70 మందినయినా ఇక నుంచి పిలుస్తారని నేను ఆశిస్తున్నాను.

Mr. SPEAKER :— ఎక్కువమందినే పిలిచానండి. ఇంక ముగ్గురే ఉండిపోయారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— కౌలు కాలపరిమితి నిర్ణయిస్తున్నారు, కాని rates విషయంలో dispute వచ్చేటట్లయితే ఏమిచేయ

దలచుకున్నారు? ఇప్పుడు రైతులకిచ్చే rate చాల తక్కువగా ఉన్నది. కనుక increase చేయడానికి rules ను apply చేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— Decrease చెయ్యడానికి కూడా apply చేయవచ్చు.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఎవరైనా increase చేస్తారేగాని ఎవరూ dicrease చెయ్యరు.

Mr. SPEAKER :— It can never be to the detriment of the tenant.

THE HON. Dr. B. GOPALA REDDI :— ⅓ శిస్తుకు శాశ్వతంగా ఇచ్చారనుకోండి. అప్పుడు మళ్లీ ⅓ అనేదే ⅓ అవుతుందా అని వారు అడిగారు. అలా కాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— "Clause 6 : లో ఇలావుంది. "Notwithstanding any agreement between the landlord and the cultivating tenant for the payment of an agreed rent, either party may apply to the Tahsildar for the fixation of fair rent for the holding. Such application shall be made............"

ఇప్పుడు శాశ్వత కౌలుకు తీసుకొనేదానిలో rent కూడా fix చేసి ఉన్నారు. అది ఇంకా పెరగవచ్చు. అప్పుడు ⅓ కావచ్చు, 10 రూపాయలు కావచ్చు, 3 రూపాయలు చేసినవి కూడా ఉన్నాయి.

SRI G. YELLAMANDA REDDI :—నెల్లూరు జిల్లాలో మెట్ట తాలూకాలలోని భూములను వారు సాగుచేయలేక శాశ్వత కౌలుకు రైతులకు ఇచ్చేవారు. శాశ్వత కౌలుకు ఇచ్చేటపుడు 10 రూ॥లు, 5, 6 రూపాయలని fix చేసుకొన్నారు. శాశ్వత కౌలుకు ఇచ్చారు కాబట్టి దాన విక్రయాలకు కూడా వ్రాసి ఇచ్చారన్నమాట. అక్కడ బావులు త్రవ్వించి తోట భూములుగాను, మాగాణి భూములుగాను డబ్బు ఖర్చుపెట్టి రైతు చేసుకొన్నాడు.

Mr. SPEAKER :— There are two points. If there is already a permanent lease, is it going to be terminated at the end of six years? And, supposing the rent agreed upon between the parties is less than what is fixed by the Act, will it be enhanced?

THE HON. SRI K. CHANDRAMOULI :— ఇప్పుడు Select Committee కి వెళ్ళేటటువంటి ఈ కౌలుదార్ల బిల్లునుగురించి చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. దాంట్లో వారికి వున్నటువంటి

సందేహాలన్నీకూడా ప్రకటన చేశారు. చాలా సంతోషము. కాని ఈ బిల్లు తీసుకురావడంలో ప్రధానమైనటువంటి ఉద్దేశాలు, దీంట్లో ఉన్నటు వంటి ప్రధాన విషయాలు, వీటిమీద మనము చర్చ చేసి ఏదైనా ఒక సమగ్రమైనటువంటి వ్యవహారానికి వస్తే, తక్కిన విషయాలను గురించి అంతగా మనము వెళ్ళనక్కరలేదు. ఈ విధంగా ఎందుకు మనం చేస్తున్నా మంటే, యల్లమందారెడ్డి, సుబ్బారావుగారు, వీరందరూ మొదటిలోనే ఏదో Planning Commission వారు అట్లు చెప్పారు, వీరు ఇట్లు చెప్పారు అని మాట్లాడారు. వారిని తృణీకరించాలని మా ఉద్దేశం కాదు. వారంతా పెద్దలు, అయితే ఆ పెద్దలుకూడా తమ అభిప్రాయాలను అప్పుడప్పుడు మార్చుకోవలసినటువంటి అవసరాలు కూడా వచ్చి వారు మార్చుకొని నటువంటి విషయాలు కూడ ఉన్నాయి. మనము ఒక expert committee ని వేసినప్పుడు, వారు అన్నివిధాలా విచారణ చేసినప్పుడు, వారి అభిప్రాయాలను, పరిస్థితులనుబట్టి కొంతమార్పు జరుగుతున్నప్పుడు, దీని విషయమై గౌరవసభ్యులు అంత సందేహించవలసిన అవసరం లేదేమో అనుకొంటాను. ఆ మార్పులలో ఒడుదుడుకులు ఉండవచ్చును, ఒక్కొక్కప్పుడు అవి న్యాయంగా ఉండవచ్చు, ఒక్కొక్కప్పుడు practical గా వుండవచ్చు. కాని సభ్యులు వారి దృక్పథం ప్రకారం చెప్పితే నాకేమీ అభ్యంతరం లేదు. ఎవరి దృక్పథం ప్రకారం వారు చెప్పుతారు. కాని ప్రభుత్వముమాత్రము ఒకే దృక్పథంతో చేయడానికి వీలు లేదు అనే విషయంమాత్రం తెలుసుకోవాలి. ప్రభుత్వము అన్ని దృక్పథాలు చూడాలి. అన్నిటిని చూచి సమగ్రంగా ఆలోచించి, వాటిలో వున్నటు వంటి మంచి చెడ్డలు చూచి వుభయులకూ శ్రేయస్కరంగా ఉండేటట్లు తీసుకురావలసి వుంటుంది. అంతేగాని, ఒకే దృక్పథముతో శాసనంచేయడం శాసనసభ సాంప్రదాయం కాదని, అది చాలా అన్యాయమైన విషయమని బహుశా ప్రపంచంలో ఏ ప్రభుత్వముకూడా ఇటువంటి విధానాన్ని అవలం బించదని నేను మనవిచేస్తున్నాను. ఇదే నేను మొట్టమొదట గౌరవనీయ సభ్యులకు మనవిచేయ దలచుకున్నది.

ఇప్పుడు ఈబిల్లులో ప్రధానమైనటువంటిది కౌలు రేటును fix చేయడం, దీంట్లో ప్రభుత్వముయొక్క ఉద్దేశాన్ని మనవిచేస్తాను. ఇప్పుడు మన దేశంలో భూములు వున్నాయి. అన్ని దేశాలలోకూడా భూములున్నాయి. అయితే, భూములలోను, భూసారము విషయములోను భేదాలున్నాయి. వసతులలో భేదాలున్నాయి. తరువాత ప్రాంతాలలో భేదాలున్నాయి. వీటన్నింటిని చూచి ఏదోఒకటి గట్టిగా పట్టుకొని ఇదే నిర్ణయము అనేటటు

Sri K. Chandramouli] [20th August 1956

వంటి పిడివాదానికి వచ్చినట్లయితే దాంట్లో అనేకమైన చిక్కులు రావడమే కాకుండా, చాలా తగాదాలకు, కోర్టు వ్యవహారాలకు దారి తీసి land lords కన్నా tenants ఎక్కువ బాధపడడానికి అవకాశాలు కలుగజేస్తాయేమో అనేటటువంటి సందేహము నాకు ఉన్నది. మన యెల్ల మందా రెడ్డిగారు ఎప్పుడు చెప్పినా ఇసుక ఎడారిని గురించి అక్కడ ఉన్న వ్యవహారాలగురించే చెప్పుతూవుంటారు. ఇక్కడ వున్నటువంటివ్యవహారాలు చెప్పరు. వారికి ఎంతసేపటికి ఆ యెడారులు లేకపోతే సౌరాష్ట్ర, మహారాష్ట్ర కన్పడుతాయిగాని ఇక్కడున్న గోదావరి మొదలగు జిల్లాలు వారికి కన్పడవు. అక్కడ ఎవరో fix చేసినారంటే, ఇక్కడ fix చేసినవారూ వున్నారు. వారికి U. P., C. P., Bombay ఇటువంటివి కనపడవని చెపుతున్నాను. అందువల్ల నేను మనవిచేసేది, అటు ఆ దృష్టితో, ఇటు ఈ దృష్టితో, అన్నీ చూడాలి. ఇక్కడకూడా చాలా భేదా లున్నాయి. Export విషయంలో గాని, నీటి వసతుల విషయంలో గాని భూసారం విషయంలోగాని, బాగా అన్ని సౌకర్యాలు ఉన్న ప్రాంతాలు వున్నాయి. ఎలాటి సౌకర్యాలు లేని ప్రాంతాలు వున్నాయి. కొన్ని నీటి వసతులు లేని ప్రాంతాలు వున్నాయి. కొన్నిచోట్ల marketing facilities లేకుండా వున్నాయి. మరికొన్నిచోట్ల భూములు సారవంతంగా లేకుండా వున్నాయి. ఈ విషయాలన్నింటినీ చూచి, రైతు, సేద్యంచేసే టటువంటి కౌలుదారు, వీరు వుభయులు ఒక ఒప్పందానికి వచ్చిన ట్లయి తే, సాధ్యమైనంతవరకు వారి agreement ను మనము గౌరవించు తాము అనేది ప్రధానమైనటువంటి కీలకము. ఈ బిల్లు కంతకు అది central point. తరువాత, ఆ agreement చేసుకొన్న తదుపరి కొంత కాలానికి ఒక సంవత్సరం వ్యవసాయం చేసినతరువాత కౌలుదారు feel కావచ్చు. నేను కొంచెం పొరపాటు పడ్డాను, నేను అనుకొన్నదానికన్నా తక్కువ అయిపోయింది, లేక అప్పుడు కొన్ని ప్రమాదమైనటువంటి కారణాలవల్ల ఆ విధంగా చేశాను, అనే విధంగా కౌలుదారు అనుకొన్నా, లేక వుభయ పార్టీలలో ఎవరు అసంతృప్తి చెందినా, agreemant అప్పుడు వ్రాసుకొన్న ప్పటికీ, దాన్ని తగువిధంగా మార్పు చేయటానికి తగిన అవకాశము కలుగ జేశాము. అందువల్ల maximum fix చేశాము. అంటే వారికి ఎంతసేపు వున్నా maximum వరకే వెళ్లుతా మనేదే తప్ప దీంట్లో కొంచెము మార్పులు వుంటాయనేది వారికి గోచరించడం లేదు. ఆ maximum అనేది మనకొక సూచన మాత్రమే. ఇంతకు మించిపోయినట్లయితే కౌలు దారు దెబ్బతింటాడు, ఎక్కువ నష్టపడతాడు అనే ఉద్దేశంతో ఆ సూచన

పెట్టామేగాని land lords ను దృష్టిలో పెట్టుకొని చేసినటువంటిది కాదిది. ఇప్పుడు దీంట్లో varying rates వున్నాయంటే వున్నటువంటి పరిస్థితులను యిదివరకు వున్నటువంటి కౌళ్ళను, వీటన్నింటినీ చూచే చేశాము. బహుశా విశ్వేశ్వరరావుగారికి ఆ ప్రాంతాలలో మాగాణి వున్నదేమో నాకు బాగా తెలియదు. అయినా వారు చెప్పినట్టు ఎక్కడో 1, 2 stray cases ఉన్నట్లయితే నేను అంతగా చెప్పే వాడిని కాను. కాని వారు కృష్ణాజిల్లానుంచి వచ్చినవారు కాబట్టి గుడివాడ తాలుకాకు పోయి చూచినట్లయితే తెలుస్తుంది. 20 బస్తాలు కౌలుకు ఉన్నటువంటివి చాలా చోట్ల ఉన్నాయి. ఈ నాడు మనము చూచినట్టయితే 22 బస్తాలు పండే భూమిలోకూడ 18 బస్తాలు కౌలుదారుకు ఇచ్చినటువంటివి కూడా ఉన్నాయి. తెనాలి తాలూకాలో. వెంకటేశ్వర్లుగారికి కూడా బాగా తెలుసును. సారవంతమైన భూములు గనుకను, మంచి నీటి వసతులు ఉన్నాయి గనుకను, ఏ రెండు మూడు బస్తాలు మిగిలినా మన మేదో ఒక విధంగా స్వతంత్రంగా వృత్తి చేసుకోవటానికి వీలుంటుందని అనుకొంటాడు. అట్లాగే ఏమీ పండనటువంటి ప్రాంతాలు కూడా ఉన్నాయి. అందువల్ల వీటన్నింటికి ఒకే విధానం అవలంబించాలి అంటే అది సాధ్యమైనటువంటి విషయం కాదు. తరువాత కౌళ్ల విషయంలో ఇప్పుడు ఆరు సంవత్సరములు Ordinance పెట్టినప్పటికీ, మూజువాణి కౌలు ఉన్నప్పటికీ, ఈ బిల్లు రాగానే వాళ్ళను వెళ్ళగొడతారు. ఇదివరకే కొంతమందిని వెళ్ళగొట్టినారు, అనేటువంటి విషయాలు ఉన్నాయి. కాబట్టి ఈ Ordinance ఇచ్చి వారికి ముందు రక్షణ ఇచ్చి తరువాత ఆలోచించవచ్చు అనేటువంటి దృష్టితోనే మూడు సంవత్సరముల వరకు వారిని వెళ్ళగొట్టటానికి వీలులేదని చెప్పాము. తరువాతఉన్నటువంటి కౌళ్లు 6 సంవత్సరముల వరకు ఉండాలి. సామాన్యంగా వ్యవసాయం విషయంలో కౌలుదారు, రైతు గనుక పరస్పరంగా సామరస్యంగా ఉన్నట్లయితే ఆరు సంవత్సరాలే కాదు, ఎన్ని సంవత్సరములైనా వారికే కౌలుకు ఇస్తారు. ఒక బస్తా తక్కువైనా నమ్మకమైన వారికే ఇస్తారుగాని ఏదో తాత్కాలికంగా ఎవరో ఒక బస్తా ఎక్కువ ఇస్తారని నమ్మకం ఉన్న వారిని విడిచి పెట్టడమనేది సామాన్యంగా లేదు. కనుక ఈ పరిస్థితులన్నీ చూచి, అన్ని seasons, rotation of crops, ఇదంతా చూచే ఆరు సంవత్సరాలని పెట్టారు. తరువాత చిన్న చిన్న విషయాలలో ఏమైనా అభిప్రాయ భేదాలుంటే వాటిని గురించి మనము సవరణలు చేసుకోవచ్చు. తరువాత రంగనాథ ముదలియార్ గారు, ముఖ్యంగా అయ్యపురెడ్డిగారు

రెండు మూడు ప్రధానమైన విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు. అవి ఆలోచించవలసిన విషయాలే. అయ్యపురెడ్డిగారు కోర్టులలో minors, awards విషయాలు అలాంటివి ఉంటాయని, ప్రతి సంవత్సరం వేలము వేస్తూ ఉంటారని, ఒక సంవత్సరం Court decree ఇచ్చిన తరువాత, అతని స్వాధీనం చేసినప్పుడు నేను ఏమి చేసుకోవాలి, నాకు స్వతంత్రం లేకుండా చేయడం న్యాయం కాదుఅని అనుకొనేటటువంటి పరిస్థితులుంటాయని, అటువంటివిషయాలన్నీ అయ్యపురెడ్డిగారు raise చేశారు. అట్లాగే రెండు మూడు ప్రధానమైన విషయాలు వారు మనకు తెలియపరచారు. ఈ విషయాలన్నీ Select Committee లో బాగా ఆలోచించబడుతాయి. అంతేగాని ఈ బిల్లు ఈ విధంగా ఇట్లే ఉంటుందని, ఒక అక్షరముకూడా మార్పు చేయకూడదు అనేటటువంటి అభిప్రాయము ప్రభుత్వానికి ఎప్పటికీ లేదు. కనుక అన్ని విషయాలుచూచి, అందరిసలహాలుచక్కగా, న్యాయంగా Select Committee లో ఆలోచించి, సరియైన సవరణలు చేసుకొంటే చాలా బాగుంటుంది. ఆ తరువాత మళ్ళీ ఈ బిల్లు House దగ్గరకు వస్తుంది. అప్పుడు సభ్యులకు ఇంకా ఎక్కువ అవకాశముంటుంది. తరువాత రంగనాథ ముదలియార్ గారు exemption of stamp duty, registration fees వీటన్నింటిని గురించి చెప్పుతూ, వీటికి చాలా ఖర్చులు అవుతున్నాయని, వాటికి ఇంకొక విధానం అమలుచేస్తే బాగుంటుంది, అనేటటువంటి సూచన కూడా చేశారు. ఇంకా కొంత మంది ముఖ్యంగా తాశీల్దారుకే గనుక అధికారం ఇచ్చినట్లయితే, 'Deputy Tahsildar' అనేది ఎందుకు అన్నారు. అక్కడ 'Deputy Tahsildar' అంటే 'Deputy Tahsildar incharge of a Taluk' అన్నమాట, ఈ తాశీల్దారుకు అధికారం ఇచ్చినట్లయితే కొన్ని చిక్కులు వస్తాయేమో, చాలా కష్టాలు వస్తాయేమోనని చాలా మంది సభ్యులు సందేహాలు వెలిబుచ్చారు. ఈ సందర్భంలో ఒక్క విషయం మాత్రం నేను మనవి చేయదలచు కొన్నాను. ఆ అధికారం కలెక్టరుకు యిస్తే, పెట్టిన పిటీషన్సు అన్నీ ఆయనే స్వయముగా వెళ్లి విచారించవలెనంటే, అది సాధ్యమయ్యేపని కాదు. ఆ తాలూకాలో ఉన్న తహశీలుదారు ద్వారా ఆ పిటిషనులు విచారింపజేసి రిపోర్టులు తెప్పించుకుని వాటిమీద తన రిపోర్టు వ్రాయగలడే కాని, యిక వచ్చే పిటిషనులు అన్నీ ఆయనే విచారించవలెనంటే వీలుండదు. కాని ఏ ఆఫీసరు వెళ్లినా, స్వయముగా విచారించనిదే, ఏమి చేయటానికినీ వీలుండదు. అన్నీగూడ విచారించవలెనంటే కలెక్టరుకు సాధ్యపడదు, పనులు త్వరలో కావు. అలాంటి దృష్టితోనే, ఒక్క తాలూకా అంటే అది చిన్న ఏరియాగా ఉంటుంది. పనులు త్వరలో చేయటానికి

వీలుంటుంది. అందులో తహశ్శీలుదారే ఎక్కువగా తాలూకా head quarters లో ఉంటాడు. రైతులు, కౌలుదార్లు, భూస్వాములు, వీరందరితో touch ఉంటూ ఉంటుంది. Jurisdiction చాలా చిన్నదిగనుక, తహశ్శీలుదారు విచారించటానికి వీలుగా ఉంటుంది. తహశ్శీలుదారు అందరికీ అందుబాటులో ఉంటాడు. కలెక్టరు అయితే జిల్లా హెడ్ క్వార్టర్సులో ఉంటాడు. ఇక పల్లెగ్రామములనుంచి రావటానికి పోవటానికి ఖర్చులకే చాలకుండా ఉండే పరిస్థితులు ఉంటాయి. పైగా కలెక్టరుకు Jurisdiction పెద్దది. అందుబాటులో ఉండరు. అందువల్ల తహశ్శీలుదారును కూడా చేర్చాము. అదేవిధముగా Revenue Divisional Offlcer కు అప్పీలు అని పెట్టాము. కోర్టులకు వెళ్లేటట్లయితే, ఈ వ్యవహారములు త్వరలో తేలేవికావు, తెమిలేవికావు. అందువల్ల Revenue Divisional Officer కు appeal అధికారము యిచ్చాము. కోర్టులకు వెళ్లేటట్లయితే నా ఉద్దేశ్యములో కౌలుదార్లే ఎక్కువగా నష్టపడుతూ ఉంటారు. ఆ విషయము నాకు తెలుసును. డబ్బులేనివారు మరింత నష్టపడుతూ ఉండడము కద్దు. డబ్బుగలవారు ఎట్లాగైనా manage చేసుకోగలుగుతారు. కాబట్టి కోర్టు లకు పోయే వ్యవహారము కాకుండా చేయటానికి యిందులో యీ విధమైన provision పెట్టాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈ వ్యవహారము తహశ్శీలుదారుకు అప్పజెప్పినట్లయితే, న్యాయము జరుగదు. ఏ భూస్వాములో, యింకా నాలాంటివారో. మంత్రిగారి లాంటివారో తహశ్శీలుదారు అయితే influence చేయటానికి వీలుంటుందని, అందువల్ల తహశ్శీలుదారును వద్దనీ అంటున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :— తహశ్శీలుదారు అయిననూ, ఏ వ్యవహారము take up చేసినను reasons అన్నీ record చేయాలి. అందువల్లనే ఆయన guidance కు ఆరు క్లాజులు పెట్టాము. తహశ్శీలుదారుకుకూడా కొన్ని limitations పెట్టాము. వారి విధులు limit చేశాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :— తహశ్శీలుదారు చేసే పని, డిప్యూటీ కలెక్టరు చేయాలి అని అంటున్నాను. అందువల్ల తహశ్శీలుదారుకు బదులు Deputy Collectors ను పెట్టమంటున్నాను.

[20th August 1956

THE HON. SRI K. CHANDRAMOULI :— Deputy Collector కు appellate jurisdiction ఉండనే ఉన్నదిగదా ! తహశ్శీలుదారు అన్యాయము చేస్తే, పైన డిప్యూటీ కలెక్టరు చూచుకుంటాడు. ఆయనవరకూ పోవటానికి appeal కు హక్కున్నది. అందువల్ల యిందులో కష్టము ఏమీ ఉండదు. కాబట్టి మనకు యిప్పుడు time తక్కువగా ఉన్నది కాబట్టి, ఏవైనా సందర్భాలు ఉంటే సెలెక్టు కమిటీ stage లో అవి అన్నీ అక్కడ సభ్యుల నోటీసుకు తెస్తే, అప్పుడు కమిటీలో discuss చేసి నిర్ణయించవచ్చును. సెలెక్టు కమిటీ రిపోర్టు కూడ త్వరలో పూర్తిఅయి వస్తే, యీ బిల్లును త్వరలో ప్యాసుచేయాల్సి ఉన్నది. ప్రభుత్వం publish చేసిన ordinance కు కాలపరిమితి expire అయిపోతుంది. ఈలోపుగానే యిది pass చేయాలి. ఆగడువు తప్పితే చాలా యిబ్బందులు వస్తాయి. అందువల్ల రేపో ఎల్లుండో సెలెక్టు కమిటీ కూర్చుని యీ బిల్లుకు సంబంధించి రిపోర్టు చేయాలి గనుక, అక్కడ ముఖ్యమైన points మీదనే చర్చించి రిపోర్టు తయారు చేయాల్సి వున్నది. అందువల్ల యీబిల్లును సెలెక్టు కమిటీకి పోవటాకి ఆమోదించాలని కోరుతూ విరమిస్తున్నాను.

Mr. SPEAKER :—The question is :

"That the Andhra Tenancy Bill, 1956, be referred to a Select Committee consisting of the following members—

1. Sri K. V. Ramanayya Naidu
2. ,, N. P. Chengalraya Naidu
3. ,, V. Kurmayya
4. ,, T. Jiyyar Das
5. ,, Vadrevu Gopalakrishna
6. ,, V. V. Krishnam Raju Bahadur
7. ,, G. Latchanna (Minister for Electricity and Social Welfare)
8. ,, Vijaya Bhaskara Reddi
9. ,, K. Chandramouli (Minister for Land Revenue)
10. ,, P. N. Appa Rao
11. ,, C. V. Suryanarayana Raju
12. ,, Pillalamarri Venkateswarlu
13. ,, A. Venkatrama Raju
14. ,, B. Rathnasabhapathy
15. ,, M. Satyanarayana Raju

The motion was carried.

The Minister for Land Revenue will be the Chairman of the Committee and the Report shall be submitted to the Assembly by the evening of 22nd August 1956.

Mr. SPEAKER :—The House will now adjourn and meet again at 1-00 P. M. tomorrow, the 21st August 1956.

(The House then adjourned.)